ప్రజల కోసం.. ప్రకృతి కోసం.. సామాన్యుల గొంతుగా.. సామాజిక సమరంగా..

# ధర్మఘంటి

TELTEL/2012/47103

జాతీయ తెలుగు దిన పత్రిక

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 318 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | శనివారం 14 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 3

**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

## ప్రభుత్వానికి టెలికాం కంపెనీలు చెల్లించాల్సిన బకాయి రూ. 1.77 లక్షల కోట్లు

2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి భారత ప్రభుత్వానికి టెలికాం కంపెనీలు చెల్లించా ల్సిన సర్దుబాటు చేసిన స్థూల రాబడి(ఏజీఆర్) బకాయిలు రూ. 1.77 లక్షల కోట్లకు పైగా ఉన్నాయి. ఈ మేరకు అధికారి క డేటా వివరాలను ప్రభుత్వం పార్లమెంటుకు

## వాణిజ్య ఒప్పంద ప్రభావం పడొచ్చు

మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై వెలువడిన భారత్-అమెరికా సంయుక్త ప్రకటన ప్రభావం ఈవారం మన స్టాక్ మార్కెట్లపై ఉంటుంది. మన వస్తువులపై అమెరికా టారిఫ్‌లు 50% నుంచి 18 శాతానికి తగ్గుతాయి. సముద్ర ఉత్పత్తులు, జౌళి, ఇతర కార్మిక ఆధారిత రంగాలకు ప్రయోజనం కలగనుంది. సాంకేతికంగా చూస్తే నిఫ్టీ-50కి 25,500 పాయింట్ల వద్ద మద్దతు, 25,750 వద్ద నిరోధం కనిపించొచ్చు.



## సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తాం


- భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికే సేవా తీర్థ్, కర్తవ్య భవన్
- సేవా తీర్థ్, కర్తవ్య భవన్ ఏ చక్రవర్తి ఆకాంక్షలను నెరవేర్చడానికి కాదు
- భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిర్మించింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



## లోక్‌సభ, రాజ్యసభ వాయిదా

- మళ్లీ మార్చి 9న ప్రారంభం
- వాయిదా పడిన పార్లమెంట్ ఉభయ సభలు
- మార్చి 9న మళ్లీ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

# పురపాలికల్లో హస్తం హవా





### భారీగా పెరిగిన గులాబీ హవా

- 66 స్థానాల్లో అధికారపార్టీ జయకేతనం
- మున్సిపల్ పోరులోనూ అధికార పార్టీదే హవా
- 66 మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం
- హంగ్ వచ్చిన చోట్ల స్వతంత్రులను కలుపుకొని అధికారం కోసం ప్రయత్నాలు
- ఇండింపెండెంట్లతో చాలా చోట్ల హంగ్

హైదరాబాద్

సార్వత్రిక సమరాన్ని తలపించిన మున్సిపల్ సమరంలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగిస్తోంది. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో అధికార పక్షం అత్యధిక మున్సిపా లిటీలపై జెండా ఎగురవేసింది. 66 మున్సిపాలిటీలను తన ఖాతాలో వేసుకుంది. బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీలను గెలుచుకుంది. ఫార్వర్డ్ బ్లాక్ వడ్డేపల్లి మున్సిపాలిటీని సొంతం చేసుకుంది. ఇండింపెండెంట్లతో చాలా చోట్ల హంగ్ : స్వతంత్రుల పోటీతో కూడా చాలా చోట్ల హంగ్ ఏర్పడింది. 36 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది.

**ఏ పార్టీకి.. ఏ మున్సిపాలిటీ..**

కాంగ్రెస్ : నేరేడుచర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, సూర్యాపేట, నందికొండ, చండూరు, చిట్యాల, భూత్పురు, ధర్మపురి, భీమ్‌ల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, చెన్నూరు, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, రామాయంపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్ ఘన్‌పూర్, మధిర, అశ్వారావు పేట, ఇల్లెందు, ములుగు, ఆత్మకూరు, కల్వకుర్తి, వైరా, కల్లూరు, పరకాల, సత్తుపల్లి, ఆలేరు, యాదగిరి గుట్ట, నాగర్‌కర్నూలు, మిర్యాలగూడ, మక్తల్, కోస్గి, ఆర్మూర్, పెద్దపల్లి, చేవెళ్ల, శంకర్‌పల్లి, షాద్‌నగర్, కొడంగల్, కొత్తకోట, మోత్కురు, ఏదులాపురం, లక్షెట్టిపేట, చౌటుప్పల్, భువనగిరి, నిర్మల్, నర్సంపేట, భూపాలపల్లి, కోరుట్ల, తాండూరు.

బీఆర్ఎస్ : గడ్డిపోతారం, గుమ్మడిదల, - మిగతా3లో

## 'అధికారం కోసం రాహుల్ దేశ విభజనకు ప్లాన్ చేస్తున్నారా?

- విపక్షనేతపై నిశికాంత్ దూబే ఫైర్
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే
- రాహుల్‌ను తుక్డే తుక్డే గ్యాంగ్‌కు నాయకుడిగా అభివర్ణించిన ఎంపీ





## ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి

- కానీ ఓటు మాత్రం మాకే వేయండి
- టీవీకే చీఫ్ విజయ్.. సేలం సభలో విజయ్ ఫైర్
- మహిళల భద్రత, శాంతిభద్రతలపై డీఎంకే ప్రభుత్వానికి సవాల్ టీవీకే అధికారంలోకి వస్తుందని స్పష్టం
- తమిళనాడులో అధికార మార్పు ఖాయం

## బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించింది



కొత్తగూడెంలో వారికి ఓపెన్ ఆఫర్ ఇచ్చాం: కేటీఆర్

30 శాతానికి పైగా స్థానాలు గెలుచుకున్నామన్న కేటీఆర్

కొత్తగూడెంలో సీపీఐ పార్టీకి మద్దతిస్తామని ఓపెన్ ఆఫర్ ఇచ్చామన్న కేటీఆర్


తెలంగాణలో మేమే ప్రత్యామ్నాయమని ప్రజలు స్పష్టం చేశారన్న కేటీఆర్

హైదరాబాద్

రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మంచి ఫలితాలను సాధించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత ఏడాది చివరలో జరిగిన పంచాయతీ, ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు రాబట్టామని అన్నారు. పంచాయతీ ఎన్నిక ల్లో 4 వేలకు పైగా స్థానాలు గెలుచుకున్నామని, ఇప్పుడు 2,500 మున్సిపల్ వార్డుల్లో 750 వరకు గెలుచుకుంటున్నామని అన్నారు. మొత్తంగా 30 శాతానికి పైగా సీట్లు గెలిచామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార బలాన్ని ఉపయోగించి కొన్ని స్థానాలను దక్కించు కుందని ఆరోపించారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగుసార్లు రీకౌంటింగ్ చేయించి కాంగ్రెస్ పార్టీ ఒక్క ఓటుతో గెలిచినట్లు ప్రకటించారని... గద్వాల, చౌటుప్పల్‌లో - మిగతా3లో

# బీఆర్ఎస్ ఖాతాలో 13 మున్సిపాలిటీలు

- హంగ్ వచ్చిన చోట్ల వ్యూహంపై కసరత్తు
- పుర ఫలితాల్లో 13 స్థానాల్లో గులాబీ పార్టీ జయకేతనం
- 37 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడటంతో కీలకంగా మారిన కౌన్సిలర్లు
- భవిష్యత్ వ్యూహంపై కేటీఆర్, హరీష్ రావు భేటీ




హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ 13 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. సుమారు 30కి పైగా పురపాలికల్లో మెజార్టీకి దగ్గరగా వచ్చి ఆగిపోయింది.

బీఆర్ఎస్ కైవసం చేసుకున్న మున్సిపాలిటీలు : గడ్డిపోతారం, గుమ్మడిదల, అయిజ, ఇబ్రహీంపట్నం, తొర్రూరు, చేర్యాల, తిరుమలగిరి, ఆమన్‌గల్, మూడు చింతలపల్లి, సిరిసిల్ల, తూప్రాన్, దుబ్బాక, గజ్వేల్ మున్సిపాలిట్లో గులాబీ జెండా రెపరెపలాడింది సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బీఆర్ఎస్ 15, కాంగ్రెస్ 6, - మిగతా3లో



## టిబెట్ చైనాదే

- 1954లోనే నెహ్రూ సర్కారు గుర్తించింది
- సీడీఎస్ అనిల్ చౌహాన్
- తొలుత టిబెట్, ఆ వెంటనే షిన్ జియాంగ్‌ను చైనా ఆక్రమించింది
- లద్దాఖ్, లేహ్ సరిహద్దుల్లో నెహ్రూ శాంతిని కోరుకున్నారు
- అందుకే పంచశీల ఒప్పందాన్ని కుదుర్చుకొని ఉండొచ్చు
- సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

# ఈ ఎన్నికల్లో బీజేపీ బలపడింది

6 మున్సిపాలిటీల్లో బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీ...

కరీంనగర్, నిజామాబాద్ గెలుస్తున్నాం: రామచందర్ రావు

హంగ్ వచ్చినా బీజేపీ ఎవరికీ మద్దతివ్వదని స్పష్టీకరణ

తెలంగాణలో కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా



హైదరాబాద్

ఆరు మున్సిపాలిటీల్లో బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిందని, రెండు కార్పొరేషన్లు గెలుచుకోబోతున్నామని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో బీజేపీ బలపడిందని అన్నారు. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని ఆయన వ్యాఖ్యానిం చారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో - మిగతా3లో

ధర్మఘంట

## సంపాదకీయం

### ఇండియాలో రైట్ టు రీ కాల్

# సాధ్యమేనా

ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా పార్లమెంటులో రైట్ టు రీకాల్ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టారు. ఇది భారత రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఎన్నికైన ప్రతినిధి తన విధుల్లో విఫలమైతే లేదా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తే, పదవీకాలం ముగియక ముందే వారిని వెనక్కి పిలిచే అధికారం ఉండాలని ఈ బిల్లు పెట్టారు. ఈ అధికారం ప్రజాస్వామ్యానికి నిజంగా మేలు చేస్తుందా? లేదా అస్థిరతకు దారితీస్తుందా?భారత ప్రజాస్వామ్యంలో ఓటరుకు ఐదేళ్లకోసారి మాత్రమే తన తీర్పును తెలిపే అవకాశం ఉంటుంది. పార్లమెంటులో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా 'రైట్ టు రీకాల్' అంశాన్ని లేవనెత్తారు. పనితీరు బాలేని ప్రజాప్రతినిధులను ఐదేళ్ల పాటు భరించాల్సిన అవసరం లేదని, వారిని మధ్యలోనే తొలగించే అధికారం ఓటర్లకు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికా, స్విట్జర్లాండ్ సహా ప్రపంచంలోని 24 దేశాల్లో రైట్ టు రీకాల్ అమలులో ఉందని గుర్తుచేశారు. భారతదేశంలో కూడా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ఈ విధానం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గ్యాప్‌లో ఎన్నికైన ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో లేకపోయినా, అవినీతికి పాల్పడినా ఓటరు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటారు. రాఘవ్ చద్దా వాదన ప్రకారం, రైట్ టు రీకాల్ అమలులోకి వస్తే ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా ఉండేవారికి ఇది ఒక హెచ్చరికగా మారుతుంది. ఇది ఓటరును కేవలం ఐదేళ్లకోసారి ఓటు వేసే యంత్రంగా కాకుండా, నిరంతరం పర్యవేక్షించే శక్తిగా మారుస్తుంది. సిద్ధాంతపరంగా ఇది అద్భుతంగా అనిపించినప్పటికీ, క్షేత్రస్థాయిలో దీని అమలు అనేక సవాళ్లతో కూడుకున్నది. భారత్ వంటి బహుళ పార్టీలు, తీవ్రమైన రాజకీయ వైషమ్యాలు ఉన్న దేశంలో ఈ చట్టం రాజకీయ కక్షసాధింపున కు ఆయుధంగా మారే ప్రమాదం ఉంది. ఓడిపోయిన అభ్యర్థులు లేదా ప్రత్యర్థి పార్టీలు నిరంతరం రీకాల్ పిటిషన్లతో పాలనను స్తంభింపజేసే అవకాశం ఉంది. ఇది దేశంలో నిరంతరం ఎన్నికల వాతావరణాన్ని సృష్టించి, అభివృద్ధి పనులను పక్కదారి పట్టించవచ్చు. అలాగే, ఒక ఎన్నిక నిర్వహణకు అయ్యే భారీ ఖర్చును దేశ ఆర్థిక వ్యవస్థ పదే పదే భరించడం కష్టసాధ్యం. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు, స్విట్జర్లాండ్, కెనడా వంటి దేశాల్లో ఈ విధానం పాక్షికంగా అమల్లో ఉంది. జయప్రకాష్ నారాయణ్ వంటి వారు గతంలోనే దీని గురించి గళమెత్తారు. అయితే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఈ విధానాన్ని తీసుకురావాలంటే ఓటరు చైతన్యం చాలా అవసరం. మరో వైపు 10 మార్చి 2017న ఎంపీ వరుణ్ గాంధీ, ఎన్నికైన ఎంపీల, ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే, ప్రజలు ఆ ప్రజాప్రతినిధులను పదవి నుంచి తొలగించేలా చట్టం చేసేందుకు 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలో సవరణను ప్రతిపాదిస్తూ లోక్‌సభలో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రకారం, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఓటు వేసిన వారిలో 75% మంది వారి పనితీరు పట్ల సంతృప్తి చెందకపోతే, ఎన్నికైన రెండేళ్లలోపు వారిని రీకాల్ చేయవచ్చు. ఇందుకోసం ఎన్నికల తర్వాత కనీసం రెండు సంవత్సరాల వ్యవధి తర్వాత నియోజకవర్గంలోని ఏ ఓటరు అయినా స్పీకర్ ముందు పిటిషన్ దాఖలు చేయడం ద్వారా రీకాల్ ప్రక్రియను ప్రారంభించవచ్చు. ఈ రీకాల్ పిటిషన్ పై ఆ నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లలో కనీసం నాలుగో వంతు మంది సంతకం చేయాలి. స్పీకర్ పిటిషన్ యొక్క ప్రామాణికతను పరిశీలించిన తర్వాత, ఓటర్ల సంతకాలను ధృవీకరించడానికి స్పీకర్ దానిని ఈసీఐకి బదిలీ చేస్తాడు. స్పీకర్ నుండి రీకాల్ పిటిషన్ అందిన తర్వాత, ఎన్నికల కమిషన్, రీకాల్ పిటిషన్‌పై సంతకాల ప్రామాణికతను కోసం ధృవీకరణ ప్రక్రియను ప్రారంభించి, దీనిని ఒక నిర్దిష్ట వ్యవధిలోపు పూర్తి చేయాలి. అనంతరం రీకాల్ ప్రక్రియను నిర్వహిస్తుంది. దీనికోసం ఎంపీ లేదా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పది ప్రాంతాల్లో రీకాల్ పిటిషన్‌పై ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలి. రీకాల్ పిటిషన్‌కు అనుకూలంగా సదరు ప్రజాప్రతినిధి ఎన్నికల్లో పొందిన ఓట్లలో కనీసం 3/4 వంతు ఓట్లు వస్తే రీకాల్ పిటిషన్ విజయవంతమైందని భావిస్తారు అంటే సదరు ప్రజాప్రతినిధిని పదవి నుండి తొలగిస్తారు, ఆ తర్వాత ఈసీఐ ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నికను నిర్వహించాలి. కుల, మత సమీకరణాలతో ఓట్లు పడే మన దగ్గర, రీకాల్ ప్రక్రియ కూడా కుల రాజకీయాల చుట్టూ తిరిగే ప్రమాదం లేకపోలేదు. రాఘవ్ చద్దా డిమాండ్ చేస్తున్న ఈ హక్కు ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేసే అవకాశం ఉన్నప్పటికీ, దీనికి కఠినమైన నిబంధనలు ఉండాలి. ఉదాహరణకు, కనీసం మూడేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాతే రీకాల్‌కు అనుమతించడం, మెజారిటీ ఓటర్లు సంతకాలు చేస్తేనే ప్రక్రియ మొదలుపెట్టడం వంటి రక్షణ కవచాలు ఉండాలి. రైట్ టు రీకాల్ అనేది ప్రజాస్వామ్య పరిణామ క్రమంలో ఒక గొప్ప అడుగు కావచ్చు, కానీ అది అరాచక రాజకీయాలకు దారి తీయకుండా చూడటం చట్టసభల బాధ్యత. ప్రస్తుతం ప్రైవేటు మెంబర్ బిల్లు వలన.. ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఇది ఒకందుకు మంచిదే. ప్రైవేట్ మెంబర్ బిల్లులు చాలా అరుదుగా చట్టాలుగా మారతాయి. సుమారు గత 45 ఏళ్లలో, ఒక్క ప్రైవేట్ మెంబర్ బిల్లు కూడా పార్లమెంటులో ఆమోదం పొందలేదు. పార్లమెంటు ఆమోదించిన చివరి ప్రైవేట్ మెంబర్ బిల్లు సుప్రీంకోర్టు (క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి విస్తరణ) బిల్లు, 1968. ఇది 09 ఆగస్టు 1970న చట్టంగా మారింది. 1952 నుండి ఇప్పటివరకు కేవలం 14 ప్రైవేట్ మెంబర్ బిల్లులు మాత్రమే చట్టాలుగా మారాయి. పార్లమెంటులో ఆమోదం పొందిన ప్రైవేట్ మెంబర్ బిల్లులకు సంబంధించిన మరింత సమాచారం కోసం ఇక్కడ ఉ ఇక్కడ చూడండి. చివరగా, 'రైట్ టు రీకాల్' బిల్లును మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని ఎలాంటి విశ్వసనీయ రిపోర్ట్స్ లేవు. గతంలో 'రైట్ టు రీకాల్' బిల్లును ఇద్దరు ఎంపీలు ప్రైవేట్ మెంబర్ బిల్లులగా ప్రవేశపెట్టగా అవి పార్లమెంట్ ఆమోదం పొందలేదు.

# యువతకేదీ భరోసా?


యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా 2026-27 బడ్జెట్ కేటాయింపులు ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడుతూ చెప్పిన మాట. అ అంశాలనే ప్రధాని మోడీ ప్రస్తావించారు. ఈ బడ్జెట్‌లో యువజన సంక్షేమం, క్రీడల అభివృద్ధికి మొత్తం ఇరవై ఐదు కేటగిరిల వారిగా రూ.4,479.88 కోట్లు కేటాయించారు. గతేడాదితో పోల్చితే కొద్దిగా పెరిగినట్లు కనిపించినా అవి నామమాత్రమే. ఈ బడ్జెట్‌లో రూ.500 కోట్లు క్రీడా వస్తువుల తయారీకి ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ కొద్దిపాటి బడ్జెట్ కేటాయింపులతోనే, యువశక్తిని ఎలా పరుగులు పెట్టిస్తారో ప్రభుత్వమే సమాధానం చెప్పాలి? ముఖ్యంగా క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్రం చెబుతోంది. క్రీడారంగం క్రమంగా భారీ స్థాయిలో ఉపాధి కల్పించే రంగంగా మారుతోందని, అందుకు ఖేలో ఇండియా మిషన్ ద్వారా సాకారం చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ట్రైనింగ్, కోచింగ్, క్రీడాపోటీల నిర్వహణ, క్రీడారంగంలో మౌలిక వసతుల కల్పన, క్రీడాకారులకు తగిన అవకాశాలు కల్పించడం 'ఖేలో ఇండియా మిషన్' లక్ష్యంగా ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఈ రంగానికి 2025-26 బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించి, 700 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చూపించింది. మిగతా రూ.300 ఎక్కడి దారి మళ్లించింది? దాని గురించి చెప్పలేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెబుతున్న ఖేలో ఇండియా మిషన్‌కు 974 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్‌లో కామన్వెల్త్ క్రీడలకు 28కోట్లు కేటాయించగా ఈసారి బడ్జెట్లో దాన్ని యాభై కోట్లకు పెంచినట్లు చూపింది. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ పథకానికి గత బడ్జెట్‌లో 42 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం కోటి రూపాయలతో సరిపెట్టింది. నెహ్రూ యువకేంద్రాల ప్రాధాన్యతను ప్రభుత్వం విస్మరించింది. మేరా యువభారత్ స్కీంకు 655 కోట్లు కేటాయింపులు చూపింది. నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీకి గత బడ్జెట్లో 78.64 కోట్లు కేటాయించింది. ఈ బడ్జెట్‌లో కేవలం 46.98 కోట్లకు పరిమితం చేసింది. ఈ బడ్జెట్ కేటాయింపులు ప్రపంచ వ్యాప్తంగా క్రీడారంగంలో పోటీతత్వాన్నీ ఎదుర్కొనేందుకు, దేశంలో సమగ్ర క్రీడా విధానాన్ని అమలు చేసేందుకు సరిపోవు. క్రీడల్లో, పథకాల్లో ప్రపంచ దేశాలతో పోటీపడటంలో మన దేశం అట్టడుగు స్థానంలో ఉంటుంది. ఒలంపిక్స్‌లో అత్యధిక పథకాలు సాధించిన దేశంగా యూఎస్ఏ అగ్రభాగంలో నిలిచింది. ఇప్పటివరకు జరిగిన అన్ని ఒలంపిక్స్ క్రీడల్లో 2,629 పథకాలు సాధించింది. రెండో స్థానంలో రష్యా,సోయట్ యూనియన్ దేశాలు 1010, బ్రిటన్ 916, చైనా 636, ఫ్రాన్స్ 751, ఇటలీ 618, జర్మనీ 655, హంగేరి 511, జపాన్ 497, ఆస్ట్రేలియా 547. భారత్ 56 వ స్థానంలో ఉంది. యువతీ యువకులు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో మరింత ముందుకు వెళ్లడమే



దేశాభివృద్ధికి సూచిక. నేడు దేశంలో విపరీతంగా పెరుగుతున్న నిరుద్యోగం, క్షీణిస్తున్న ఉపాధి అవకాశాలు, ప్రభుత్వరంగ సంస్థల్లో త్వరతిగతిన ఉద్యోగాల భర్తీ వంటి అంశాల గురించి బడ్జెట్‌లో ఏమాత్రం ప్రస్తావించలేదు. 2014లో మొదటిసారి బీజేపీ అధికారం చేపట్టకు ముందు దేశ యువతకు చేసిన వాగ్దానం, ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనీ, ఆ లెక్కన ఇప్పటివరకు 24 కోట్ల ఉద్యోగాలు భర్తీచేయాల్సి ఉంది. మరి ఆ వాగ్దానం ఎక్కడికి పోయింది? మేకిన్ ఇండియా, మెడ్ ఇన్ ఇండియా,స్కిల్ ఇండియా, స్టార్ట్ అఫ్ ఇండియా అంటూ హడావుడిచేస్తున్న ప్రభుత్వం, ఈ బడ్జెట్ సందర్భంలో కనీస ప్రస్తావన చేయకపోవడం నిరుద్యోగుల్ని మోసం చేయడమే. దేశంలోయేటేటా నిరుద్యోగం పెరుగుతోందని అనేక సర్వేలు వెల్లడిస్తున్నవి. సెంటర్ ఫర్ మానిటరింగ్ నివేదిక (సీఎంఐఈ) లెక్కల ప్రకారం దేశంలో పట్టణ ప్రాంతా ల్లో 7.8 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 8.6 శాతం నిరుద్యోగిత రెగ్యులర్‌గా పెరుగుతుందని వెల్లడిం చింది. కోట్లాదిమంది నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి మార్గాలు లేక అనేక అవస్తలు పడుతున్నది కళ్లముందు కనిపిస్తున్నదే. అందుకు కారణం కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రయివేటుపరం చేసి, కార్పొరేట్ సంస్థలకు అప్పగించిన ఫలితం. బిఎస్ఎన్ఎల్, రైల్వేలు, అగ్రికల్చర్, రక్షణ రంగం తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో లక్షలాది పోస్టులు సంవత్సరాల తరబడి భర్తీకి నోచుకోవడం లేదు. ప్రభుత్వం కూడా నిర్దిష్ట ప్రణాళికతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చిత్తశుద్ధి చూపడం లేదు. ఆయా రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలకు నోటిఫికేషన్లు వేసినప్పుడు పరిమిత సంఖ్యలో ఉన్న పోస్టులకు వేలల్లో,లక్షల్లో యువత పోటీ పడుతున్న తీరే దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగితకు ప్రత్యక్ష ఉదాహ రణ. ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని, యువశక్తి బలోపేతమవు తుందని చెప్పడం కాదు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, వలసలు నివారించడం ప్రభుత్వ కర్తవ్యం. ఇతర దేశాలపై ఆధారపడకుండా చూడట నిరుద్యోగానికి పరిష్కారం. ఈ పనిచేయకుండా సర్కార్ ఎన్ని కబుర్లు చెప్పినా ఉపయోగం ఉండదు. పాలక వర్గాల విధానాలపై యువత నిరసన స్వరం మరింత పెంచాలి.

# 'కృత్రిమ' ధోరణులపై కొరడా

డిజిటల్ ప్రపంచంలో కొత్త సాంకేతికత వచ్చినప్పుడల్లా వేషం మార్చుకుని మోసగిస్తున్న మాయగాళ్ల పనిపట్టడానికి కేంద్రం నడుం బిగించింది. 2021లో తెచ్చిన సమాచార సాంకేతికత (ఐటీ) నిబంధనల్ని సవరిస్తూ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒకప్పుడు వదంతులుగా, లేదా తప్పుడు ప్రచారంగా చలామణీ అయిన ప్రతిదీ ఇప్పుడు అసలుగా భ్రమింపజేసే వీడియోలు, ఆడియోలుగా మారిపోతోంది. ఏది నిజమో, ఏది కాదో తెలుసుకునేలోగానే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. ఎన్నికల్లో సామాన్య జనాన్ని ఏమార్చటానికి ప్రయత్నించటం దగ్గర నుంచి... మనుషుల్లో క్రౌర్యాన్నీ, హైన్యాన్నీ, నీచప్రవృత్తినీ ప్రేరేపించే, భావోద్వేగాలను రెచ్చగొట్టే ధోరణి గలవన్నీ డిజిటల్ ప్రపంచంలో స్వైరవిహారం చేస్తున్నాయి. వాటి ప్రభావంతో మనుషులు స్వీయనియంత్ర ణను కోల్పోయి, మానసిక దుర్బలులవుతున్నారు. కొందరు వ్యామోహాలకు లోనై నిలువుదోపిడీ ఇచ్చుకుంటున్నారు. ఆనక లబోదిబోమంటు న్నారు. నిత్యజీవిత ఆచరణ ద్వారా, అధ్యయనం ద్వారా, అనుభవాల ద్వారా ఒక క్రమపద్ధతిలో రావలసిన జ్ఞానాన్ని కృత్రిమ మేధ





అడ్డుకుని, వారిలోని విచక్షణను ఆవిరి చేస్తోంది. లింగవివక్ష అధికంగా ఉన్న సమాజాల్లో సహజంగానే మహిళలు ఈ సాంకేతికతల వల్ల బాధితులవుతున్నారు. ప్రపంచమంతటా ఇప్పుడు డిజిటల్ యుగం నడుస్తోంది. బుడి బుడి నడకల్లో ఉన్న బుడతల దగ్గర్నుంచి, వృద్ధుల వరకూ అందరికందరూ దీని ప్రభావం నుంచి తప్పించు కోలేకపోతున్నారు. ఇందులో పొంచివున్న ప్రమాదాన్ని అందరి కన్నా ముందు పసిగట్టింది యూరోపియన్ యూనియన్(ఈయూ). అది రెండు మూడేళ్లపాటు శ్రమించి 2024లో తెచ్చిన ఈయూ కృత్రిమ మేధ(నియంత్రణ) చట్టం ఉన్నంతలో సమగ్రమైనది. అయితే ఆ చట్టం వచ్చేనాటికి డీప్ లెర్నింగ్ సాంకేతికత బీజప్రాయంలో ఉంది. దాంతో తయారయ్యే నకిలీ(ఫేక్)ని చెప్పడానికి 'డీప్‌ఫేక్' పదం ఇటీవల వాడుకలోకొచ్చింది. సామాజిక మాధ్యమాల్లోని కంటెంట్ వల్ల ఏర్పడగల ప్రమాదతీవ్రత ఆధారంగా ఆ చట్టం వాటిని నాలుగు రకాలుగా అంగీకారయోగ్యం కానివి, అధిక ప్రమాదంతో కూడుకున్నవి, పరిమితంగా ప్రమాదకరమైనవి, కనిష్ఠ ప్రమాదం ఉన్నవిగా వర్గీకరించింది. మన ప్రభుత్వం ఇప్పుడు రూపొందించిన నిబంధనలు వినియోగదారుడి రక్షణ, దేశభద్రతనూ ప్రధానంగా దృష్టిలో పెట్టుకున్నాయి. ఈ నెల 20 నుంచి అమల్లోకొచ్చే ఆ నిబంధనలు ఇకపై ఏఐ ఆధారంగా రూపొందే ఎలాంటి కంటెంట్‌కైనా ఆ విషయాన్ని స్పష్టంగా సూచించటం తప్పనిసరి చేశాయి. అలాగే అసభ్యకరంగా, అభ్యంతరకరంగా, తప్పుడుగా ఉన్నాయని ప్రభుత్వాలు, లేదా న్యాయస్థానాలు నిర్ధారించి తొలగించమని ఆదేశిస్తే... మూడు గంటల్లో శిరసావహించాలి. పాక్షిక లేదా పూర్తి నగ్నంగా చిత్రించే ఫొటోలు, వీడియోలు, శృంగార సంబంధిత కంటెంట్‌పై అభ్యంతరాలు వ్యక్తమైన రెండు గంటల్లోనే తొలగించాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 36 గంటల గడువును వాటి తీవ్రతను బట్టి తగ్గించారు. హానికరమైన, చట్టవిరుద్ధమైన కంటెంట్ ఉన్నపక్షంలో అది తయారు చేసిందెవరో, అప్‌లోడ్ చేసిందెవరో కూపీలాగే ఉపకరణాలను సామాజిక మాధ్యమాలు రూపొందించు కోవటం తప్పనిసరి చేశారు. అయితే మన ప్రభుత్వం రూపొందించిన విధానం ప్రతిస్పందన ప్రాతిపది కగా ఉంది. రూపొందే కంటెంట్ ఏ పరిమితుల్లో ఉండాలన్నది ఈయూ చట్టం ముందస్తుగా నిర్దేశిస్తోంది. ఏ సామాజిక మాధ్యమమైనా ఉల్లంఘించిన పక్షంలో మన నిబంధనలు క్రిమినల్ కేసులకు మొగ్గుచూపుతుండగా, ఈయూ చట్టం నిర్లక్ష్యం వహించిన సామాజిక మాధ్యమానికి దాని ప్రపంచవ్యాప్త టర్నోవర్‌లో 7 శాతం వరకూ జరిమానా విధిస్తోంది. మారుతున్న సాంకేతికతల్ని ఆసరాగా చేసుకుని ప్రతిరోజూ, ప్రతి నిమిషమూ వచ్చి పడుతున్న కంటెంట్‌ను అరికట్టడానికి నిబంధనలు ఏర్పర్చటం, చట్టాలు రూపొందించటం ఏ దేశంలో పాలకులకైనా పెను సవాలు. అంతకన్నా ముఖ్యం... అవి దుర్విని యోగం కాకుండా చూడటం! కుల, మత, రాజకీయ వివక్షతో సద్విమర్శలను నేరపూరితం చేసే ధోరణులు భావప్రకటనా స్వేచ్ఛను దెబ్బతీస్తాయి. సద్భావంతో చేసే సృజనాత్మ కతకు శాపంగా పరిణమిస్తాయి. బహుపరాక్!

ధర్మఘంట

# సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తాం

సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ ఏ చక్రవర్తి ఆకాంక్షలను నెరవేర్చడానికి కాదని, భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిర్మించిందన్నారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ 1, 2 లను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసగించారు. "వికసిత్ భారత్ దిశగా మనం ముందుకెళ్తున్నాం. లక్ష్య సాధనలో బానిసత్వపు ఆనవాళ్ల నుంచి బయటపడాలి. ప్రాణాలు అర్పించిన సైనికులకు గతంలో స్మారక చిహ్నం లేదు. మేం వచ్చాక నేషనల్ వార్ మెమోరియల్, పోలీసు స్మారకం నిర్మించాం. రేస్ కోర్సు పేరును లోక్‌కల్యాణ్ మార్గ్‌గా మార్చాం. ఈ కొత్త భవనాలు, మనదేశ గౌరవాన్ని మరింత పెంచుతాయి. దిల్లీలోని స్మారక భవనాలు దేశ ప్రజలకు ప్రేరణ కలిగించాలి. మొఘల్ గార్డెన్స్ పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చాం. బానిసత్వం గుర్తుల నుంచి పూర్తిగా బయటకు రావాలి" అని మోదీ పేర్కొన్నారు. "ఈ భవనాలన్నీ బ్రిటిష్ ఇండియా హయాంలో కట్టారు. ఇవన్నీ చూస్తే బానిసత్వపు ఆనవాళ్లు గుర్తుకువస్తాయి. దేశానికి రాజధానిగా తొలుత కోల్‌కతా ఉండేది. కోల్‌కతాలో ఆందోళనలు పెరగడంతో సవాళ్లు ఎదుర్కొన్నారు. 1911లో బ్రిటిషర్లు రాజధానిని కోల్‌కతా నుంచి దిల్లీకి మార్చారు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాలు పూర్తిగా బ్రిటిష్ డిజైన్ల మేరకు నిర్మించారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ మన స్వేచ్ఛ, స్వయంపాలనకు సంకేతం. ఈ భవనాలను జాతికి అంకితం చేస్తున్నాం. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్



భవనాల్లో స్థలాభావం ఉంది, వసతులు సరిగా లేవు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ దాదాపు వందేళ్లు పూర్తయిన భవనాలు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ మధ్య తిరిగేందుకు ఉద్యోగులకు ఎంతో ఖర్చయ్యేది. సేవా తీర్థ్, కర్తవ్య భవన్‌తో ఉద్యోగులు, సిబ్బందికి దూరం వెళ్లాల్సిన భారం తగ్గింది. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాలను మ్యూజియంగా మారుస్తాం."

**వికసిత్ భారత్–2047 అనేది కేవలం నినాదం కాదు!**

మరోవైపు, పాతిక కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని మోదీ పేర్కొన్నారు. అదేవిధంగా, వికసిత్ భారత్–2047 అనేది కేవలం నినాదం కాదని, అది భారతదేశ ప్రతిజ్ఞ అని ఆయన తెలిపారు. వికసిత్ భారత్ 140 కోట్ల మంది ఆశలకు ప్రతిబింబమని మోదీ ఉద్ఘాటించారు. మరోవైపు మోదీ నినాదాలను కూడా మోదీ గుర్తు చేశారు. 'ఎవరిపని వాళ్లు నిజాయతీగా నిర్వహించడమే అసలైన సేవ' అని గాంధీజీ అన్నారని ప్రధాని గుర్తుచేశారు. మన సంకల్పం, బాధ్యతలు, విధులను భావితరాలు గుర్తుంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ చెప్పుకొచ్చారు. 'ప్రతి క్షణాన్ని తెలివిగా వాడుకుని ముందుకు దూసుకెళ్దాం రండి, వికసిత్ భారత్ సాధనలో ప్రజలంతా మాతో చేతులు కలపండి' అని ప్రజలకు పిలుపునిచ్చారు.

**100 రూపాయల ప్రత్యేక నాణేన్ని విడుదల చేసిన మోదీ**

ఇదిలా ఉండగా, దేశ పరిపాలన కార్యక్రమాలకు కేంద్రంగా మారనున్న సేవాతీర్థ్ భవన సముదాయాన్ని ప్రారంభించిన మోదీ, 100 రూపాయల ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. ఇకనుంచి ఈ అత్యాధునిక వసతులున్న భవనం నుంచే ప్రధాని కార్యకలాపాలు కొనసాగించనున్నారు. సేవాతీర్థ్‌లో పీఎంవో కార్యాలయం సహా క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం పనిచేయనున్నాయి. సేవాతీర్థ్ భవనంపై పౌరులందరూ దేవుడితో సమానమనే అర్థం వచ్చేలా, నాగరికో దేవో భవా అనే వాక్యాన్ని రాశారు. అత్యాధునిక సౌకర్యాలు, పటిష్ఠ భద్రత, పర్యవరణహితంగా అన్ని శాఖలను ఏకీకృతం చేస్తూ ఈ పరిపాలన భవనాల సముదాయాన్ని కేంద్రం నిర్మించింది. సౌత్‌బ్లాక్ నుంచి స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా పీఎంఓ కార్యాలయం కొత్త భవనంలోకి మారింది.

# టిబెట్ చైనాదే

టిబెట్ అంశంపై భారత ఆర్మీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ కీలక ప్రకటన చేశారు. టిబెట్‌ను చైనా దేశపు భాగంగా 1954లోనే నాటి నెహ్రూ సర్కారు గుర్తించిందని ఆయన వెల్లడించారు. భారత్, చైనాలు సుస్థిర సంబంధాలను కొనసాగించడానికి, ఇరుదేశాల నడుమ సహకార భావాన్ని పెంపొందించడానికి ఆనాడు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు. ఈ అంశం ప్రస్తావన 1954లో కుదిరిన పంచశీల ఒప్పందంలోనూ ఉందని అనిల్ చౌహాన్ చెప్పారు. భారత్‌లోని హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, చైనాలోని టిబెట్ మధ్యనున్న సరిహద్దు ప్రాంతాల(మిడిల్ సెక్టార్) చారిత్రక విశేషాలపై ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఉన్న లోక్ భవన్ వేదికగా భారత్ హిమాలయన్ స్ట్రాటజీ ఫోరమ్ శుక్రవారం సదస్సును నిర్వహించింది. ఇందులో సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలకోపన్యాసం ఇస్తూ ముఖ్య వివరాలను వెల్లడించారు.

**మెక్ మోహన్ రేఖ, ఆక్సాయ్ చిన్‌లలో అప్పటికే చైనా పాగా**

"భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, బ్రిటీష్ వాళ్లు ఇక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో సరైన, నిర్దిష్ట దేశ సరిహద్దులను గుర్తించాల్సిన, నిర్ధారించాల్సిన బాధ్యత నాటి భారత ప్రభుత్వం భుజస్కంధాలపై పడింది. భారత్, టిబెట్ మధ్యనున్న మెక్ మోహన్ రేఖ అంశంపై మాట్లాడొచ్చని తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు బాగా తెలుసు. లద్ధాఖ్ ఏరియాలోని వివాదాస్పద భూభాగం (ఆక్సాయ్ చిన్)పైనా హక్కు కావాలని అంతకుముందు భారత్ కోరింది. అయితే అప్పటికే ఈ రెండుచోట్లా చాలావరకు భూభాగాలు చైనా సైన్యం నియంత్రణలోకి వెళ్లిపోయాయి. బహుశా అందుకే 1954లో చైనాతో నెహ్రూ పంచశీల ఒప్పందాన్ని కుదుర్చుకొని ఉండొచ్చు" అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.



**లద్ధాఖ్ బార్డర్‌లో శాంతిని నెహ్రూ కోరుకున్నారు**

"1949 – 1951 మధ్యకాలంలో చైనా ఆర్మీ తొలుత టిబెట్ రాజధాని లాసాను ఆక్రమించుకుంది. అనంతరం లాసా నుంచి షిన్ జియాంగ్ ప్రావిన్స్‌లోకి ప్రవేశించి, దాన్ని కూడా అదుపులోకి తీసుకుంది. ప్రత్యేకించి షిన్ జియాంగ్ ప్రావిన్స్ భారత్‌లోని లేహ్, లద్ధాఖ్ ప్రాంతాల సరిహద్దుల్లో ఉంటుంది. ఈ సున్నితమైన సరిహద్దు ప్రాంతంలో సైనిక ఉద్రిక్తతను నాటి నెహ్రూ ప్రభుత్వం కోరుకోలేదు. ఇరుదేశాల సంబంధాలు సుస్థిరంగా ఉండాలని నెహ్రూ ఆశించారు. ప్రత్యేకించి లద్ధాఖ్ బార్డర్‌లో శాంతిని ఆయన కోరుకున్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో చైనాతో స్నేహ సంబంధాలను బలోపేతం చేసుకోవాలని నాటి ప్రభుత్వం భావించింది. ఈనేపథ్యంలో 1954లోనే టిబెట్‌ను చైనా భూభాగంగా భారత్ గుర్తించింది. ఈమేరకు ఇరుదేశాలు పంచశీల ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతటితో చైనాతో ఒక సరిహద్దు వివాదం అధికారికంగా సమసిపోయిందని నెహ్రూ సర్కారు భావించింది. ఇక చైనాలోని టిబెట్, షిన్ జియాంగ్ సరిహద్దుల్లో ఉన్న లడఖ్ బార్డర్ వ్యవహారం మాత్రమే అధికారికంగా తేలాల్సి ఉందని అనుకుంది" అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు.

**బార్డర్, ఫ్రాంటియర్ రెండూ వేర్వేరు**

"దేశపు బార్డర్‌ను మ్యాప్‌లో ఒక నిర్దిష్ట రేఖ ద్వారా గుర్తిస్తారు. నేలపైనా ఈ సరిహద్దు రేఖ అదే విధంగా అమల్లో ఉంటుంది. కానీ ఫ్రాంటియర్ అనేది ఇందుకు భిన్నమైంది. ఫ్రాంటియర్ అంటే ఒక నిర్దిష్ట ఏరియా లేదా జోన్. ఇది కొంత ప్రాంతంలో విస్తరించి ఉంటుంది. బార్డర్ అనేది రెండు దేశాలను వేరు చేస్తుంది. బార్డర్లు అనేవి దేశాల రాజకీయ, చట్టపరమైన పరిమితులను నిర్ణయిస్తాయి. కానీ ఫ్రాంటియర్ అనేది రెండు దేశాల నాగరికతలను పరస్పరం కలిపే పాయింట్‌గా పనిచేస్తుంది. దేశాలు తమతమ రాజకీయ కారణాల ప్రాతిపదికన కూడా ఫ్రాంటియర్లను ఏర్పాటు చేయొచ్చు. బార్డర్లకు పకడ్బందీ భద్రత ఉంటుంది. కానీ ఫ్రాంటియర్లకు అంత భద్రత ఉండకపోవచ్చు. బార్డర్లపై ఇరుదేశాలు అధికారిక నిర్ణయాలకు వస్తాయి. దానిపై దస్తావేజులు ఉంటాయి. కానీ రెండు దేశాల నడుమ ఉండే ఫ్రాంటియర్ అనేది ఆచారాలు, సంప్రదాయాలు, వినియోగం ప్రాతిపదికన కొనసాగుతుంది" అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ వివరించారు.

**ఉత్తరాఖండ్ సరిహద్దు రాష్ట్రమని మర్చిపోతున్నాం**

"ఉత్తరాఖండ్ అనేది భారతదేశ సరిహద్దు రాష్ట్రాల్లో ఒకటి. లద్ధాఖ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లతో పోలిస్తే ఇక్కడి సరిహద్దు శాంతియుతంగా ఉండటంతో కొన్నిసార్లు ఇది సరిహద్దు రాష్ట్రమనే విషయాన్ని కూడా మనం మర్చిపోతుంటాం. భారత్, చైనాల మధ్య తొలి సరిహద్దు వివాదం అనేది వాస్తవానికి ఉత్తరాఖండ్ వద్దే మొదలైందనే విషయాన్ని మనలో చాలామంది మర్చిపోయి ఉంటారు. పంచశీల ఒప్పందం కుదరడానికి ముందు, కుదిరిన వెంటనే ఉత్తరాఖండ్ సరిహద్దుల్లో చైనాతో భారత్‌కు ఘర్షణ జరిగింది. అందుకే ఇతర సరిహద్దుల్లాగే ఉత్తరాఖండ్‌లోని బార్డర్ కూడా భారత్‌కు చాలా ముఖ్యమైంది" అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.

# లోక్‌సభ, రాజ్యసభ వాయిదా

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగిసింది. మూడు వారాల విరామం తర్వాత మళ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 9న ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అనంతరం బడ్జెట్‌పై రాజ్యసభ, లోక్‌సభలో వాడీవేడీగా చర్చలు జరిగాయి. భారత్– యూఎస్ ట్రేడ్ డీల్, ప్రచురితం కాని ఆర్మీ మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రస్తావించడం వంటి విషయాలు దిగువ సభను కుదిపేశాయి. రాజ్యసభ శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎగువ సభలో జీరో, క్వశ్చన్ అవర్ నడిచాయి. ఆ తర్వాత రాజ్యసభ మార్చి 9కి వాయిదా పడింది. అలాగే లోక్‌సభ 11 గంటలకు ప్రారంభం కాగానే ఎప్‌స్టీన్ ఫైల్స్ అంశం లోక్‌సభను కుదిపేసింది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ రాజీనామా చేయాలని విపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. ఈ క్రమంలో లోక్‌సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత దిగువ సభ కూడా మార్చి 9కి వాయిదా పడింది.

**కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ రాజీనామాకు డిమాండ్**

అలాగే పార్లమెంటు భవన సముదాయంలోని మకర్‌ద్వార్ వెలుపల కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు విపక్ష పార్టీ ఎంపీలు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హర్దీప్ సింగ్ పూరీ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శన



సమయంలో విపక్ష ఎంపీలు పూరీకి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. జనవరి 28న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సమావేశాల ప్రారంభమైన రోజే (జనవరి 28న) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. అలాగే జనవరి 29న ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఈ సమావేశాలు ప్రారంభం నుంచి వాడీవేడీగా జరిగాయి. జనవరి 28న ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగియగా, రెండో దశ మార్చి 9న ప్రారంభం కానుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో దశ ఏప్రిల్ 2తో ముగియనుంది.

**వాడీవేడీగా చర్చలు**

ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకం లోక్‌సభను కుదిపేసింది. ఈ బుక్‌ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభకు తీసుకొచ్చి అందులోని అంశాలను ప్రస్తావించారు. ఈ పుస్తకాన్ని ప్రధాని మోదీకి అందిస్తానంటూ రాహుల్ పేర్కొనడం సభలో గందరగోళం నెలకొంది. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ఎలా ప్రస్తావిస్తారని రాహుల్‌పై బీజేపీ మండిపడింది. రాహుల్ తీరును తప్పుపట్టింది.

**కుదిపేసిన ట్రేడ్ డీల్**

అలాగే భారత్– అమెరికా ట్రేడ్ డీల్ అంశం కూడా పార్లమెంట్‌ను కుదిపేసింది. ముఖ్యంలో లోక్‌సభలో రాహుల్ గాంధీ ఈ అంశాన్ని లెవనెత్తారు. ఈ డీల్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని అమ్మేశారని ఆరోపించారు. అలాగే మోదీ అమెరికాకు సరెండర్ అయిపోయారని విమర్శించారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల భారతీయ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆక్షేపించారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి కూడా ప్రస్తావించారు.

**రాహుల్‌పై విరుచుకుపడ్డ బీజేపీ నాయకులు**

అయితే రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ నేతలు కౌంటర్ వేశారు. దేశాన్ని అమ్మింది కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీయే సర్కారే తప్పిస్తే మోదీ కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) వంటివాటికి పేదల, రైతుల ప్రయోజనాలను అమ్మేసింది కూడా హస్తం పార్టీయేనని ఆరోపించారు. దేశాన్ని అమ్మడానికి, కొనడానికి ఎవరూ సాహసం చేయలేరని, అలాంటివారు ఇంతవరకు పుట్టలేదన్నారు. మరోవైపు, దేశం అభివృద్ధిపథంలో ఉండడాన్ని కాంగ్రెస్ ఓర్చుకోలేకపోతోందని అందువల్లే ఆ పార్టీ నేతలు ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. అలాగే దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్న రాహుల్‌పై 'సబ్‌స్టాంటివ్ మోషన్'ను ప్రవేశపెట్టానని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు.

## ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి

టీవీకే పార్టీ అధినేత విజయ్ మరోసారి అధికార పార్టీ డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సేలంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలోని టీవీకే పార్టీనే ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న డీఎంకే ప్రభుత్వం పూర్తిగా అదుపు తప్పిందని ఆరోపించారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని విజయ్ మండిపడ్డారు. డీజీపీ నియామకం కూడా సరిగా చేయలేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఐదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత ప్రజలను మీ కలలు చెప్పండని అడగడం ఏమిటని డీఎంకేపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సానిటరీ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సహా అనేక వర్గాలు నిరసనలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎలా చెబుతుందని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ప్రజావ్యతిరేకమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.

**టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుందంటూ!**

టీవీకే పార్టీ 100 శాతం స్వచ్ఛమైన శక్తి అని, అధికారంలోకి వచ్చి మంచి పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అధికార యంత్రాంగం సహకారంతో పారదర్శక పాలన అందిస్తానని స్పష్టం చేశారు. "మాకు దోచుకునే అనుభవం లేదు" అంటూ ప్రత్యర్థుల విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. డీఎంకే, ఏఐఏడీఎంకే లాంటి పార్టీలు మిత్రపక్షాలపై ఆధారపడుతున్నాయని, కానీ టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుందని తెలిపారు. తాము ఎవరిపైనా వ్యక్తిగత విద్వేషం పెట్టుకోమని, ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. ఓటర్లను ఉద్దేశించి మాట్లాడిన విజయ్, "ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి, అది మీదే, కానీ ఓటు మాత్రం టీవీకే గుర్తు విజల్‌కే వేయండి" అంటూ పిలుపునిచ్చారు. ఇకపై తమిళనాడులో డబ్బుకు ఓట్లు కొనడం జరగదని ధీమా వ్యక్తం చేశారు. "ఫ్యాన్స్, ప్రజల కోసం రాజకీయాల్లోకి రావడం తప్పేనా?" అని ప్రశ్నించిన ఆయన, తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టారు. తమిళనాడు తన తల్లి భూమి, ఎనిమిది కోట్ల ప్రజలు తన కుటుంబమని భావోద్వేగంగా పేర్కొన్నారు. సేలం సభతో టీవీకే శక్తి ప్రజలకు తెలిసిందని, త్వరలోనే అధికార మార్పు ఖాయమని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

**స్టాలిన్‌ను ప్రశ్నించిన విజయ్**

మరోవైపు, కళైంజర్ మహిళా హక్కుల పథకం హక్కుల పథకం కింద ముందస్తు జమతోపాటు స్టాలిన్ రూ.2,000 వేసవి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటనపై విజయ్ స్పందించరు. మహిళల్లో తన పార్టీకి పెరుగుతున్న మద్దతు కారణంగానే స్టాలిన్ ఆ నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు. సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే గ్రాంట్‌ను 13వ తేదీన ఎందుకు ప్రకటించి జమ చేస్తారని, అకస్మాత్తుగా సమ్మర్ స్పెషల్ ప్యాకేజీ ఎందుకు ప్రవేశపెట్టారని అడిగారు. "కొత్త సమ్మర్ ప్రత్యేక ప్యాకేజీ రూ. 2000 అని అకస్మాత్తుగా ఎలా ప్రకటించారు? ఈ సంవత్సరం మాత్రమే వేసవి వస్తుందా ఏమిటి? సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే మహిళల హక్కుల మొత్తాన్ని, ఈరోజు ప్రత్యేకంగా 13వ తేదీన ఎందుకు జమ చేసి ప్రకటిస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రకటన వెనుక అసలు కారణం తన పార్టీకి పెరుగుతున్న ప్రజా స్పందన, ముఖ్యంగా మహిళల్లో ఉన్న ఆదరణ అని విజయ్ ఆరోపించారు. టీవీకేలో మహిళల్లో ఉన్న మద్దతు డీఎంకేలో భయాన్ని సృష్టించాయని విజయ్ పేర్కొన్నారు. "విజిల్ గుర్తుకు మహిళలు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టడం వల్ల భయం కలిగినట్లు ఉంది. వారిలో భయాన్ని నింపడమే మన గొప్ప విజయం. అంతేనా? బలవంతం వల్ల వారిని మంచి చేసేలా చేసే శక్తిమంతమైన రాజకీయ శక్తి కూడా మనమే. అంతేనా?" అని ఆయన ప్రశ్నించారు. డీఎంకేకు టీవీకే ప్రధాన ప్రత్యర్థిగా అవతరించిందని, ప్రభుత్వాన్ని చర్య తీసుకునేలా బలవంతం చేయగల ప్రజాశక్తి తన పార్టీ అని చెప్పారు.

**విజయ్ ర్యాలీలో వ్యక్తి మృతి**

సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ చేపట్టిన ర్యాలీలో మరోసారి విషాదం నెలకొంది. సెలంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఓ యువకుడు మరణించాడు. ర్యాలీకి వచ్చిన సూరజ్ అనే యువకుడు విజయ్ మాట్లాడుతున్న క్రమంలో స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో వెంటనే స్పందించిన కార్యకర్తలు అతడిని హటాహుటిన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి తీసుకువెళ్లి పరీక్షించగా అతడు గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మహారాష్ట్రకు చెందిన సూరజ్ ఉపాధి నిమిత్తం అతడు కొన్నేళ్ల క్రితం కుటుంబంతో సహా సేలానికి వచ్చాడు. కొంత కాలంగా అతడు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబసభ్యులు వివరించారు.

## 'అధికారం కోసం రాహుల్ దేశ విభజనకు ప్లాన్ చేస్తున్నారా?

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే తీవ్ర విమర్శలు చేశారు. అధికారం కోసం దేశ విభజనకు రాహుల్ ప్లాన్ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. అలాగే లోక్‌సభలో విపక్షనేతను తుక్డే– తుక్డే గ్యాంగ్ నాయకుడిగా అభివర్ణించారు. రాహుల్‌పై ఇటీవల తాను చేసిన అనైతిక ప్రవర్తన ఆరోపణలను పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "సోరోస్, ఫోర్డ్ ఫౌండేషన్, తుక్డే–తుక్డే గ్యాంగ్ నాయకుడు రాహుల్ గాంధీపై నా ఆరోపణలు ఇవి. వాటిపై చర్చించడానికి నేను లోక్‌సభ స్పీకర్ అనుమతి కోరాను. అధికారం కోసం లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశ విభజనకు ప్లాన్ చేస్తున్నారా?" అని నిశికాంత్ దూబే పోస్టు పెట్టారు. అలాగే ఈ పోస్టుకు లోక్‌సభ స్పీకర్‌కు రాహుల్‌ను ఉద్దేశించి తాను రాసిన లేఖను అటాచ్ చేశారు. ప్రచురితం కాని ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను సభలో ప్రస్తావించడం, ప్రధాని మోదీపై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రివిలేజ్ నోటీసును తీసుకురావాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పక్కనపెట్టిందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్'ను ప్రవేశపెట్టిన నేపథ్యంలో కేంద్ర సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు విలేకరులతో మాట్లాడారు. "రాహుల్ గాంధీ నిబంధనలను ఉల్లంఘించి ఇంకా ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ప్రస్తావించారు. ఆయన తన బడ్జెట్ ప్రసంగంలో 'దేశం అమ్ముడుపోయింది', ప్రధానమంత్రిపై అభ్యంతకర భాషను వాడారు. అందుకు మేము రాహుల్‌పై ప్రివిలేజ్ మోషన్‌ను తీసుకురావాలనుకున్నాం. అయితే ప్రైవేట్ సభ్యుడు నిశికాంత్ దూబే రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్'ను ప్రవేశపెట్టారు. కాబట్టి ప్రస్తుతానికి రాహుల్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం ఏ తీర్మానాన్ని ప్రవేశపెట్టదు" "నిశికాంత్ దూబే ప్రవేశపెట్టిన సబ్‌స్టాంటివ్ తీర్మానాన్ని స్పీకర్ ఆమోదించిన తర్వాత, ఈ అంశాన్ని ప్రివిలేజ్ కమిటీ, ఎథిక్స్ కమిటీకి పంపాలా? లేదా సభలో నేరుగా చర్చ జరపాలా? అనే విషయాన్ని నిర్ణయించడానికి ప్రభుత్వం స్పీకర్‌ను సంప్రదిస్తుంది. సభలో ఏ ఎంపీ అయినా తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు." అని కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

**స్పీకర్‌కు లేఖ రాసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే**

కాగా, బడ్జెట్‌పై చర్చ సందర్భంగా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. దేశాన్ని అమెరికాకు అమ్మేశారని విమర్శించారు. ఆ తర్వాత బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే రాహుల్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. రాహుల్ అనైతిక ప్రవర్తనపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక పార్లమెంటరీ విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. దేశాన్ని అస్థిరపరిచాలనుకునే ముఠాలో రాహుల్ ప్రధాన భాగమయ్యారని పేర్కొన్నారు. గాంధీ ఫోర్డ్ ఫౌండేషన్‌లో చురుకైన సభ్యుడని, ఆ సంస్థ చాలా అపఖ్యాతి పాలైన సంస్థ అని విమర్శించారు. గాంధీ విలాసవంతమైన విదేశీ ప్రయాణాలన్నింటికీ ఆ సంస్థే నిధులు సమకూరుస్తుందని ఆరోపించారు.

**దేశాన్ని రాహుల్ తప్పుదారి పట్టిస్తున్నారు : నిశికాంత్ దూబే**

అలాగే ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐతో మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీపై నిశికాంత్ దూబే మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఆయనపై లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టానని తెలిపారు. రాహుల్ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని స్పీకర్‌ను కోరానన్నారు.

ధర్మఘంట

# బీఆర్ఎస్ ఖాతాలో 13 మున్సిపాలిటీలు

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ 2 స్థానాల్లో విజయం సాధించారు.
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో బీఆర్ఎస్ 13, కాంగ్రెస్ 8, బీజేపీ 2 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు.
రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్ మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో బీఆర్ఎస్ 8, కాంగ్రెస్ 1, బీజేపీ 6 స్థానాల్లో గెలిచారు.
సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో బీఆర్ఎస్ 11, కాంగ్రెస్ 4, బీజేపీ 2 స్థానాల్లో విజయం సాధించారు.
సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీలోని12 వార్డుల్లో బీఆర్ఎస్ 7, కాంగ్రెస్ 5 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు.
సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో బీఆర్ఎస్ 10, కాంగ్రెస్ 5 స్థానాల్లో విజయం సాధించారు.
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో బీఆర్ఎస్ 14, కాంగ్రెస్ 9, బీజేపీ 1 స్థానాల్లో విజయం సాధించారు.
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 4, బీజేపీ 3 స్థానాల్లో విజయం సాధించారు.
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 స్థానాల్లో విజయకేతం ఎగురవేశారు.
రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపాలిటీ 39 వార్డుల్లో బీఆర్ఎస్ 27, కాంగ్రెస్ 6, బీజేపీ 5 స్థానాల్లో గెలిచారు.
సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీల్లో 18 వార్డుల్లో బీఆర్ఎస్ 14, కాంగ్రెస్ 3, ఇతరులు 1 స్థానాల్లో విజయకేతం ఎగురవేశారు.
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ 20 వార్డుల్లో బీఆర్ఎస్ 13, కాంగ్రెస్ 7 స్థానాల్లో విజయం సాధించారు.
సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో 20 వార్డుల్లో 11 బీఆర్ఎస్ గెలుచుకుంది. కాంగ్రెస్ 7, బీజేపీ 1, ఇతరులు ఒక స్థానంలో విజయం సాధించారు.
ఫలితాల ప్రకటన వెలువడడంతో తదుపరి వ్యూహాలపై బీఆర్ఎస్ కీలక నేతలు కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్ నందినగర్‌లో కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర నేతలు సమావేశమయ్యారు. అధికారం వచ్చిన చోట, హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో తదుపరి చేపట్టాల్సిన చర్యలపై కసరత్తు ప్రారంభించారు. స్వల్ప ఆధిక్యం ఉన్న చోట్ల ఎక్స్ అఫీషియో ఓట్లకు సంబంధించి కసరత్తు ప్రారంభించింది. అలాగే పలు చోట్ల హంగ్ ఏర్పడటంతో గెలిచిన అభ్యర్థులను కాపాడుకునేందుకు క్యాంపులకు తరలించారు.
ఫలితాలపై బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. పురపోరులో అనుకున్నంత సీట్లు సాధించకపోయినా మంచి ఫలితాలే సాధించినట్లు భావిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. కొన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డం పెట్టుకుని విజయం సాధించిందని కేటీఆర్ ఆరోపించారు. 37 మున్సిపాలిటీలో గులాబీ పార్టీకి మంచి సీట్లు రావడం వల్లే హంగ్ వచ్చిందని, అయితే అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ మరింత అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 16న నిర్వహించే మేయర్, ఛైర్మన్ పదవులు కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టిందని ఆరోపించారు. ఈ విషయంలో బీజేపీ కూడా కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తోందన్నారు. హంగ్ ఏర్పడిన చోట కలిసొచ్చే తటస్థులను కలుపుకుని పోయేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని కేటీఆర్ ప్రకటించారు.
"కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్‌ను దీటుగా ఎదుర్కొంటాం, భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం, 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం, మరో 37 మున్సిపాలిటీలో మాకు మంచి ఫలితాలు వచ్చి హంగ్ పరిస్థితి ఏర్పడింది. హంగ్ మున్సిపాలిటీలు ఎవరికి దక్కుతాయో చూడాలి, పార్టీ విజయం కోసం కృషి చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు" – కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

# మేడారం కలెక్షన్లు 14 కోట్లే...

**వరంగల్ :** మేడారం హుండీల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయింది. వారం రోజుల పాటు మొత్తం 500 మంది సిబ్బంది 828 హుండీలను లెక్కించారు. అయితే ప్రభుత్వం అంచనా వేసిన ఆదాయం మాత్రం రాకపోవడం గమనార్హం. ఈసారి మేడారంలో దాదాపు 300 అదనపు హుండీలు ఏర్పాటు చేసి.. రూ.40 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు భావించగా.. అందులో సగం కూడా రాలేదని వెల్లడించారు. ఇక వచ్చిన ఆదాయంలో 33 శాతం మేడారం పూజారులకు అందించాల్సి ఉంటుంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా భావించే.. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా పూర్తి అయిన సంగతి తెలిసిందే. దాదాపు రెండున్నర కోట్ల మంది భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మేడారం చేరుకుని సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకున్నారు. బియ్యం పోసి, బంగారం (బెల్లం) సమర్పించి.. కోరికలు కోరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మహా జాతర పూర్తి కావడంతో.. మేడారంలో ఏర్పాటు చేసిన హుండీలను అధికారులు లెక్కించారు. హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపానికి అన్ని హుండీలను తరలించిన అధికారులు లెక్కింపు పూర్తి చేశారు. ఇక మేడారం హుండీల్లో వచ్చిన ఆదాయంలో 33 శాతం అక్కడ పూజలు అందించిన పూజారులకు ఇవ్వాల్సి ఉంటుంది. మిగిలిన ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి చేరనుంది. ఈనెల 5వ తేదీన ప్రారంభమైన మేడారం హుండీల లెక్కింపు ప్రక్రియ వారం రోజుల పాటు కొనసాగి బుధవారం ముగిసింది. రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో దేవాదాయ శాఖ సిబ్బంది, వాలంటీర్లు కలిసి మొత్తం 500 మంది ఈ హుండీల్లోని సొమ్మును లెక్కించారు. మొత్తం 828 హుండీలను లెక్కించిన అధికారులు.. రూ.13,25,83,269 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. హుండీల లెక్కింపును పటిష్ఠ బందోబస్తు, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో లెక్కించారు. మేడారం హుండీల్లో పలు దేశాలకు చెందిన కరెన్సీ, రద్దు చేసిన నోట్లు, బంగారం, వెండి, గిల్టు నగలు కూడా ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. 2 ఏళ్ల క్రితం 2024 మహా జాతరలో ఏర్పాటు చేసిన హుండీల్లో రూ.13,25,22,511 ఆదాయం వచ్చింది. ఈ ఏడాది కూడా దాదాపు అంతే మొత్తం రావడం విశేషం.




2024 జాతరలో మొత్తంగా 540 హుండీలను ఏర్పాటు చేయగా.. ఈసారి భారీగా పెంచారు. ఈసారి అదనంగా 288 హుండీలు జోడించిన అధికారులు ఏకంగా 828 హుండీలను మేడారంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ గతంలో వచ్చినంతే ఆదాయం ఇప్పుడు రావడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే మేడారం జాతరకు ఈసారి హుండీ ఆదాయం తగ్గినట్లు అధికారులు ప్రకటించారు. మరోవైపు.. ఈ హుండీ లెక్కింపులో భాగంగా వచ్చిన బియ్యాన్ని తూకం వేసి.. టెండర్ల ద్వారా విక్రయించనున్నారు. సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద 588 హుండీలు ఏర్పాటు చేయగా.. పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలకు సమీపంలో మరో 152 హుండీలను అధికారులు ఉంచారు. వడి బియ్యం కోసం.. తిరుగు వారం కోసం మరికొన్ని సహా మొత్తంగా 828 హుండీలను ఈసారి మేడారం జాతరలో ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లలో మేడారం హుండీ ఆదాయాన్ని పరిశీలిస్తే క్రమంగా పెరుగుతూ వస్తోంది. 2018 మహా జాతరలో మేడారం హుండీ ఆదాయం రూ.8.14 కోట్లు రాగా.. 2020లో అది రూ.9.87 కోట్లకు పెరిగింది. ఆ తర్వాత 2022లో రూ.12.45 కోట్లు మేడారం హుండీ ఆదాయం రాగా.. 2024 జాతరలో రూ.13 కోట్ల మేర ఆదాయం లభించింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈసారి మేడారం జాతరను ప్రతిష్టాత్మకంగా చేపట్టి.. అక్కడ భారీగా సౌకర్యాలను ఏర్పాటు చేసింది. దీంతో భారీగా భక్తులు కూడా పోటెత్తారు. దీంతో హుండీ ఆదాయం కూడా గత జాతర కంటే 3 రెట్లు పెరుగుతుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. హుండీలు కూడా అధికంగా ఏర్పాటు చేయడంతో సుమారు రూ.40 కోట్ల వరకు మేడారం హుండీల ద్వారా ఆదాయం వస్తుందని అంచనా వేశారు. కానీ లెక్కింపు పూర్తి అయ్యేసరికి 2024 జాతర కంటే స్వల్పంగానే ఎక్కువ రావడం గమనార్హం. అయితే అధికారుల అంచనాల్లో సగం కూడా రాకపోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# కమ్యూనిస్టులకు కాంగ్రెస్‌కు ఎక్కడ చెడింది

**ఖమ్మం :** తెలంగాణ పాలిటిక్స్‌లో ఊహించని ట్విస్టులు తెరమీదకు వస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐతో పొత్తు, తెలంగాణ జన సమితి మద్దతులతో..కాంగ్రెస్ లబ్ది పొందగలిగింది. అధికారంలోకి రావడంతో ఆ రెండు పార్టీల బంధాన్ని అలాగే కంటిన్యూ చేయాలని భావించింది కాంగ్రెస్ పార్టీ. ముందస్తుగా ఆ పార్టీలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం హామీలను అమలు చేయాలనుకుంది. సీపీఐకి ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును కేటాయించింది. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ కూడా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నామినేట్ చేసింది. ఇక నామినేటెడ్ పదవుల విషయంలో కూడా..పదవులు ఇచ్చి బంధాలను కంటిన్యూ చేసుకోవాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ బంధం నిన్న మొన్నటి వరకు అంతా బాగానే ఉన్నా..మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తూట్లు పడ్డాయి. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ ఎవరికి వారే పోటీ చేశారు. సీపీఐ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక నియోజకవర్గం కొత్తగూడెం. కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే మాత్రమే కాదు.. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూడా. అలాంటి వ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్న కొత్తగూడెంలోనే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు సీపీఐకి పొత్తు కుదరలేదు. దీంతో రాష్ట్రంలోని మిగతా చోట్ల కూడా కాంగ్రెస్తో పొత్తుకు బీటలు వారిందనే టాక్వినిప్నిస్తోంది. మున్సిపల్ ఎన్నికల సైరన్ మోగిన మొదట్లో.. రెండు పార్టీలు కలిసే పని చేయాలని భావించాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా సీపీఐతో కలిసే పనిచేస్తాయంటూ పలుసార్లు స్టేట్మెంట్లు ఇచ్చారు. కానీ కొత్తగూడెం పొత్తు విషయంలో రెండు పార్టీలు పంతం పట్టాయి. కొత్తగూడెంలో తమ ఎమ్మెల్యే ఉండటంతో మున్సిపల్ టికెట్లలో తమకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని



సీపీఐ పట్టుబట్టింది. కానీ ఇక్కడ కాంగ్రెస్ ససేమిరా అంటూ మొండికేసింది. మెజారిటీ సీట్లు తమకే కావాలని కాంగ్రెస్ పట్టుపట్టింది. దీంతో ఆఖరి వరకు వేచి చూసిన సీపీఐ.. ఒంటరి పోరుకు మొగ్గు చూపింది. దీంతో కొత్తగూడెం ఎఫెక్ట్.. రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాలపై కూడా పడింది. చాలా మున్సిపాలిటీల్లో సీపీఐ, కాంగ్రెస్ ఎవరికి వారే పోటీ చేశారు. కొన్ని చోట్ల సీపీఐ నేతలు బీఆర్ఎస్ తోనూ జట్టు కట్టారు. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ మధ్య గ్యాప్ రావడానికి ఓ కీలక మంత్రే కారణమని..రెండు పార్టీల్లో చర్చ జరుగుతోంది. కొత్తగూడెం విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మొదటి నుంచి కూడా స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో కొత్తగూడెం నుంచే పోటీ చేయాలని ఆయన భావించారు. కానీ పొత్తు కుదరడంతో.. కొత్తగూడెం సీటును సీపీఐకి ఇచ్చి..తాను పాలేరుకు షిఫ్ట్ కావాల్సి వచ్చింది. కానీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా కొత్తగూడెం నుంచే పోటీ చేయాలనే ఆలోచనలో పొంగులేటి ఉన్నారట. కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐని కాదని..ఒంటరి పోరాటానికి మొగ్గు చూపేలా స్కెచ్ వేశారట. ఇప్పుడు సీపీఐ రాష్ట్ర నాయకత్వం మంత్రి పొంగులేటి తీరుపై గుర్రుగా ఉందట. పొంగులేటి తీరు వల్లే రెండు పార్టీల మధ్య పొత్తుకు బీటలు వారాయని రగిలిపోతున్నారట. కాంగ్రెస్, సీపీఐ మధ్య భవిష్యల్‌తో అయినా పొత్తు ఉంటుందా.? ఇప్పుడు వచ్చిన గ్యాప్ కంటిన్యూ అవుతుందా అనేది ఎన్నికల ఫలితాలను బట్టే తేలే అవకాశం ఉంది.

## పురపాలికల్లో హస్తం హవా

-మొదటిపేజీ తరువాయి

అయిజ, ఇబ్రహీంపట్నం, తొర్రూర్, చేర్యాల, తిరుమలగిరి, ఆమన్‌గల్, మూడు చింతలపల్లి, సిరిసిల్ల, తూప్రాన్, దుబ్బాక, గజ్వేల్.
బీజేపీ : మున్సిపాలిటీ ఖాతా తెరవలేదు, వార్డులు మాత్రమే గెలిచారు.
ఫార్వర్డ్ బ్లాక్ : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్(సింహం గుర్తు) కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో ఎనిమిది చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. మిగతా రెండు స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నాయి. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు.
ఖమ్మంలో టీడీపీ అభ్యర్థి గెలుపు : ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీలోని 10వ వార్డులో టీడీపీ అభ్యర్థి బోదేపూడి రేవతి జయకేతనం ఎగురవేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పెదపూడి సుధాకర్‌పై ఆమె విజయం సాధించారు. సంగారెడ్డి జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు.
వడ్డేపల్లి మున్సిపాలిటీ ఫార్వర్డ్ బ్లాక్ కైవసం : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్(సింహం గుర్తు) కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో ఎనిమిది చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. మిగతా రెండు స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నాయి.
ఆసక్తికర ఫలితాలు : నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో ఊహించని విధంగా ట్రాన్‌జెండర్ గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన నాగిళ్ల కావేరి సుధాకర్ 102 ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించారు. సంగారెడ్డి జిల్లాలోని రామాయంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసిన భార్యభర్తలు 24, 26 వార్డుల నుంచి విజయం సాధించారు.
చాలా మున్సిపాలిటీల్లో హంగ్ : మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాలేదు. దేవరకద్రలో 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 4, బీజేపీ 1, ఇతరులు 1 గెలుచుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కెసముద్రం మున్సిపాలిటీలో ఏ పార్టీ ఆధిక్యం కనబర్చలేదు. 16 వార్డుల్లో కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8 గెలుచుకున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులకు గాను కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 5 చోట్ల విజయం సాధించాయి. బీజేపీ, ఎంఐఎం, స్వతంత్ర అభ్యర్థి ఒక్కో చోట గెలిచారు.
క్యాతనపల్లిలోనూ అదే పరిస్థితి : మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీకి దక్కలేదు. క్యాతనపల్లిలో 22 వార్డులు ఉండగా కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 10, బీజేపీ 1, ఇతరులు 4 గెలుచుకున్నారు. వనపర్తి జిల్లా అమరచింతల మున్సిపాలిటీలోనూ మ్యాజిక్ ఫిగర్‌ను ఏ పార్టీ దాటలేదు. 10 వార్డుల్లో కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1 చోట విజయం సాధించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడింది. 20 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7, ఇతరులు 4 చోట్ల గెలుపొందారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడింది. 16 వార్డుల్లో కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8 స్థానాలు దక్కించుకున్నాయి.

## ఈ ఎన్నికల్లో బీజేపీ బలపడింది

-మొదటిపేజీ తరువాయి

గెలిచామని పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపాలిటీలను కైవసం చేసుకోబోతున్నామని వ్యాఖ్యానించారు. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్ వంటి మున్సిపాలిటీల్లో బీజేపీ వారే ఛైర్మన్లు అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తాము ఆశించిన మేర ఉన్నాయని, కొన్ని జిల్లాల్లో మాత్రం ఆశించిన ఫలితాలు రాలేదని అన్నారు. త్రిముఖ పోరులో బీజేపీకి కొంత నష్టం జరిగిందని రామచందర్ రావు అన్నారు. అనేక చోట్ల హంగ్ వచ్చిందని తెలిపారు. ఇవి కాంగ్రెస్ పార్టీకి సానుకూల ఫలితాలు కావని అభిప్రాయపడ్డారు. బీజేపీని ఓడించడానికి పలు చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు కలిసి పనిచేశాయని ఆరోపించారు. అందుకే బీఆర్ఎస్ అన్ని సీట్లు గెలుచుకోగలిగిందని అన్నారు. హంగ్ వచ్చినా బీజేపీ ఎవరికీ మద్దతు ఇవ్వదని స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రజలు ఆ మూడు పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో బీజేపీ బలంగా ఉందని రామచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీని విశ్వసిస్తున్నారని, తాము కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాము ఎవరికీ మద్దతు ఇచ్చేది లేదని, తమకు మద్దతు ఇస్తామంటే తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించింది..

-మొదటిపేజీ తరువాయి

అధికారాన్ని అడ్డం పెట్టుకుని గెలిచారని ఆరోపించారు. కొన్నిచోట్ల తమ కౌన్సిలర్లను ఎత్తుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడానికి కాంగ్రెస్ అనేక తంటాలు పడుతోందని అన్నారు.
116 మున్సిపాలిటీల్లో తాము సొంతంగా 15 నుంచి 16 గెలుచుకున్నామని కేటీఆర్ వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఈ ఎన్నికల కోసం వీరోచిత పోరాటం చేశారని ప్రశంసించారు. ప్రజలు కూడా ధైర్యంగా బయటకు వచ్చి ఓటేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ మోసంతో ఎక్కువ స్థానాలు గెలుచుకుంటోందని అన్నారు.
సీపీఐ పార్టీకి ఓపెన్ ఆఫర్ ఇచ్చాం
కొత్తగూడెం కార్పొరేషన్‌లో 60 స్థానాలకు గాను సీపీఐ 29 సీట్లు గెలుచుకుందని, తాము 8 నుంచి 10 చోట్ల గెలిచామని కేటీఆర్ అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు కొత్తగూడెంలో తాము బేషరతుగా సీపీఐకి మద్దతిస్తామని ఆయన ప్రకటించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సాంబశివరావుతో మాట్లాడినట్లు చెప్పారు. సింగరేణిలో రూ.6 వేల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగిందని, దీనిని అడ్డుకునేందుకు మీతో కలిసి వస్తామని సీపీఐకి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణికి అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ దోపిడీ చేస్తుంటే బీజేపీ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు.
మేం మాత్రమే ప్రత్యామ్నాయం
తెలంగాణలో బీఆర్ఎస్ మాత్రమే ప్రత్యామ్నాయమని ప్రజలు నిన్న పంచాయతీ, నేడు మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో స్పష్టం చేశారని కేటీఆర్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రమే సమస్యలపై పోరాడుతుందని ప్రజలు తేల్చి చెప్పారని అన్నారు. కలిసొచ్చే లౌకికవాద పార్టీలను కలుపుకుని ముందుకు సాగుతామని ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో జీహెచ్ఎంసీ, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉందనడానికి ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. ఓడిపోయిన వారు నిరాశపడవద్దని ఆయన సూచించారు. అధికార పార్టీ అంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో 80 నుంచి 90 సీట్లు గెలుచుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ 15, హంగ్ 30 మున్సిపాలిటీలు పోను కాంగ్రెస్ ఎన్ని గెలుచుకుందో ఆలోచించాలని అన్నారు.

## వారికే ఈ విజయం అంకితం..
## సీఎం రేవంత్ ట్వీట్

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. "ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం... పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనం.. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితం" అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "అదేవిధంగా.. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద–మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారు. ఈ విజయం మా బాధ్యతను మరింత పెంచింది. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ.. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం.





సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఉండ్రు వరలక్ష్మి , కాపా చంద్రకళ, ముళ్లపాటి విజయలక్ష్మి, పణితీ సైదులు, కట్ల సంతోష్..

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట** వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వెలబడిన అనంతరం ఎన్నికల్లో ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు (20) ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు, (6)కాపా చంద్రకళ మురళీకృష్ణ, (13)ముళ్లపాటి విజయలక్ష్మి సీతారాములు , (7)పణితీ సైదులు,(9)కట్ల సంతోష్.. వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, ముళ్లపాటి సీతారాములు, ఉండ్రు శ్యాంబాబు, పణితి సైదులు, కట్ల సంతోష్ వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతూ.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థుల విజయం సాధారణ విషయం కాదని, ఇది పార్టీ శ్రేణుల సమిష్టి కృషి, పట్టుదల, ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. సమన్వయంతో పనిచేసి ఇంటింటికీ తిరిగి పార్టీ విధానాలను, అభ్యర్థుల సేవలను ప్రజలకు వివరించారని, వారి కృషి వల్లే విజయం సాధ్యమైందని తెలిపారు. ప్రచార కార్యక్రమాల్లో రాత్రింబవళు కష్టపడి, ప్రజల సమస్యలను వినిపించి, పరిష్కార హామీలు ఇచ్చిన విధానం ప్రజల్లో నమ్మకం పెంచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకులు సమన్వయంతో ప్రచార వ్యూహాలు రచించి ప్రతి వార్డ్‌లో పార్టీ బలాన్ని మరింత పెంచారని వారు కొనియాడారు. మీ అందరి సహకారం, ఐక్యతతో వైరా మున్సిపాలిటీ లోను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాల్యవివాహాల నిర్మూలన బాల కార్మికులపై అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**ధర్మఘంట ఫిబ్రవరి 13, కందుకూరు :** మండలంలోని సాయి రెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అనంతరం గ్రామ ప్రజలకు.ఎన్ఎస్ఎస్ యూనిటీ 2,3 డాక్టర్ శశికళ, డాక్టర్ సరితరాణి లు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరత్నం అధ్యక్షతన విద్యార్థులతో కలిసి గ్రామ వీధుల్లో ర్యాలీగా తిరుగుతూ బాల కార్మికులకు చదువుకుంటేనే భవిష్యత్తు అని విద్యార్థులకు వివరిస్తూ సామాజిక అంశాల బోధన, వరకట్న నిషేధం అక్షరాస్యత, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, వెట్టి చాకిరి నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి నాటికల ద్వారా పచ్చదనం పరిశుభ్రత మద్యపానంపై అవగాహన

**ధర్మఘంట ఫిబ్రవరి 13 కడ్తాల్ :** మండలంలోని అన్మాస్ పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలను ఎన్ఎస్ఎస్ యూనిటీ 1 ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బాబురావు ఆధ్వర్యంలో లు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేరు వేరు విధాలుగా నిర్వహించుకోవాల్సిన అవసరాన్ని గ్రామ ప్రజలకు వివరించారు. స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నప్పటి నుంచే అలవాట్లు పెంపొందించుకోవాలని వారు సూచించారు. యువత మత్తు పదార్థాలు అలవాటు పడకుండా బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని, వారిని మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలని అన్నారు. పచ్చదనం పరిశుభ్రత మద్యపానం పై వీధి నాటకాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహావీర చక్ర గ్రహీత కల్నల్ సంతోష్ బాబు జయంతి వేడుకలు




**ధర్మ ఘంట ఫిబ్రవరి 13,సూర్యాపేట :** గాల్వాన్ లోయ వీరుడు, మహావీర చక్ర గ్రహీత కల్నల్ సంతోష్ బాబు జయంతి (ఫిబ్రవరి 13) వేడుకలను జిల్లా కేంద్రంలోని కాసర బాధ క్రాస్ రోడ్డులో గల అపూర్వ దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డి. మదినాచారి మాట్లాడుతూ అమరవీరుడి త్యాగాలను స్మరిస్తూ, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తూ విద్యార్థులకు ఆయన దేశభక్తిని ధైర్య సాహసాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సరిత పార్వతి గీత హేమలత తేజశ్రీ కాంతమ్మ సమత స్వరూప రజిత ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ 23 ఏళ్ల ప్రస్థానం.. అత్యాధునిక సాంకేతికతతో ప్రత్యేక గుర్తింపు




టీ హబ్ లో పూర్వ సీపీలకు సన్మానం

**ధర్మఘంట. ఫిబ్రవరి 13. హైదరాబాద్..** సైబరాబాద్ పోలీస్ సేవల 23 ఏళ్లుడ ఆధునిక పోలీసింగ్‌కు ప్రతీకగా ఎదిగిన కమిషనరేట్ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం టీ-హబ్‌లో ప్రత్యేక స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీజీపీ శివధర్ రెడ్డి హాజరుకాగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్‌తో పాటు మాజీ కమిషనర్లు, సీనియర్ రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. మాజీ డీజీపీ డా. ఎం. మహేందర్ రెడ్డి, ఎస్. ప్రభాకర్ రెడ్డి, ద్వారకా తిరుమలరావు, స్పెషల్ హోం సెక్రటరీ సీవీ ఆనంద్, వి. నవీన్ చంద్ర, సందీప్ శాండిల్యా తదితరులు కమిషనరేట్ అభివృద్ధి ప్రయాణాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కమిషనర్లు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగర అవసరాలకు అనుగుణంగా సాంకేతిక ఆధారిత ఆధునిక పోలీసింగ్ అమలు చేయడం ద్వారా సైబరాబాద్ పోలీస్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. ప్రజలతో సాన్నిహిత్యం, పారదర్శకత, వేగవంతమైన సేవలే సమర్థ పోలీసింగ్‌కు బలమని పేర్కొన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ సైబరాబాద్‌లో సేవలందించిన అధికారులు కట్టుదిట్టమైన పనితీరు, సమర్థతతో కమిషనరేట్‌కు విశిష్ట స్థానం తీసుకువచ్చారని, అంతర్జాతీయ స్థాయిలో కూడా సైబరాబాద్ పోలీసింగ్‌కు గుర్తింపు లభించడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. మాజీ డీజీపీ డా. మహేందర్ రెడ్డి 2003 మెట్రోపాలిటన్ చట్టం కింద కమిషనరేట్ ఏర్పాటుతో ఆధునిక పోలీసింగ్‌కు బలమైన పునాది పడిందని గుర్తుచేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెందిన సైబరాబాద్ ప్రాంతంలో పరిశ్రమలతో సమన్వయం, సైబర్ భద్రత బలోపేతం, సాంకేతిక వినియోగం ద్వారా ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ చరిత్ర, ముఖ్య విజయాలు, ప్రాధాన్య కార్యక్రమాలను ప్రతిబింబించే ప్రత్యేక స్లైడ్ షోను ప్రదర్శించగా, అనంతరం అతిథులను సన్మానించారు. మొత్తంగా, రెండు దశాబ్దాలకు పైగా సాగిన ప్రయాణంలో సాంకేతికత, సమన్వయం, ప్రజా సేవలను ఆధారంగా చేసుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధునిక పోలీసింగ్‌కు ఒక ప్రమాణంగా నిలుస్తోందని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు.

## గెలిచిన అభ్యర్థులు బాధ్యతగా ఉండాలి

ప్రజల తీర్పును,ఎన్నికల ఫలితాలను ప్రతిఒక్కరూ గౌరవించాలి

విజయోత్సవ ర్యాలీలకు,బాణాసంచాకు అనుమతి లేదు

ఎన్నికల నిర్వహణలో పని చేసిన సిబ్బందికి అభినందనలు

సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



**ధర్మఘంట ఫిబ్రవరి 13 సూర్యాపేట:** మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు బాధ్యతగా ఉండాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16వ తేదీ మున్సిపాలిటీ చైర్మెన్ ఎన్నికైయ్యే వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉంటుందని, మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు చేయడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రజల తీర్పును ఎన్నికల ఫలితాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని కోరారు. వార్డులో,కాలనీలో ఎవరూ గొడవలు పెట్టుకోకూడదని,వ్యక్తులను ఉద్దేశిస్తూ కించపరిచేలా మాట్లాడకూడదని,తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా నందు ప్రచారం చేయకూడదని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలని,ద్విచక్ర వాహనాలపై వేగంగా తిరుగుతూ ప్రమాదాలకు గురికాకూడదన్నారు. గెలిచిన వారు బాధ్యతగా ఉండాలని,ఓడినవారు కృంగిపోకుండా ప్రజల అభిమానం పొంది మరో అవకాశం కోసం వేచిచూడాలన్నారు. అందరూ ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలన్నారు. మహా యజ్ఞంలా సాగిన మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణలో ప్రజల భద్రత, ఓటర్ల భద్రత పట్ల పనిచేసిన,బందోబస్తు నిర్వహించిన ప్రతి పోలీసు సిబ్బందికి ఎస్పి అభినందనలు తెలియజేశారు. పోలీసు అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పనిచేసి ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేశారని కొనియాడారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన వివిధ శాఖల సిబ్బందికి అభినందనలు తెలిపారు. అలాగే సహకరించిన ఓటర్లకు అభ్యర్థులకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మరింత పటిష్టంగా పనిచేసి ప్రజలకు పోలీస్ సేవలు అందిస్తామన్నారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కాలనీలు,వార్డుల్లో నిఘా ఉంచాలన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.


## మధిర నియోజకవర్గం నాకు రాజకీయ ప్రస్థానం మాత్రమే కాదు నా ప్రాణం.

డిప్యూటీ సీఎం. మల్లు భట్టి విక్రమార్క ,



**ధర్మఘంట. ఫిబ్రవరి 13. హైదరాబాద్.** మధిర ప్రజలు చూపించిన అపారమైన ప్రేమ, అచంచలమైన విశ్వాసం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ ఎన్నికల్లో 22 స్థానాల్లో 21 స్థానాల్లో అఖండ విజయాన్ని అందించింది. ఇది కేవలం విజయం కాదుడ మీ ఆశీర్వాదం, మీ ఆప్యాయతకు నిదర్శనం అన్నారు. ఈ విజయాన్ని మరింత బాధ్యతగా స్వీకరిస్తున్నాను.
నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి, ఈ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించిన మీ అందరి రుణం తీర్చుకోవడమే నా ఏకైక లక్ష్యం. మధిర కీర్తి ప్రతిష్టలను పెంపొందిస్తూ, మరో 50 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అద్భుతమైన పట్టణాన్ని నిర్మించే బాధ్యత నాది. ఇచ్చిన మాట ప్రకారం మధిరను దేశంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నాను. మధిర అభివృద్ధే నా ఆలోచన, నా విజన్. సుందరీకరణ, ఆధునిక మౌలిక వసతులు, సమగ్ర ప్రణాళికలతో పట్టణాన్ని ముందుకు తీసుకెళ్తాం. ప్రజా సంక్షేమమే మా ధ్యేయం. అభివృద్ధి పథంలో మధిర సరికొత్త చరిత్రను లిఖించబోతోంది అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్ గా విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన...



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. దుండేటి వీరారెడ్డి, పొట్టేటి జనార్దన్ రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట** ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన కౌన్సిలర్ అభ్యర్థులు కప్పల బంధం 1 వ వార్డు కౌన్సిలర్ జిల్లెల్ల స్వాతి గారు 94 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2 వ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిరవల్లి మాధవ్ 148 బోడి మల్లె 5 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి శీలం కోటేశ్వరి 235 ఓట్లు తొమ్మిదో వార్డ్ పడమర లోకవరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కళ్యాణపు కృష్ణవేణి 25 ఓట్లతో గెలుపొందారు. ఈ వార్డులు ఇన్చార్జిల్ గా వైరావ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ దుశీదేటి వీరారెడ్డి, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్టేటి జనార్దన్ రెడ్డి కుర్నవల్లి మాజీ ఎంపీటీసీ అన్యం కోటి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగేందర్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఇసనేపల్లి వెంకట్ ఈ నాలుగు వార్డ్ కౌన్సిలర్లునుగెలిపించినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్‌దే..

రెండేళ్ల పాలనపై ఇది స్పష్టమైన ప్రజాతీర్పు

రికార్డు స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు

విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.



**ధర్మఘంట. ఫిబ్రవరి 13. హైదరాబాద్.** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే ఘన విజయం. తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ఇందిరమ్మ ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు. పార్లమెంట్ ఎన్నికలు, కంటోన్మెంట్ మరియు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, పంచాయితీ ఎన్నికలు ప్రతి సందర్భంలోనూ కాంగ్రెస్ విజయం కొనసాగింది. గ్రామీణ ప్రాంతాలే కాదు, పట్టణ ప్రజలు కూడా ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తితో ఉన్నారని మున్సిపల్ ఫలితాలు రుజువు చేశాయి. ఈ ఎన్నికలు రెండేళ్ల ప్రభుత్వ పనితీరుకు రిఫరెండమ్ అని నేను వ్యక్తిగతంగా ముందుగానే ప్రకటించాను ఫలితాలు కూడా అదేవిధంగా ఉన్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ కనీస పోటీ కూడా ఇవ్వలేకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనం. కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రతిపక్షాల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వ పక్షాన నిలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరిచారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంపై అపార విశ్వాసం ఉంచి రికార్డు స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన తెలంగాణ ప్రజానీకానికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలోనూ ఇదే ప్రజాతీర్పు పునరావృతమవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# వైరా లో ప్రశాంతంగా మున్సిపాలిటీ ఎన్నికలు..





**ఉమ్మడి ఖమ్మం జిలా బ్యూరో ఫిబ్రవరి 13 ధర్మ ఘంట** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకోవడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. వైరా మున్సిపాలిటీలో 20 వార్డులకు అధికార కాంగ్రెస్ పార్టీ ఇండిపెండెంట్ తో కలిపి 13 కౌన్సిలర్ అభ్యర్థులు గెలుచుకున్నారు. బిఆర్ఎస్ సిపిఐ సిపిఎం కూటమి నుంచి ఏడుగురు కౌన్సిలర్ అభ్యర్థులు గెలుపొందారు. మున్సిపాలిటీలో 20 వార్డులకు రెండు రౌండ్లలో పది వార్డుల చొప్పున ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎన్నికల కౌంటింగ్ పూర్తయింది గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు సర్టిఫికెట్లు అందజేశారు. మున్సిపాలిటీలోని 15వ వార్డులో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై టిఆర్ఎస్ సిపిఎం కూటమి సిపిఐ అభ్యర్థి 13 ఓట్లతో గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మరల రీకౌంటింగ్ జరపాలని రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయడంతో మరల రీకౌంటింగ్ జరిపించారు. రీకౌంటింగ్లో 18 ఓట్లు మెజార్టీ రావడంతో సిపిఐ అభ్యర్థి గెలపొంది నట్లుగా ప్రకటించారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఏసిపి సారంగపాణి సిఐ వెంకట ప్రసాద్, ఎస్సైలు పుష్పాల రామారావు, ఎన్ వెంకటకృష్ణ, సూరజ్, పవన్ కుమార్, చర్యలు తీసుకున్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ రిటర్నింగ్ అధికారి గురులింగం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ఆర్డిఓ పాల్గొన్నారు.

# ఇది ప్రజా విజయం: మంత్రి పొన్నం



**హుస్నాబాద్ :** మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి ప్రజలిచ్చిన ఆశీర్వాదంఅఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసుకోవడం పట్ల రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం రాజకీయ పార్టీదే కాకుండా, ఇది ప్రజల విజయం, తెలంగాణ ప్రభుత్వ పథకాల విజయం అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజా పాలనకు అఖండ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించారని మంత్రి అన్నారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలు ఈ విజయానికి ప్రధాన కారణాలని వివరించారు.కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఫలితమే ఈ ఘన విజయం సాధ్యమైందని అన్నారు.పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వం అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే ధోరణి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వల్లే పట్టణ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు. పురప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, వచ్చే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం అందించే దిశగా కట్టుబడి పనిచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా దూసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

# సిద్దిపేట అభివృద్ధిపై కాంగ్రెస్ పగబట్టింది


## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట :** మహా నగరాల్లో లేని వసతులను ఇక్కడ ఏర్పాటు చేసుకున్నాంసిద్దిపేట జిల్లా కావాలని దరఖాస్తులు ఇచ్చిన చేతులతోనే జిల్లా ఏర్పాటు చేసుకున్నాం సిద్దిపేట అభివృద్ధి పై కాంగ్రెస్ బీజేపీ నాయకులు ఓర్వలేకుండా మాట్లాడుతున్నారు. 50 ఏళ్ల ముందు చూపుతోనే తాగునీటి కోసం రింగ్ మేన్ నిర్మించుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రైల్వే పనులన్నీ ఆపేసింది త్వరలోనే సిద్దిపేట నుంచి ఉత్తర భారతదేశానికి ప్రయాణ సౌకర్యం కల్పిస్తా సిద్దిపేట కు రింగ్ రోడ్డు వాటర్ రింగ్ మెయిన్..పవర్ రింగ్ మెయిన్ ఏర్పాటు చేసుకున్నము. నాలుగు దిక్కుల నాలుగు పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేశా విద్యాలయాలు రిజర్వాయర్లు ఆలయాలకు ఖిల్లాగా మారిన సిద్దిపేట దేశంలో రాష్ట్రంలో సిద్దిపేటకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందిగత పదేళ్లలో సిద్దిపేటలో జరిగిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ ఓర్వడం లేదుసిద్దిపేటకు మంజూరు చేసిన నిధులన్నీ రేవంత్ రెడ్డి తిరిగి తీసుకెళ్లాడు వెనక్కి వెళ్ళిన నిధులన్నీ మాకు సమయం వచ్చినప్పుడు మళ్ళీ ఇక్కడికే తీసుకొస్తా నని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట ప్రజలకు సేవ చేసేందుకు ఆ దేవుడు నన్ను ఆశీర్వదించాడు.అన్నింట నంబర్ వన్ నిలుస్తున్న సిద్దిపేట సిద్దిపేట నియోజకవర్గంలో ఏ చెట్టు, పుట్ట, గుడి, బడి, యూజుడీ, తాగునీరు, సాగునీరును అడిగితే హరీశ్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధి చెపుతాయ్.ఇది నా గొప్పతనం కాదు సిద్దిపేట ప్రజల మీద ఉన్న ప్రేమ, నాపై పెట్టుకున్న నమ్మకం.సహాయం కోసం నా దగ్గరికి వస్తే కాదనకుండా చేస్తున్నాను.రాజకీయంగా లబ్ధి పొందేందుకు ఇక్కడికి వస్తే నాయకులను నమ్మి ప్రజలు మోసపోవద్దు. బిజెపి నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలుమాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటున్నదని, బిఆర్ఎస్ హయాంలో మంజూరైన నిధులను వెనక్కి తీసుకెళ్లి అభివృద్ధి జరగకుండా పగబట్టిందని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. సిద్దిపేట పట్టణంలోని రెడ్డి సంక్షేమ భవన్ లో బిజెపి నుంచి పలువురు యువకులు మాజీమంత్రి హరీశ్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ. సిద్దిపేట అభివృద్ధిలో తాము భాగస్వాములం అవుతామంటూ బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకు మంత్రులు, ఎంపీలు సిద్దిపేట అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ ను విమర్శించారన్నారు. ఉద్యమంలో, ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ ను ఇక్కడే ప్రారంభించుకున్నామని, ఆ తరువాత ఉద్యమాన్ని మలుపు తిప్పిన చరిత్ర ఉందని, అందుకే సిద్దిపేట కు ఒక ప్రత్యేకత ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలంటూ ఏ పండుగ ఉన్నా ఒక్క రోజు కూడా నిరాహార దీక్ష ఆగకుండా ఏకధాటిగా 1530 రోజులు దీక్ష శిబిరాన్ని నిర్వహించామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే దీక్ష శిబిరాన్ని తీసేశామని చెప్పారు. దీక్ష శిబిరం నిర్వహించినన్ని రోజులు ఎంతోమంది మేధావులు శిబిరాన్ని సందర్శించారని గుర్తు చేశారు. గతంలో ఎక్కడ చూసినా సిద్దిపేట పట్టణం చెత్త చెత్తగా కనిపించేదని, సిద్దిపేట పట్టణ ప్రజల సహకారంతో మహా నగరాల్లో లేని యూజీడితో పాటు, పట్టణానికి నలుదిక్కుల పచ్చదనంతో స్వాగతం పలికేలా ఎంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. సిద్దిపేట గౌరవం ప్రతిష్ట పెంచినట్లు చెప్పారు. సిద్దిపేట అభివృద్ధిని చూసేందుకు ఇతర రాష్ట్రాలు జిల్లాల నుంచి నాయకులు అధికారులు వచ్చి అభివృద్ధి పాఠాలు నేర్చుకుంటున్నారని తెలిపారు. ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులు చదువు నిమిత్తం తన వద్దకు వస్తె వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటలో ఉన్న 100 దేవాలయాలకు పైగా సహకారం అందించానని, ఏ చెట్టు, పుట్ట, గుడి, బడి, యూజిడి, తాగునీరు సాగనీరును అడిగితే హరీశ్ రావు సహాయం చేసింది తెలుస్తుందన్నారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకు ఇక్కడికి వచ్చే నాయకులను నమ్మి ప్రజలు మోసపోవద్దని, వారి అవసరలు తీరిపోయాక మిమ్మల్ని ఎవరూ పట్టించుకోరని చెప్పారు. సిద్దిపేటలో ప్రజలకు కాంగ్రెస్ బిజెపి నాయకులు ఇచ్చిన హామీలపై త్వరలోనే వీడియోలను విడుదల చేస్తానని తెలిపారు. సిద్దిపేట ప్రజలకు పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సిద్దిపేటను అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుందామని స్పష్టం చేశారు.

# వడ్డేపల్లిలో కవిత పార్టీ గెలుపు

# కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు షాక్..



**హైదరాబాద్ :** మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ రాజకీయాల్లో బోణి కొట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆమె మద్దతుదారులు సత్తా చాటారు. భారీ విజయం సాధించటమే కాకుండా ఏకంగా ఓ మున్సిపాలిటీని కైవసం చేసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత మద్దతుదారులు దక్కించుకున్నారు. ఇక్కడ మొత్తం 10 వార్డులు ఉండగా.. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసిన కవిత మద్దతుదారులు ఏకంగా 8 వార్డులను కైవసం చేసుకున్నారు. మిగిలిని రెండు స్థానాల్లో అధికార కాంగ్రెస్ 1, బీఆర్ఎస్ 1 వార్డు గెలుచుకున్నారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఓచోట ఆసక్తికరమైన ఫలితం వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తుండగా.. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీ రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సొంతం చేసుకుంది.ఇతర చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగుతుంటే, వడ్డేపల్లిలో మాత్రం ఫలితం విభిన్నంగా వచ్చింది. ఇక్కడి ఓటర్లు అందరి అంచనాలను తలకిందులు చేస్తూ వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి విజయాన్ని అందించారు. మొత్తం 10 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు ఏకంగా 8 స్థానాల్లో విజయం సాధించి తమ సత్తా చాటారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం ఒక్కో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పార్టీల హవా కొనసాగుతున్న తరుణంలో, ఒక చిన్న పార్టీ ఈ స్థాయిలో మెజారిటీ సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఈ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులకు మద్దతు తెలిపారు. దాంతో ఇక్కడ ఫలితాల్లో సీన్ రివర్స్ అయింది. అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే ఎజెండాగా బరిలోకి దిగిన ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రధాన పార్టీలను కాదని, స్థానికంగా అందుబాటులో ఉండే నేతలకే ఓటర్లు పట్టం కట్టారు. ఈ విజయంతో వడ్డేపల్లిలో ఫార్వర్డ్ బ్లాక్ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహిస్తు న్నాయి. ఈ ఫలితం రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలకు ఒక విభిన్నమైన సందేశాన్ని పంపినట్లయ్యింది.ప్రస్తుతానికి కాంగ్రె స్ పార్టీ హవా కొనసాగుతోంది. నేరేడుచర్ల, హాలియా, నందికొండ, హుజూర్‌నగర్, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, మంథని, చొప్పదండి, సుల్తానాబాద్, మరిపెడ, డోర్నకల్, అశ్వారావుపేట, కొడంగల్, నారాయణ ఖేడ్, స్టేషన్ ఘన్‌పూర్ లలో కాంగ్రెస్ విజయం సాధించింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ గడ్డపోతారం, ఇంద్రేశం, అయిజ, తొర్రూర్‌లలో గెలుపొందింది. గద్వాల జోగులాంబ జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఫార్వర్డ్ బ్లాక్ నెగ్గింది. భైంసా మున్సిపాలిటీలో ఎంఐఎం విజయం సాధించింది.

## కాచిగూడలో వాలెంటైన్ డే కార్డుల దహనం

### - భజరంగ్ సేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని కాచిగూడ చౌరస్తాలో తెలంగాణ భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ ఆధ్వర్యంలో వాలెంటైన్ డే కార్డులను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. పాశ్చాత్య సంస్కృతిని ప్రోత్సహించే వాలెంటైన్ డే వేడుకలను వ్యతిరేకిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, "వాలెంటైన్ డే మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పూర్తిగా విరుద్ధం. ఇటువంటి పాశ్చాత్య ప్రభావాలు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయి. ఇప్పటికే యువతలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్నది. గత కొన్ని రోజులుగా పట్టుబడుతున్న మత్తు పదార్థాల కేసులు ఇందుకు నిదర్శనం. ఇలాంటి వేడుకలు యువతలో అనవసర ఆలోచనలు, చెడు అలవాట్లకు దారితీస్తున్నాయి" అని విమర్శించారు. యువత పాశ్చాత్య సంస్కృతిని అనుసరించకుండా, మన సంప్రదాయ పండుగలను ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మహాశివరాత్రి, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వంటి జాతీయ, ఆధ్యాత్మిక వేడుకలను ఉత్సాహంగా నిర్వహించి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి యువకుడిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ సేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేస్తూ వాలెంటైన్ డే వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## శ్రీకృష్ణదేవరాయల జయంతిని

## రాష్ట్ర పండుగ నిర్వహించండి

### ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి :** విజయనగర సామ్రాజ్యాన్ని అత్యున్నత స్థితికి తీసుకెళ్లిన గొప్ప పరిపాలకుల్లో శ్రీకృష్ణదేవరాయలు అగ్రగణ్యుడు . ఈయన కాలమంతా సాహిత్య ,కళ సాంస్కృతిక స్వర్ణ యుగంగా సాగిందనీ మనం చెప్పుకోవచ్చు. తెలుగు సాహిత్యానికి గొప్ప పోషణ అందించినందుకు ఆయనను ఆంధ్రభోజుడుగా పేరుపొందారు. అలాంటి సమర్థవంతమైన పరిపాలన ,ప్రజా సంక్షేమం ,వ్యవసాయ అభివృద్ధి, నీటిపారుదల సౌకర్యాలు కల్పించిన మహోన్నతమైన రాజు శ్రీకృష్ణదేవరాయలు అని ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహించాలని విజయవాడ అమరావతిలో నిర్వహించిన శాసన సభ సమావేశాల సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరారు.

## మజ్లీస్ పార్టీ సహాయం వల్లే

## కాంగ్రెస్‌కు సీట్లు వచ్చాయి

**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఆశించిందే. తక్కువ ఓట్ల తో కొన్ని చోట్ల ఓడిపోయాం. మజ్లీస్ పార్టీ సహాయం వల్లే కాంగ్రెస్ కు సీట్లు వచ్చాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అన్నారు. బీజేపీ ని ఓడించాలని కాంగ్రెస్ , ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసి ప్లాన్ చేశారు. బీజేపీ గెలిచే చోట్ల ఓట్లను విడగొట్టారు. సీట్లు తగ్గినా ఓట్ షేర్ పెరిగింది. గతంలో 13 శాతం ఉంటే 26 శాతానికి ఓట్ షేర్ పెరిగింది. గతం కంటే మజ్లీస్ కు ఎక్కువ సీట్లు వచ్చాయని అన్నారు. బీజేపీ ప్రాతినిధ్యం లేని చోట్ల గెలిచాం.నల్గొండ లో ఎక్కువ సీట్లు గెలుస్తామని అనుకున్నాం. నల్గొండ ఎక్కువ సీట్లు రాకపోవడానికి కారణం అధికార పార్టీ దౌర్జన్యం. మున్సిపల్ కార్పొరేషన్ లో నిజామాబాద్ , కరీంనగర్ కైవసం చేసుకుంటామని అన్నారు. 320 పైగా మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థానాలను గెలుచుకుంటాం . నారాయణ పేట, ఆదిలాబాద్ మున్సిపాలిటీలను బీజేపీ సొంతం చేసుకుంటాం. గతంలో కేవలం 2 వార్డుల మాత్రమే ఉండేవని అయన అన్నారు.

## సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో

## ట్రెస్మా ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌ను

## ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** మారుతున్న కాలానుగుణంగా చిన్న వయస్సు లోనే అనారోగ్యం కు గురవుతున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట క్రికెట్ స్టేడియం లో ట్రెస్మా ప్రయివేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ను ప్రారంభించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ. మంచి ఆరోగ్యమే నెటి మన విజయమని అభివృద్ధి అని అన్నారు. చిన్న వయస్సు లోనే అనారోగ్యం గురవుతున్నామని,మనది మనకు తెలియని పరిస్థితి లో మనం ఉన్నామని చెప్పారు.. అలాంటి ఈ కాలం లో శారీరక, మానసిక ప్రశాంతత అవసరమని, అందుకు క్రీడలను అలవాటు చేసుకోవాలన్నారు.మన చదువు తోనే నాలడ్జ్ ను పెంపొందించుకోవాలన్నారు చదువు కావాలిఫికేషన్ కొరకు కాదు..నాలెడ్జ కొరకు చదువు కోవాలన్నారు.ఆన్ లైన్ గేమ్స్ కు, ఏఐ లాంటి యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్న తనం నుండే వ్యాయామం క్రీడలు దినచర్య గా మార్చుకోవాలని అప్పుడే ఆరోగ్యం గా ఉంటామని చెప్పారు.ట్రెస్మా ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేయడం విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి కీ నిదర్శనమని. ఉపాధ్యాయులు క్రీడలు ఆడుతూ విద్యార్థుల్లో చదువు తో పాటు ఆటలు పై ద్రుష్టి పెట్టడం మంచి పరిణామమని చెప్పారు.

## వివేక్‌కి షాక్...

**హైదరాబాద్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు మంత్రి వివేక్ వెంకటస్వామికి ఊహించని షాక్ ఇచ్చాయి. ఆయన సొంత నియోజకవర్గ పరిధిలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. ఆ స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు ముందస్తు పొత్తుతో ఎన్నికలకు వెళ్లటం కలిసి వచ్చింది. క్యాతనపల్లిలో మె?త్తం 22 వార్డులు ఉండగా.. ఈ రెండు పార్టీలు 14 వార్డులు కైవసం చేసుకున్నాయి. దీంతో వారికి మున్సిపల్ పీఠం దక్కించుకోవడం ఈజీ అయింది. బీఆర్ఎస్ 10 వార్డులు, కాంగ్రెస్ 7 వార్డులు, సీపీఐ 4 వార్డులు, ఇండిపెండెంట్ ఒక వార్డులో విజయం సాధించారుఇక మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సత్తా చాటారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేసింది. ధర్మపురి మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులు ఉండగా.. 15కు 15 కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. పెద్దపల్లి జిల్లాలోని మొత్తం 3 మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథనిలోని 13 వార్డుల్లో కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, ఇతరులు 1 స్థానాల్లో గెలుపొందారు. పెద్దపల్లిలో 36 వార్డులు ఉండగా.. కాంగ్రెస్ 27, బీఆర్ఎస్ 1, బీజేపీ 1, ఇతరులు 7 స్థానాల్లో గెలిచారు.ఇక జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దక్కలేదు. రాయికల్‌లో మొత్తం 12 వార్డుల్లో 5 వార్డులను బీజేపీ గెలుచుకుంది. చెరో మూడు వార్డులు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుచుకున్నారు. ఇదిలా ఉండగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గంలోని.. సిరిసిల్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ భారీ విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీకి షాకిస్తూ.. బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. సిరిసిల్లలో మొత్తం 39 వార్డులకు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 27 స్థానాలను కైవసం చేసుకుంది. మ్యాజిక్ ఫిగర్ 20 కాగా.. భారీ మెజారిటీతో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్ 6 స్థానాలకు పరిమితం కాగా.. బీజేపీ 5 స్థానాలు, ఒక చోట స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు.

## చండూరు, హాలియా మున్సిపాలిటీలు

## కైవసం చేసుకున్న కాంగ్రెస్

**నల్గొండ :** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో నల్లగొండ జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీ తన పట్టును నిరూపించుకుంది. శుక్రవారం వెలువడుతున్న ఫలితాల్లో నల్గొండ జిల్లాల్లో హస్తం పార్టీ దూసుకెళ్తోంది. జిల్లాలోని మూడు కీలకమైన మున్సిపాలిటీలు నందికొండ, హాలియా, చండూరులను కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది. జిల్లావ్యాప్తంగా ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, స్పష్టమైన మెజారిటీ సాధించిన ఈ మూడు పురపాలికల్లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. నేటి ఓట్ల లెక్కింపులో సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం ఫలితం మొదట వెలువడింది. ఈ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ విజయం సాధించింది.నల్గొండ జిల్లాలోని నందికొండ మున్సిపాలిటీలో విజయంతో కాంగ్రెస్ పార్టీ బోణీ కొట్టింది. అనంతరం హాలియా, చండూరు మున్సిపాలిటీల్లోనూ హస్తం పార్టీ మెజార్టీ వార్డుల్లో నెగ్గి విజయం సాధించింది. నందికొండ మున్సిపాలిటీలో 12 వార్డులకుగానూ 11 వార్డుల్లో కాంగ్రెస్, ఒక వార్డులో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇక్కడ కాంగ్రెస్ ఏకపక్ష విజయాన్ని అందుకోవడంతో హస్తం శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. హాలియా, చండూరు మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపొందింది. హాలియాలో 10 వార్డుల్లో కాంగ్రెస్, 2 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు నెగ్గారు. చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ 7 వార్డులు నెగ్గగా, 3 వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపొందిందితెలంగాణ వ్యాప్తంగా జరిగి 116 మున్సిపాలిటీలు, 7 నగర పాలక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. పలు జిల్లాల్లో అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హోరాహోరీ పోరు నడుస్తోంది. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ దూసుకెళ్తోంది. ఈ జిల్లాల్లో పలు మున్సిపాలిటీల్లో ప్రతిపక్షపార్టీ బీఆర్ఎస్ కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోతోంది

## మలక్ పేటలలో ట్రాఫిక్ సేఫ్టీ

## అవగాహనా కార్యక్రమం

**హైదరాబాద్ :** నేషనల్ రోడ్డు సేఫ్టీ ? ట్రాఫిక్ పోలీసుల అవగాహనా కార్యక్రమంలో భాగంగా నేషనల్ రోడ్డు సేఫ్టీ సందర్భంగా మలక్ పేట్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, అలాగే మనిషి విలువైన జీవితం గురించి ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ సిగ్నల్స్ను కచ్చితంగా పాటించాలి. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదు. సీట్బెల్ట్ ధరించడం తప్పనిసరి. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం. ఓవర్ స్పీడ్, సెల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు దారి తీస్తాయని అన్నారు.

ట్రాఫిక్ నియమాలు మన భద్రత కోసమే రూపొందించబడ్డాయి. ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి కారణమవుతుంది. కుటుంబ సభ్యులు మన కోసం ఎదురుచూస్తుంటారు ? కాబట్టి సురక్షితంగా ఇంటికి చేరుకోవడం మన బాధ్యత. డబ్బు, వస్తువులు తిరిగి సంపాదించవచ్చు. కానీ ఒకసారి కోల్పోయిన ప్రాణం తిరిగి రాదు. ప్రతి వాహనదారుడు తన ప్రాణాన్ని, ఇతరుల ప్రాణాలను గౌరవించాలి. ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు పాంప్లెట్లు పంపిణీ చేసి, రూల్స్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో మలక్ పేట్, సైదాబాద్ ఏసీపీ, ఇన్స్ పెక్టర్స్, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మఘంట

# బిజినెస్

## మరో హెల్త్ బ్రాండ్ కొనుగోలు చేసిన రిలయన్స్




రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ వ్యాపార విస్తరణలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఇటీవల ఆస్ట్రేలియాకు చెందిన గుడ్ నెస్ గ్రూపులో మెజారిటీ వాటాను దక్కించుకున్న రిలయన్స్, తాజాగా తమిళనాడుకు చెందిన సదరన్ హెల్త్ ఫుడ్స్ ను రూ.156.42 కోట్లకు కొనుగోలు చేసింది. దీంతో మిల్లెట్ ఆధారిత ఆహార ఉత్పత్తుల రంగంలోకి రిలయన్స్ ప్రవేశించింది. మన్నా బ్రాండ్ పేరుతో ఈ సంస్థ రెండు దశాబ్దాలుగా ఆరోగ్య ఆహార ఉత్పత్తులను అందిస్తోంది. ఈ కొనుగోలుతో రిలయన్స్ తన వ్యాపార పోర్ట్ ఫోలియోను మరింత విస్తరిస్తోంది. ఈ సంస్థకు చెందిన మన్నా బ్రాండ్ పేరుతో మొత్తం పాతిక కంటే ఎక్కువ ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను అందిస్తోంది. చిన్నారుల నుంచి అన్ని వయసుల వారికి అందుబాటులో ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఆరోగ్యం మీద ఎక్కువ శ్రద్ధ చూపుతున్న ప్రజల తీరుకు అనుగుణంగా ఈ సంస్థ కొనుగోలు ఉన్నట్లుగా చెబుతున్నారు. ప్రస్తుతం తమిళనాడు.. దక్షిణాది రాష్ట్రాల్లో బలంగా ఉన్న మన్నా బ్రాండ్ రానున్న రోజుల్లో దేశ వ్యాప్తంగా పాపులర్ చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతారు. ఇక్కడో ఆసక్తికర అంశాన్ని చెప్పి ముగించాలి. గడిచిన ఐదేళ్ల కాలంలో పాతిక కంటే ఎక్కువ సంస్థల్ని రిలయన్స్ ను కొనుగోలు చేసింది. ఇందుకోసం రూ.లక్ష కోట్లను వినియోగించింది.

## తగ్గిన క్రెడిట్ కార్డ్ చెల్లింపులు




పండగ సీజన్ ముగియడంతో క్రెడిట్ కార్డు ద్వారా చేస్తున్న ఖర్చులు తగ్గుముఖం పట్టాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) తాజా గణాంకాల ప్రకారం, గతేడాది డిసెంబర్‌లో క్రెడిట్ కార్డు ఖర్చులు అంతకుముందు ఏడాదితో పోలిస్తే 8.9 శాతం తగ్గింది. విలువ పరంగా క్రెడిట్ కార్డు ఖర్చులు రూ. 2.05 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే, నెలవారీ ప్రాతిపదికన నవంబర్‌లో కంటే వీటి ఖర్చులు 8.4 శాతం పెరిగాయి. ఖర్చులు ఎక్కువగానే ఉన్నప్పటికీ, క్రెడిట్ కార్డుల వాడకం తక్కువగా ఉందని ఆర్‌బీఐ డేటా సూచిస్తోంది. నెలవారీగా పెరిగేందుకు ఈ-కామర్స్ కార్యకలాపాలు, అధిక ప్రయాణ గిరాకీ దోహదపడ్డాయి. డిసెంబర్ నెలలో ఒక్కో క్రెడిట్ కార్డు నెలవారీ సగటు ఖర్చు 8 శాతం పెరిగి రూ. 17,712కి పెరిగింది. ఇక, క్రెడిట్ కార్డుల విస్తరణ స్థిరంగా కొనసాగుతోంది. డిసెంబర్ నాటికి క్రెడిట్ కార్డుల సంఖ్య 11.6 కోట్లకు పెరిగింది. అంతకుముందు ఏడాది ఇదే నెలలో 10.8 కోట్లు ఉన్నాయి. మొత్తం క్రెడిట్ కార్డ్ ఖర్చుల్లో ప్రైవేట్ రంగ బ్యాంకులు 72.5 శాతం వాటాను కలిగి ఉన్నాయి. అయితే, అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ వాటా 3.75 శాతం తగ్గింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రం ఖర్చుల వాటాను 17.7 శాతం నుంచి 22.2 శాతానికి పెంచుకున్నాయి.

## రూ.100, రూ.500 నోట్లు మారబోతున్నాయా..

# ఆర్బీఐ చేయబోతున్న మార్పులేంటి

దేశంలో ప్రస్తుతం ఎక్కువగా వినియోగిస్తున్న కరెన్సీ రూ.100, రూ.500. అయితే, ఈ నోట్లు త్వరలో మారబోతున్నట్లు తెలుస్తోంది. ప్రతి ఏడాది కరెన్సీ నోట్ల విషయంలో కీలక మార్పులు తీసుకునే ఆర్బీఐ రూ.100, రూ.500 నోట్లలో మార్పులు తీసుకురానుంది. అలాగని పాత నోట్లను ఆర్బీఐ రద్దు చేయడం లేదు. కాబట్టి, వినియోగదారులు కంగారు పడాల్సిన అవసరం లేదు. మార్కెట్లో చెలామణిలో ఉన్న నోట్ల విషయంలో సెక్యూరిటీ, ఎక్కువ కాలం మన్నిక వంటి అంశాల్లో ఆర్బీఐ సమీక్ష చేస్తుందనే సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా రూ.100, రూ.500 నోట్లలో మార్పులు చేయాలని నిర్ణయం తీసుకుంది. చాలా కాలంగా ఈ నోట్లు చెలామణిలో ఉండటంతో కొన్ని చిరిగిపోవడం, రంగు పాలిపోవడం, ప్రింటెడ్ ఫీచర్లు సరిగ్గా కనిపించకపోవడం, సెక్యూరిటీ ఫీచర్లను గుర్తించలేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. అలాగే నకిలీ నోట్లు కూడా చెలామణిలో ఉన్నాయి. దీంతో కొత్తగా మరింత సెక్యూరిటీ కలిగిన నోట్లను తీసుకురానున్నారు. రూ.100 నోట్లకు సంబంధించి రీ డిజైన్ అంటూ లేదు కానీ, పాత నోట్లలోనే కొన్ని కొత్త మార్పులు చేస్తారు. ప్రింట్‌లో నాణ్యత, ఇంకు ఎక్కువ కాలం ఉండటం, వాటర్ మార్క్, సెక్యూరిటీ థ్రెడ్‌ను మరింత నాణ్యతగా తీర్చిదిద్దుతున్నారు. దీనివల్ల ఆ నోట్లను ఒరిజినలా కాదా అని సులభంగా గుర్తించవచ్చు. ఎక్కువ కాలం మన్నేలా, మడత పెట్టినా త్వరగా పాడవకుండా ఉండేలా ఈ నోట్లు ఉంటాయి. ముఖ్యంగా నోట్ల లైఫ్ టైం పెరిగేలా చేస్తున్నారు. దీనివల్ల



తరచూ కొత్త నోట్లు ముద్రించాల్సిన ఖర్చు తగ్గుతుంది. కొత్త నోట్లు పాత డిజైన్‌లోనే ఉన్నా.. ప్రతి డీటెయిలింగ్ సులభంగా, స్పష్టంగా గుర్తించేలా ఉంటుంది. రూ.500 నోట్లకు సంబంధించి డిజైన్‌లో స్వల్ప మార్పులున్నాయి. నోట్ల కలర్ మరింత స్పష్టంగా, మైక్రో డీటైల్స్‌తో రానున్నాయి. కొత్త నోట్లతో ఏటీఎంలలో కూడా ఎలాంటి సమస్యలు రావని ఆర్బీఐ చెబుతోంది. పాత నోట్లతోపాటు, కొత్త నోట్లను కూడా ఏటీఎంలలో యాక్సెప్ట్ చేస్తారని తెలిపింది. ప్రజలు కొత్త నోట్లతోపాటు పాతవాటిని కూడా నిరభ్యంతరంగా వాడుకోవచ్చు. కొత్త నోట్లలో ప్రధానంగా సెక్యూరిటీ పరమైన మార్పులే కనిపిస్తాయి.

# ఉచితంగా రూ.1000 ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్!

జాతీయ రహదారులపై ప్రయాణించే.. ప్రయాణికులకు మరింత సౌకర్యం & పరిశుభ్రత కల్పించాలనే లక్ష్యంతో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) ఓ కొత్త కార్యక్రమం ప్రారంభించింది. దీని ద్వారా రూ. 1000 విలువైన ఫాస్ట్‌ట్యాగ్ రీచార్జ్ ఉచితంగా పొందవచ్చని ప్రకటించింది. దీనికి సంబంధించిన ఒక ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎన్‌హెచ్‌ఏఐ 'క్లీన్ టాయిలెట్ పిక్చర్ ఛాలెంజ్' పేరుతో ప్రారంభించిన ఈ కార్యక్రమం 2026 జూన్ 30 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం ఏమిటంటే.. జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాలలోని మరుగుదొడ్ల పరిశుభ్రతను మెరుగుపరచడం.
జాతీయ రహదారులపై ప్రయాణించే వారిలో చాలామంది.. టోల్ ప్లాజాలలో ఉన్న మరుగుదొడ్లను ఉపయోగిస్తున్నారు. అయితే కొన్ని చోట్ల పరిశుభ్రత లోపించడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఎన్‌హెచ్‌ఏఐ ప్రజల సహకారం కోరుతోంది. కాబట్టి ఎవరైనా.. టోల్ ప్లాజాలలో మరుగుదొడ్డి అపరిశుభ్రంగా ఉందని గమనిస్తే.. ఫోటో తీసి రాజ్‌మార్గయాత్ర యాప్ లేటెస్ట్ వెర్షన్ ద్వారా జియో-ట్యాగ్




చేసిన ఫోటోలను పేరు, ప్రదేశం, వెహికల్ రిజిస్ట్రేషన్ నంబర్ & మొబైల్ నంబర్‌తో సహా వివరాలతో అప్‌లోడ్ చేయాలి. సంబంధిత అధికారులు ఫోటోలను పరిశీలించి.. సమాచారం నిజమని ధ్రువీకరిస్తే, ఫోటోలను షేర్ చేసిన వారి వెహికల్ నెంబర్‌కు రూ. 1000 విలువైన ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్ బహుమతిగా లభిస్తుంది. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని.. రహదారులపై పరిశుభ్రతను మెరుగుపరచడానికి సహకరిస్తారని ఎన్‌హెచ్‌ఏఐ భావిస్తోంది.

# స్పోర్ట్స్

## టీ20 వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాకు షాక్..

# జింబాబ్వే సంచలన విజయం

**కొలంబో:** టీ20 వలర్డ్‌కప్‌లో సంచలన నమోదు అయ్యింది. కొలంబోలో ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై 23 రన్స్ తేడాతో జింబాంబే విక్టరీ కొట్టింది. జింబాబ్వే క్రికెటర్లు అద్భుతమైన ఆటను ప్రదర్శించారు. తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 169 రన్స్ చేసింది. జింబాబ్వే ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ అత్యధికంగా 64 రన్స్ స్కోరు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో ఏడు ఫోర్లు ఉన్నాయి. జింబాబ్వే బ్యాటర్లలో మరుమని 35, ర్యాన్ బర్ల్ 35, సికందర్ రాజా 25 రన్స్ స్కోరు చేశారు. జింబాబ్వే 15 ఓవర్లలో వికెట్ నష్టానికి 125 రన్స్ చేసి భారీ స్కోరు దిశగా అడుగులు వేసింది. కానీ ఆసీస్ బౌలర్లు రాణించడంతో చివరి అయిదు ఓవర్లలో జింబాబ్వేకు 44 రన్స్ మాత్రమే వచ్చాయి. జింబాబ్వే విసిరిన టార్గెట్‌ను అందుకునే క్రమంలో ఆస్ట్రేలియా చేతులెత్తేసింది. అనూహ్య రీతిలో ఓటమిని ఎదుర్కొన్నది. 19.3 ఓవర్లలో 146 రన్స్ చేసి ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మాట్ రెన్‌షా 65, మ్యాక్స్‌వెల్ 31 రన్స్ చేశారు. జింబాబ్వే బౌలర్లలో ముజర్‌బానీ 4, బ్రాడ్ ఇవాన్స్ 3 వికెట్లు తీసుకున్నారు. చేజింగ్‌లో కేవలం 29 రన్స్‌కే నాలుగు వికెట్లు కోల్పోయింది ఆస్ట్రేలియా.ఆ తర్వాత అయిదో వికెట్‌కు మ్యాక్స్‌వెల్, రెన్‌షా 77 రన్స్ జోడించారు. కానీ ఆసీస్ మేటి




బ్యాటర్లు జట్టుకు విజయాన్ని అందించలేకపోయారు. 4 ఓవర్లలో 17 రన్స్ ఇచ్చి 4 వికెట్లు తీసుకున్న ముజరబానీ .. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. టీ20 క్రికెట్‌లో అతను వంద వికెట్ల తీసుకున్న బౌలర్‌గా నిలిచాడు.

## పాక్‌తో మ్యాచ్‌లో అభిషేక్ ఆడే అవకాశం ఉంది : వరుణ్ చక్రవర్తి

**న్యూఢిల్లీ:** టీ20 వరల్డ్‌కప్‌లో ఆదివారం పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఆడే అవకాశాలు ఉన్నట్లు భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తెలిపాడు. కడుపు ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న అభిషేక్.. గురువారం నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ఆడని విషయం తెలిసిందే. అయితే అభిషేక్ శర్మ ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉన్నట్లు వరుణ్ చెప్పాడు. ఆరోగ్యం క్షీణించడం వల్ల రెండు రోజుల పాటు అభిషేక్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నాడు. అభిషేక్‌తో మాట్లాడానని, అతను బాగానే ఉన్నాడని, ఇవాళ కొంత ప్రాక్టీస్ చేశాడని, సిద్ధం అవుతున్నట్లు అతను చెప్పాడని వరుణ్ చక్రవర్తి పేర్కొన్నాడు.
నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి రెండు ఓవర్లు వేసి 7 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసుకున్నాడు. ఆ మ్యాచ్ టాస్ వేసిన సమయంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు అభిషేక్ శర్మ మిస్సయ్యే అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్న విషయం తెలిసిందే. అభిషేక్ శర్మ గైర్హాజరీలో నమీబియాతో మ్యాచ్‌లో సంజూ శాంసన్ ఓపెనింగ్ బాధ్యతలు చేపట్టాడు. వరల్డ్‌కప్‌లో ఇండియా వరుసగా తన రెండో




మ్యాచ్ నెగ్గింది. నమీబియాపై 93 రన్స్ తేడాతో నెగ్గింది. ఒకవేళ కొలంబోలో జరిగే ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ పాల్గొంటే అతను పాక్‌తో మ్యాచ్‌కు ఆడేది లేనిది తేలే అవకాశం ఉంటుంది. నెట్స్‌లో చాలా సమయం అతను బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ఇండోపాక్ మ్యాచ్‌పై క్లారిటీ వస్తుంది.

## క్రికెట్ అభిమానులకు బ్యాడ్‌న్యూస్!



అవాంతరాలన్నీ తొలగి భారత్- పాకిస్తాన్ మ్యాచ్ నిర్వహణకు మార్గం సుగమమైంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి జోక్యంతో దిగివచ్చిన పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తాము టీమిండియాతో ఆడతామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో దాయాదుల పోరును వీక్షించాలని ఉవ్విళ్లూరుతున్న అభిమానులకు ఓ చేదు వార్త. సాంకేతికంగా మ్యాచ్ నిర్వహణకు లైన్ క్లియర్ అయినా.. వాతావరణం ఇందుకు సహకరించేలా కనిపించడం లేదు. కాగా టీ20 ప్రపంచకప్-2026 టోర్నీ ఫిబ్రవరి 7న భారత్- శ్రీలంక వేదికగా మొదలైన విషయం తెలిసిందే. మొత్తంగా ఇరవై జట్లు పాల్గొంటున్న ఈ ఐసీసీ ఈవెంట్లో గ్రూప్-'ఎ' నుంచి భారత్, పాకిస్తాన్, అమెరికా, నమీబియా, నెదర్లాండ్స్ పోటీపడుతున్నాయి. ఇందులో భాగంగా టీమిండియా అమెరికా, నమీబియాలపై గెలుపొందగా.. పాక్ జట్టు నెదర్లాండ్స్, అమెరికాలపై జయభేరి మోగించింది. ఫలితంగా గ్రూప్-ఎ నుంచి చెరో రెండు విజయాలతో భారత్- పాక్ తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. చెరో నాలుగు పాయింట్లతో సమంగా ఉన్నా.. నెట్ రన్‌రేటు పరంగా భారత్ (+3.050).. పాకిస్తాన్ (+0.932) కంటే అత్యంత పటిష్ట స్థితిలో ఉంది. ఈ నేపథ్యంలో ఇరుజట్లు ఫిబ్రవరి 15న తలపడాల్సి ఉంది.

**వాన పడే అవకాశం**

శ్రీలంకలోని కొలంబోలో గల ఆర్.ప్రేమదాస స్టేడియంలో ఆదివారం రాత్రి ఏడు గంటలకు భారత్- పాక్ మధ్య మ్యాచ్ ఆరంభం కానుంది. అయితే, ఈ దాయాదుల పోరుకు వరుణుడు ఆటంకం కలిగించే అవకాశం ఉంది. ఆక్యూవెదర్ నివేదిక ప్రకారం.. కొలంబోలో ఆదివారం ఉదయం వర్షం కురిసేందుకు 93 శాతం అవకాశం ఉంది. అంతేకాదు.. 26 శాతం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడేందుకు ఆస్కారం ఉంది. అయితే, సాయంత్రానికి పరిస్థితి మెరుగుపడే అవకాశాలూ కూడా ఉన్నాయి. వాన పడే ఛాన్స్ 13 శాతానికి తగ్గనుందని ఆక్యూవెదర్ వెల్లడించింది.

**యూటర్న్ తీసుకున్న పాక్**

ఇక మ్యాచ్ మొదలయ్యే సమయానికి వాన తగ్గే అవకాశం ఉన్నా.. ఒకవేళ రోజంతా వర్షం కురిస్తే అవుట్‌ఫీల్డ్ చిత్తడిగా మారే ప్రమాదం ఉంది. ఇది కూడా మ్యాచ్‌పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. ఇదిలా ఉంటే.. టీ20 ప్రపంచకప్ టోర్నీల్లో ఇప్పటి వరకు పాక్‌తో ఎనిమిది సార్లు ముఖాముఖి తలపడ్డ భారత్ 7-1 (విజయాలు)తో ఆధిపత్యం కొనసాగిస్తోంది. కాగా బంగ్లాదేశ్‌కు మద్దతుగా తాము కూడా టీ20 వరల్డ్‌కప్-2026 బహిష్కరిస్తామంటూ పాక్ తొలుత ప్రగల్భాలు పలికిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కేవలం భారత్‌తో మాత్రమే ఆడమంటూ నాటకాలు ఆడగా.. ఐసీసీ రంగంలోకి దిగడంతో యూటర్న్ తీసుకుంది.





## 'జైలర్ 2' రిలీజ్‌పై సందిగ్ధం.. ఆగస్ట్‌లో నానితో బాక్సాఫీస్ పోటీ తప్పదా?

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా వచ్చిన పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జైలర్ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందించిన ఈ చిత్రం దాదాపు రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించి తలైవా కెరీర్‌లోనే బెస్ట్ హిట్స్‌లో ఒకటిగా నిలిచింది. దీంతో ఇప్పుడు సీక్వెల్ 'జైలర్ 2' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదట ఈ సినిమాను జూన్ 12న విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం రిలీజ్ వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. షూటింగ్ చివరి దశలో ఉండగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ప్రమోషన్స్ వంటి కారణాలతో విడుదల తేదీ మారవచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారన్న టాక్ వినిపిస్తున్నప్పటికీ, అధికారిక ప్రకటన మాత్రం ఇంకా వెలువడలేదు. ఈ సీక్వెల్‌లో మొదటి భాగంలో నటించిన కీలక తారాగణమే మళ్లీ కనిపించనున్నారు. రజనీకాంత్‌కు జోడిగా రమ్యకృష్ణ నటించగా, ముఖ్య పాత్రల్లో ఎస్ జే సూర్య, యోగి బాబు, మోహన్ లాల్, జాకీ ష్రాఫ్, శివరాజ్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ అందిస్తుండగా, సన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.మొదటి భాగంలో విగ్రహాల దొంగల ముఠాతో ఓ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ కుటుంబానికి ఎదురైన సమస్యలు, ఆ ముఠా నాయకుడితో జరిగిన తలపడి కథ ముగిసింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలు సీక్వెల్‌లో చూపించనున్నట్లు సమాచారం. ఇక ఆగస్ట్ 21 రిలీజ్ టాక్ నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే రోజున నేచరల్ స్టార్ నాని నటిస్తున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా ది ప్యారడైజ్ కూడా విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో పలుభాషల్లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఒకవేళ రెండు సినిమాలు ఒకే రోజున విడుదలైతే బాక్సాఫీస్ వద్ద హీట్ పెరగడం ఖాయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 'డాన్ 3'లో నేను లేను.. క్లారిటీ ఇచ్చిన హృతిక్ రోషన్



బాలీవుడ్ యాక్షన్ ఫ్రాంచైజీ 'డాన్ 3' చుట్టూ గత కొద్దిరోజులుగా సాగుతున్న ఉత్కంఠకు స్టార్ హీరో హృతిక్ రోషన్ ఎట్టకేలకూ తెరదించారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ నుంచి రణ్‌వీర్ సింగ్ తప్పుకున్న అనంతరం ఆయన స్థానంలో హృతిక్ నటించబోతున్నారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగిన విషయం తెలిసిందే. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని హృతిక్ స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం చిత్ర బృందం తనను ఎప్పుడూ సంప్రదించలేదని, కేవలం పుకార్ల ఆధారంగానే ఇలాంటి వార్తలు పుట్టుకొస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అధికారిక ప్రకటన వెలువడే వరకు ఇటువంటి నిర్ధారణ లేని వార్తలను ప్రసారం చేయవద్దని ఆయన మీడియాకు విజ్ఞప్తి చేస్తూ, అనవసరపు చర్చలకు ముగింపు పలికారు. అసలు ఈ వివాదం రణ్‌వీర్ సింగ్ ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారనే వార్తలతో మొదలైంది. రణ్‌వీర్ తప్పుకోవడం వల్ల తమకు సుమారు రూ. 40 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని నిర్మాతలు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడ్యూసర్స్ గిల్డ్‌ను ఆశ్రయించినట్లు సమాచారం. అయితే, సరైన స్క్రిప్ట్ సిద్ధంగా లేకపోవడం వల్లే రణ్‌వీర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.



## రెండున్నరేళ్లు గడిచిపోయాయి.. ఈ ఏడాదైనా వస్తుందా?

ఎంత పెద్ద స్టార్ హీరో అయినా సరే కొన్నిసార్లు సినిమా కష్టాలు తప్పవు. చిరంజీవి 'విశ్వంభర' సరిగ్గా ఇలాంటి స్థితిలోనే ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఈ మూవీ ఒకటుందని జనాలు ఇప్పటికే మర్చిపోయారు. మూవీ టీమ్ నుంచి కూడా ఎలాంటి అప్‌డేట్ లేదు. అసలు ఈ చిత్రం ఈ ఏడాదైనా రిలీజ్ అవుతుందా? ఇంతకీ అసలేం జరుగుతోంది? 'బింబిసార' లాంటి సక్సెస్ తర్వాత వశిష్ఠ.. చిరంజీవితో కలిసి కొత్త మూవీ చేసేందుకు సిద్ధమయ్యాడు. 2023లో చిరు పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్టుని ప్రకటించారు. అక్టోబరు నుంచి షూటింగ్ కూడా మొదలుపెట్టారు. 2024లో ఎప్పుడైతే గ్లింప్స్ పేరిట ఓ వీడియో వదిలారో అప్పటి నుంచి కష్టాలు మొదలయ్యాయి. గ్లింప్స్‌పై విపరీతమైన ట్రోలింగ్, విమర్శలు వచ్చాయి. దెబ్బకు మూవీ టీమ్‌కి సీన్ అర్థమైపోయింది. గతేడాది ఓ పాట, కొత్త గ్లింప్స్ అని మరికొన్ని అప్‌డేట్స్ వచ్చాయి గానీ పెద్దగా వర్కౌట్ కాలేదు. బజ్ రాలేదు. మరోవైపు దీని తర్వాత చాన్నాళ్లకు అనిల్ రావిపూడితో చిరంజీవి ఓ సినిమా ప్రకటించారు. 'మన శంకరవరప్రసాద్' పేరుతో గత నెలలో సంక్రాంతికి రిలీజ్ చేస్తే అద్భుతమైన హిట్ కొట్టింది. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో కొత్త మూవీ చేసేందుకు చిరు రెడీ అయిపోతున్నారు. మెగా ఫ్యాన్స్ కొత్త ప్రాజెక్టు గురించి ఆనందపడిపోతున్నారు. దీని గురించి రూమర్స్ చాలానే వస్తున్నాయి. ఇది కూడా వచ్చే ఏడాది సంక్రాంతి టార్గెట్‌గా తీస్తున్నారని అంటున్నారు. అదే టైంలో 'విశ్వంభర' గురించి చిన్న సౌండ్ కూడా లేదు. తాజాగా 'విశ్వంభర' నిర్మాతలే తీసిన 'కపుల్ ఫ్రెండ్లీ' విడుదల సందర్భంగా నిర్మాతలు.. చిరు సినిమా గురించి మాట్లాడట్లేదు. 'కపుల్ ఫ్రెండ్లీ' టీమ్‌తో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న దర్శకుడు వశిష్ఠ కూడా 'విశ్వంభర' రిలీజ్ గురించి త్వరలో చెబుతాం అంటున్నాడే తప్ప ఈ ఏడాది వస్తుందా కనీసం వచ్చే ఏడాది వస్తుందా లాంటివి క్లారిటీ ఇవ్వట్లేదు. చూస్తుంటే గ్రాఫిక్స్ విషయంలో ఇంకా సందిగ్ధత అలానే కొనసాగుతున్నట్లు రూమర్స్ వస్తున్నాయి. ఆ రిపేర్లు ఎప్పుడు పూర్తవుతాయో? బొమ్మ ఎప్పుడు బయటకు వస్తుందనేది అంతుచిక్కని ప్రశ్నలా మారిపోయింది?



## బ్రేకప్‌పై సాయి ధరమ్ తేజ్ సరదా కామెంట్స్ వైరల్ హీరోయిన్ ఎవరోనంటూ నెటిజన్ల ఆరా

మెగా హీరో సాయి ధరమ్ తేజ్ తాజాగా చేసిన బ్రేకప్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. యంగ్ హీరో సుహాస్ నటిస్తున్న తాజా చిత్రం హే భగవాన్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న తేజు, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక సరదా వ్యాఖ్యతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ ఈవెంట్‌లో దర్శకుడు రామ్ అబ్బరాజు కూడా హాజరుకావడంతో స్టేజ్‌పై జరిగిన సంభాషణ మరింత వినోదంగా మారింది. తేజు మాట్లాడుతూ తన లవ్ స్టోరీ బ్రేకప్ కావడానికి కారణం రామ్ అబ్బరాజునేనని నవ్వుతూ చెప్పడంతో ఆడిటోరియంలో నవ్వులు పూశాయి. రామ్ అబ్బరాజు కూడా అదే సరదా టోన్‌లో స్పందిస్తూ "ఆవిడ ఒక హీరోయిన్‌డ ఆమె భాష కూడా మాకు రాదు" అంటూ హింట్ ఇవ్వడంతో అక్కడ ఉన్నవాళ్లు కాసేపు షాక్ అయ్యి వెంటనే నవ్వుల్లో మునిగిపోయారు. వీరిద్దరి మధ్య ఉన్న స్నేహం, చనువు ఈ సంభాషణలో స్పష్టంగా కనిపించింది. రామ్ అబ్బరాజు అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటి నుంచే సాయి ధరమ్ తేజ్‌తో పరిచయం ఉండటంతో, ఈ జోకులు పూర్తిగా ఫ్రెండ్లీ వాతావరణంలోనే జరిగినట్టు తెలుస్తోంది. అయినప్పటికీ తేజు చెప్పిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. "అసలు ఆ హీరోయిన్ ఎవరు?" అనే ప్రశ్న ఇప్పుడు నెటిజన్లలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం నలభై ఏళ్లకు చేరుకున్న సాయి ధరమ్ తేజ్ ఇంకా వివాహం చేసుకోకపోవడం కూడా ఈ చర్చకు మరింత ఊతమిచ్చింది. గతంలో ఆయనపై వచ్చిన కొన్ని రూమర్లు మళ్లీ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ వ్యాఖ్యలు పూర్తిగా సరదా కోణంలో చెప్పినవేనని ఆయన అభిమానులు అంటున్నారు. ఏదేమైనా ఒక సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో జరిగిన ఈ చిన్న కామెడీ సంభాషణ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తేజు స్టేజ్‌పై చేసిన ఒకే ఒక్క జోక్ ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద డిబేట్‌గా మారడం విశేషమే.

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108

# ఉద్యోగులకు అండగా జీహెచ్ఎంసీ


జీ ప్రమీల, పారిశుద్ధ కార్మికురాలు, మల్కపేట


శైలజ ,జూనియర్ సహాయకులు , హెల్త్




ఏ లక్ష్మమ్మ, పారిశుద్ధ కార్మికురాలు మల్కపేట

**పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక ఫోకస్ గా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం**

**ధర్మఘంట. బ్యూరో.హైదరాబాద్, ఫిబ్రవరి 13, 2026:** క్యాన్సర్ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తోంది. అందుబాటులో సరైన సదుపాయాలు లేక ఆరోగ్య పరీక్షలు నిర్లక్ష్యం చేస్తున్నారు కొందరు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ తమ ఉద్యోగులు, పారిశుద్ధ కార్మికులు, సిబ్బందినీ క్యాన్సర్ బారిన పడకుండా, క్యాన్సర్ నుంచి సంరక్షించేందుకు నడుం బిగించింది. ఈ కార్యక్రమంలోనే పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగులకుకార్కినోస్ హెల్త్ కేర్ భాగస్వామ్యంతోజీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లోజీహెచ్ఎంసీ మొబైల్ ఉచిత క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ శిబిరం ను ఏర్పాటు చేసింది. మహిళలకు ఓరల్, ,బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, పురుషులకు ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. క్యాన్సర్ భయాలు తొలగించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం. ప్రమాదస్థాయిలో ఉన్నవారిని గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలు చెయ్యడం ద్వారా వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించడం, వైద్య సేవలు అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతుంది. ఇండియన్ క్యాన్సర్ సొసైటి దీనికి ఫండింగ్ చేస్తుంది. ఇప్పటికే 20 సర్కిల్ లను కవర్ చేశారు. కమిషనర్ ఆర్ వి జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో నిర్వహిస్తున్న శిబిరాన్ని పరిశీలించారు. మొబైల్ ఉచిత క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ శిబిరాల నిర్వహణను కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ప్రభావంతంగా ప్రాథమిక పరీక్షలు జరిగేలా అధికారులను దిశా నిర్దేశం చేస్తున్నారు

### ఎంతో ప్రయోజనకరం

కార్కినోస్ హెల్త్ కేర్ భాగస్వామ్యంతోజీహెచ్ఎంసీ ఉద్యోగులకు మొబైల్ ఉచిత క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తుంది. పారిశుద్ధ్య కార్మికుల ప్రత్యేక ఫోకస్ గా శిబిరం నిర్వహిస్తుంది. ప్రాథమిక స్థాయిలోనే వ్యాధులు గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుంది. పరిశుద్ధ కార్మికులకు ఈ శిబిరం ఎంతగానో ప్రయోజనకరం

శైలజ, జూనియర్ సహాయకులు,
హెల్త్ సెక్షన్, జీహెచ్ఎంసీ

### అందరూ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకొనేలా ప్రోత్సహిస్తున్నాం

పారిశుద్ధ కార్మికులకు, ఉద్యోగులకు జిహెచ్ఎంసి ప్రత్యేక చొరవతో మొబైల్ ఉచిత క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ శిబిరం నిర్వహించడం హర్షణీయం. మా ఆరోగ్యం పట్ల జిహెచ్ఎంసికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం. మేము జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో పరీక్షలు చేసుకున్నాం. సహచర పారిశుద్ధ కార్మికులను కూడా స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాల్సిందిగా ప్రోత్సహిస్తున్నం.

జీ ప్రమీల, పారిశుద్ధ కార్మికురాలు,
మల్కపేట

### జీహెచ్ఎంసీ కి ధన్యవాదాలు

ఈ శిబిరం మాకు ఎంతో మేలు చేస్తుంది. క్యాన్సర్ పై చక్కగా అవగాహన కల్పించారు. మాలో ఉన్న భయాన్ని సిబ్బంది తొలగించారు. ప్రాథమిక దశలోనే గుర్తిస్తే క్యాన్సర్ కు ప్రభావంతమైన చికిత్స అందించవచ్చు అని సిబ్బంది తెలియజేశారు. మా ఆరోగ్యం కోసం జిహెచ్ఎంసి తీసుకున్న చొరవకు ధన్యవాదాలు. ఏ లక్ష్మమ్మ, పారిశుద్ధ కార్మికురాలు మల్కపేట



**తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంపై లోక్‌సభ సభ్యురాలు, ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ప్రియాంక గాంధీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రియాంక గాంధీ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంపై శ్రీమతి ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో సంతృప్తిగా ఉన్నందున ప్రజలు ఈ ఘన విజయం కట్టబెట్టారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.**

## ధర్మపురిలో 'హస్త'గతం...



**ప్రతిపక్షాలకు శూన్యం15కు 15 స్థానాల్లోనూ కాంగ్రెస్ జయకేతనంఖాతా తెరవని బీఆర్ఎస్, బీజేపీమాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఘోర పరాభవంఆరు నెలల్లోనే హామీలన్నీ నెరవేరుస్తాం మంత్రి అడ్లూరి**

**ధర్మఘంట, ఫిబ్రవరి 13 జగిత్యాల జిల్లా పురపాలక సంఘం** ధర్మపురి గడ్డపై కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణ తీర్పుని స్తూ విపక్షాలకు కోలుకోలేని దెబ్బ కొట్టారు. మొత్తం 15 వార్డులకు గాను 15 స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులే విజయదుందుభి మోగించారు. బలమైన క్యాడర్ ఉందని భావించిన బీఆర్ఎస్, బీజేపీలు కనీసం ఒక్క సీటులో కూడా ఖాతా తెరవలేక చతికిల పడ్డాయి. ఈ ఫలితం రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక సంచలనంగా మారింది. ఈ ఎన్నికలను ప్రతిష్టా త్మకంగా తీసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. ఎన్నికల ప్రచారం లో మంత్రి అడ్లూరిపై వ్యక్తిగత విమర్శలు చేసినప్పటికీ, ప్రజలు అవేవీ పట్టించుకోకుండా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. ఈ విజ యంతో ధర్మపురి నియోజకవర్గం లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. ఫలితాల అనంతరం మంత్రి అడ్లూరి మీడియాతో మాట్లాడుతూ ఇది ధర్మపురి ప్రజల విజయం అని కొనియా డారు. గడిచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,రైజింగ్ విజన్ చూసే ప్రజలు మాకు పట్టం కట్టారు. ఎన్నికల ప్రచారంలో మేమిచ్చిన ప్రతి హామీని ఆరు నెలల్లోపు పూర్తి చేస్తాం. ఓటమి నుంచి బీఆర్ఎస్, బీజేపీలు ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి, అని ఆయన హితవు పలికారు. ప్రజలు ఇచ్చిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియో గం చేసుకుని,రానున్న మూడేళ్ల లో ధర్మపురిని ఆదర్శ మున్సిపా లిటీగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు.

## ఇది ప్రజా విజయం.

**ప్రజా ప్రభుత్వానికి ప్రజలిచ్చిన ఆశీర్వాదం.**

**అఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు.**

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**



**ధర్మఘంట, ఫిబ్రవరి 13, కరీంనగర్:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసుకోవడం పట్ల రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం రాజకీయ పార్టీదే కాకుండా, ఇది ప్రజల విజయం, తెలంగాణ ప్రభుత్వ పథకాల విజయం అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజా పాలనకు అఖండ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించారని మంత్రి అన్నారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలు ఈ విజయానికి ప్రధాన కారణాలని వివరించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఫలితమే ఈ ఘన విజయం సాధ్యమైందన్నారు. పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వం అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే ధోరణి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వల్లే పట్టణ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారన్నారు. పురప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, వచ్చే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం అందించే దిశగా కట్టుబడి పనిచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా దూసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

## మాణికమ్మగూడ గ్రామానికి 16 లక్షలు నిధులు విడుదల

**ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఏనుగు లోకేశ్వర్ రెడ్డి**

**మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చోరవతో గ్రామానికినిధులు మంజూరు**

**చెన్నూరి రాజీవ్**
**రంగారెడ్డి జిల్లాప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల మాణికమ్మగూడ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఏనుగు లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చోరవతో గ్రామానికి డెవలప్ మెంట్ హెచ్ఎండిఏ కింద కేఎల్ఆర్ స్పెషల్ ఫండ్ సహకారంతో 5 లక్షలు సీసీ రోడ్ల కోసం మరియు డ్రైనేజ్ 5 లక్షలు గ్రామంలో లైటింగ్ కొరకు 6 లక్షలు మొత్తం గ్రామానికి 16 లక్షల రూపాయలను గ్రామానికి మంజూరు చేయించినందుకు ప్రత్యేకంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి గ్రామస్తులు తరపున ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు ఏనుగు లోకేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చైర్మన్ మల్లేష్ యాదవ్, ఉప్పుగడ్డ సర్పంచ్ రాజు నాయక్, వడ్డేమోని దావీద్,దాసు తదితరులు

## లక్షెట్టిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

**11 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం**

**1 వ వార్డ్ గెలుపుతో బీజేపీకి పునాది.**

**గెలిచే గుర్రాలకు గండికొట్టిన రెబల్స్, బీజేపీ.**



**ధర్మఘంట,ఫిబ్రవరి13,లక్షెట్టిపేట :** తెలంగాణ రాష్ట్ర రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల్లో లక్షెట్టిపేట మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారు. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ తో దూసుకెళ్లారు. మున్సిపాలిటీ లో మొత్తం 15 వార్డులుండగా 11 కాంగ్రెస్, 3 బీ ఆర్ ఎస్, 1 బీజేపీ గెలుపొందాయి. మొదటిసారి బీజేపీ తన ఖాతాను 1 వ వార్డ్ లో ఓపెన్ చేసింది. యువకుడు సిద్ధార్థ (బిట్టు ) బీజేపీ నుంచి గెలుపొంది బీజేపీ సీనియర్ నాయకులు అని చెప్పుకునే వారికే కాకుండా, కష్టపడితే ఫలితం వస్తుందని బీజేపీ పార్టీకి కూడా దిశ నిర్దేశం చేశాడు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ రెండవ వార్డ్ చైర్మన్ అభ్యర్థిని దొంత అంజలి భారీ మెజారిటీతో సమీప బీజేపీ అభ్యర్థి గోల్కొండ భూలక్ష్మిపై గెలుపొందారు. 3 వ వార్డ్ వైస్ చైర్మన్ అభ్యర్థి చల్లా నాగభూషణం పై 18 ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి పెట్టెం తిరుపతి గెలుపొందారు. 4 వ వార్డ్ నుంచి మోత్కూరి రాజేశ్వరి వెంకటస్వామి గౌడ్, 5 వ వార్డ్ నుంచి శనిగారపు చిన్నయ్య, 6 వ వార్డ్ నుంచి తోట సువర్ణ, 7 వ వార్డ్ నుంచి బోడ రాజేంద్ర ప్రసాద్, 9 వ వార్డ్ నుంచి రాజలింగు, 10 వ వార్డ్ నుంచి పెండెం పద్మ రాజు, 11 వ వార్డ్ నుంచి సూరం చంద్రమౌళి, 12 వ వార్డ్ పర్వీన్ సుల్తానా -ఆరీఫ్, 13 వ వార్డ్ నుంచి బిరుదుల సత్యనారాయణ, 15 వ వార్డ్ నుంచి గోప సుజాత -రమేష్ కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. కాగా, 8 వ వార్డ్ నుంచి రాందేని జమున- కుమార్, 14 వ వార్డ్ నుంచి మైలారపు సుధాకర్ లు బీ ఆర్ ఎస్ నుంచి గెలుపొందారు. ప్రజలు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పై నమ్మకంతో అభివృద్ధి హామీల అమలు కోసమే కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది

## మంథనిలో 'దుద్దిళ్ల' మార్క్ సునామీ

**మున్సిపాలిటీపై ఎగిరిన కాంగ్రెస్ జెండా**

**మంత్రి శ్రీధర్ బాబు వ్యూహానికి విపక్షాలు చిత్తు**

**13 వార్డుల్లో 11 కైవసం**

**మంథని గడ్డ.. శ్రీధర్ బాబు అడ్డా అని నిరూపించినఓటర్లు**

**ఫలితాల వేళ 'హస్తం' ప్రభంజనం**

**ధ్ధర్మఘంట, ఫిబ్రవరి 13,పెద్దపల్లి జిల్లా**



మంథని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర సృష్టించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అసాధారణ నాయకత్వం మరియు పక్కా వ్యూహంతో మంథని మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. వ్యూహకర్తగా శ్రీధర్ బాబు.. మంథని పట్టణాన్ని రాష్ట్రంలోనే మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దాలన్న ఆయన సంకల్పం, అభివృద్ధిపై ఆయనకున్న విజన్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు. ఈ విజయం మంత్రి శ్రీధర్ బాబు కి ప్రజల్లో ఉన్న ఆదరణకు, ఆయన రాజకీయ చాణక్యతకు నిలువెత్తు నిదర్శనం. దుద్దిళ్ల సోదరుల సమన్వయం – విజయానికి చిరునామామంత్రి శ్రీధర్ బాబు మార్గనిర్దేశనంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు క్షేత్రస్థాయిలో కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చి, అభ్యర్థులను విజయతీరాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. "మంథని అభివృద్ధి – దుద్దిళ్ల సోదరుల నిబద్ధత" అనే నినాదంతో సాగిన ప్రచారం ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంది. మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పేర్ల పేరు దాదాపు ఖరారు,పార్టీ వర్గాల సమాచారం ప్రకారం భారీ మెజార్టీ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికపై స్పష్టత వచ్చేసింది మున్సిపల్ చైర్మన్‌గా: 11వ వార్డు విజేత వోడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్‌గా: 5వ వార్డు విజేత ముసుకుల సహేందర్ రెడ్డివీరి ఎంపిక దాదాపు ఖరారైందని, ఫిబ్రవరి 16న జరగబోయే ప్రత్యేక సమావేశంలో వీరు అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారని సమాచారం. విజేతల జాబితా (వార్డుల వారీగా): । వార్డు । విజేత పేరు । పార్టీ ।1 , కుర్ర లింగయ్య , (కాంగ్రెస్ )2,నూకల కమల్ , (కాంగ్రెస్ ) 3, మాచిడి రాజు గౌడ్ , (బీఆర్ఎస్)4, మద్దికట్ల స్రవంతి రమేష్ బాబు , (కాంగ్రెస్ )5, ముసుకుల సహేందర్ రెడ్డి, (కాంగ్రెస్) 6, పోతరవేణి శ్రీలత క్రాంతి కుమార్, (ఫార్వర్డ్ బ్లాక్) 7, జంబోజు శ్రీమతి సమ్మయ్య (కాంగ్రెస్)8, లైశెట్టి రజిత రాజు (కాంగ్రెస్) 9, మారుపాక నిహారిక నాగరాజు (కాంగ్రెస్) 10, పెంటరి రాజేందర్ (కాంగ్రెస్)11, వోడ్నాల శ్రీనివాస్ ,(కాంగ్రెస్) 12 ,వేముల లక్ష్మీ సమ్మయ్య, (కాంగ్రెస్) 13 , ఎల్లంకి వంశీధర్ (కాంగ్రెస్)"అభివృద్ధి బాటలో మంథని"మంత్రి శ్రీధర్ బాబు కి సీఎం రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం, రాష్ట్ర కేబినెట్‌లో ఆయనకున్న ప్రాధాన్యత కారణంగా మంథని పట్టణానికి భారీగా నిధులు వస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు. మౌలిక వసతులు, పారదర్శక పాలన మరియు వేగవంతమైన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కొత్త మున్సిపల్ బోర్డు అడుగులు వేయబోతోంది.

## చైర్మన్ పదవి నాకు ఇస్తేనే మద్దతిస్తా!
## కౌన్సిలర్ పాండు సంచలన వ్యాఖ్యలు



**జనగామలో ఇరుపార్టీలకు చుక్కలు చూపిస్తున్న ఇండిపెండెంట్?**

**ఫలితాలు సమానంగా రావడంతో పాండుకు పెరిగిన డిమాండ్**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట**

**చెన్నూరి అన్వేషి**
**ఎగ్జిక్యూటివ్ ఎడిటర్**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. అధికార కాంగ్రెస్ జైత్రయాత్ర కొనసాగిస్తుండగా ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గట్టిగానే పోటీ ఇస్తున్నాయి. ఫలితాల్లో భాగంగా జనగామ కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ సమాన స్థానాలను కైవసం చేసుకోవడంతో, అధికారం దక్కించుకోవడానికి స్వతంత్ర అభ్యర్థి మద్దతు కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో గెలిచిన స్వతంత్ర అభ్యర్థి మారబోయిన పాండును తమ వైపు తిప్పుకునేందుకు ఇరు పార్టీల నాయకులు కౌంటింగ్ కేంద్రం వద్దే పోటీ పడ్డారు. ఆయనను తమ వెంట తీసుకెళ్లేందుకు ఇరు వర్గాలు ప్రయత్నించడంతో అక్కడ హై టెన్షన్ నెలకొంది.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట

ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ క్రమంలో స్వతంత్ర అభ్యర్థి మారబోయిన పాండు సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు చైర్మన్ పదవి ఇస్తేనే ఏ పార్టీకైనా మద్దతు ఇస్తానని ఆయన తెగేసి చెప్పారు. ఫలితాలు సమానంగా రావడంతో పాండు డిమాండ్ ఇప్పుడు ఇరు పార్టీలకు పెద్ద తలనొప్పిగా మారింది. ఏ పార్టీ ఆయన ప్రతిపాదనకు తలొగ్గి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంటుందోనని స్థానికంగా ఆసక్తికర చర్చ జరుగుతోంది.

## ఎల్కతుర్తి మండలం లో మైక్రో ఫైనాన్స్ ల దౌర్జన్యం

**ధర్మఘంట :హనంకొండ** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో మైక్రో ఫైనాన్స్ సంస్థల అనుచిత ప్రవర్తన తీవ్ర ఆందోళనకు దారితీసింది. రుణ వాయిదాల వసూళ్ల పేరుతో సోమవారం రాత్రి ఆలస్యంగా కస్టమర్ల ఇళ్లకు వెళ్లిన సంస్థ సిబ్బంది దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బాధితుల వివరాల ప్రకారం, రాత్రి 9 గంటల తర్వాత ఇళ్లకు చేరుకున్న సిబ్బంది మహిళలు, కుటుంబ సభ్యుల సమక్షంలో అవమానకరంగా మాట్లాడి మానసిక ఒత్తిడికి గురిచేశారని తెలిపారు. అసభ్య పదజాలంతో బెదిరింపులకు పాల్పడినట్లు వారు వాపోతున్నారు. అంతేకాకుండా, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తూ ఒత్తిడి తెచ్చినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో వసూళ్లు చేయడం చట్టవిరుద్ధమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి, మైక్రో ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రాత్రి వేళ వసూళ్లపై స్పష్టమైన నిషేధం అమలు చేయాలని కోరుతున్నారు.

## ఆ హైదరాబాద్ వాడిని రానివ్వొద్దు వస్తే ఖతం చేస్తాడు



**కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సంచలన వ్యాఖ్యలు**
**హైదరాబాద్ అంటేనే షేర్వానీ బిర్యానీ పరేషానీ అంటూ సంచలన వ్యాఖ్యలు**
**ఆ నేత ఎవరు? ఎంఐఎం అధినేత**
**సలావుద్దీన్ ఓవైసీయేనా?**

**చెన్నూరి అన్వేషి**
**ఎగ్జిక్యూటివ్ ఎడిటర్**

పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చానీయాంశంగా మారింది. హైదరాబాద్‌కు చెందిన ఓ నేతను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యల వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. పార్లమెంట్ ఆవరణలో యూపీకి చెందిన కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్‌తో పాటు మరో ఇద్దరు నేతలతో ఖర్గే మాట్లాడుతున్న వీడియో ఒకటి బయటకు వచ్చింది. ఈ సంభాషణలో ఖర్గే ఎవరి పేరును ప్రస్తావించకుండానే పరోక్షంగా సెటైర్లు కనిపిస్తోంది. వైరల్ వీడియోలో ఖర్గే మాట్లాడుతూ ఆ హైదరాబాద్ వాడిని అస్సలు రానివ్వొద్దు అతను వస్తే మనల్ని ఖతం చేసి పోతాడు అని ఆందోళన వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా హైదరాబాద్ అంటేనే షేర్వానీ బిర్యానీ పరేషానీ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

**ఆ నేత ఎవరు? ఎంఐఎం అధినేత సలావుద్దీన్ ఒవైసీయేనా?**

మల్లికార్జున ఖర్గే ఎవరి పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆయన వ్యాఖ్యలు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీని ఉద్దేశించే చేశారని నెటిజన్లు బలంగా విశ్వసిస్తున్నారు. ముస్లిం ఓటు బ్యాంకు కలిగిన ఇమ్రాన్ మసూద్ వంటి నేతలతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేయడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వీడియోపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఖర్గేకు హైదరాబాద్ అంటే ఎందుకంత భయం? ఒవైసీ పేరు ఎత్తకుండానే ఖర్గే తనలోని భయాన్ని బయటపెట్టారు అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి పార్లమెంట్ బయట ఖర్గే చేసిన ఈ ఆఫ్ ది రికార్డ్ సంభాషణ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## 12వ వార్డులో మాది నేని సునీత గెలుపు...



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13 ధర్మ ఘంట** వైరా వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డులో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మిట్టపల్లి కృష్ణవేణిపై 30 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మాది నేని సునీతకు 393 ఓట్లు మిట్టపల్లి కృష్ణవేణికి 363 ఓట్లు లభించాయి ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ 12 వార్డులో నన్ను గెలిపించిన వార్డు ప్రజల రుణం తీర్చుకోలేనని నా విజయం కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి నాయకులకు కార్యకర్తలకు వార్డులో బాధ్యతలు చేపట్టిన ఇన్చార్జిలకు ప్రతి ఒక్కరికి మీరు పడ్డ కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## తాను నమ్మిన నాయకుని కోసం పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో 20 ఏళ్లుగా ఎన్నో ఒడిదుడుకులని ఎదుర్కొంటూ

**విజయపథంలో పార్టీని ముందుకు నడిపిన నాయకుడు**
**తన్నీరు మల్లికార్జున్**



**ధర్మఘంట ఫిబ్రవరి 13**

సూర్యాపేట జిల్లా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ హాల్ వద్ద సందడి వాతావరణం నెలకొన్నది హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన్నీరు మల్లికార్జున్ పోటీ చేసి 699 మెజార్టీతో విజయంతన్నీరు మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీలో తనదైన శైలిలో ఎన్ని పార్టీలు వచ్చినా పోయినా తాను కాంగ్రెస్ ను వదలను అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని నమ్ముకుని ఉంటూనే కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ఎంతోమంది నాయకులు పార్టీని వదిలి బీఆర్ఎస్ లో కలిసి గెలిచి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినా, తాను నమ్మిన నాయకుని కోసం పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో 20 ఏళు ్లగా ఎన్నో ఒడిదుడుకులని ఎదుర్కొంటూ ఒకసారి వార్డు నెంబర్ గా గెలిచి సర్పంచ్ పదవి దూరమైనా మరోసారి మున్సిపల్ వార్డులలో భార్యాభర్తలు పోటీ చేసి ఓడిపోయిన చింతించకుండా ప్రజల్లోనే ఉంటూ ప్రజల కోసం పనిచేస్తూ తన కార్యచరణ కొనసాగిస్తూనే పార్టీని, నాయకత్వాన్ని ముందుకు తీసుకెళుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో నేటి మున్సిపాలిటీ ఎన్నికలలో 21 వ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బీఫామ్ అందజేసి ఎన్నికలలో నిలబెట్టింది. హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన్నీరు మల్లికార్జున్ పోటీ చేసి 699 మెజార్టీతో విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఆయన అనుచరులు టపాసులు కాల్చి విజయోత్సవాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకంతో 21 వ వార్డు అభ్యర్థిగా పోటీలో నిలిపి ప్రజల ఆశీస్సులతో విజయం సాధించడం తో మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని 21 వ వార్డు ప్రజలు పట్టణ ప్రజలు కోరుకుంటూనారు.

## ఏ మున్సిపాలిటీలో.. ఏ పార్టీ విజయం..




ధర్మఘంట, ఫిబ్రవరి13, హైదరాబాద్ : మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతోంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో ప్రధాన పోరు అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. ఉమ్మడి జిల్లాల వారీగా మున్సిపాలిటీల్లో ఏ పార్టీ ఘన విజయం సాధించిందంటే..1. ఉమ్మడి నల్లగొండ జిల్లా: ఈ జిల్లాలో మొత్తం 17 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక వార్డులను గెలుచుకొంది. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో తమ సత్తా చాటారు. దీంతో ఆ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో పడింది. ఆలేరు (12) : కాంగ్రెస్భువనగిరి (35) : కాంగ్రెస్చౌటుప్పల్ (20) : కాంగ్రెస్మోత్కూరు (12) : కాంగ్రెస్పోచంపల్లి (13) : కాంగ్రెస్యాదగిరిగుట్ట (12) : కాంగ్రెస్హుజూర్‌నగర్ (28) : కాంగ్రెస్కోదాడ (35) : కాంగ్రెస్నేరేడుచర్ల (15): కాంగ్రెస్సూర్యాపేట (48) : కాంగ్రెస్తిరుమలగిరి (15) : బీఆర్ఎస్చండూర్ (10) : కాంగ్రెస్చిట్యాల (12) : కాంగ్రెస్దేవరకొండ (20) : కాంగ్రెస్హాలియా (12) : కాంగ్రెస్మిర్యాలగూడ (48): కాంగ్రెస్ నందికొండ (12): కాంగ్రెస్2. ఉమ్మడి మెదక్ జిల్లా: బీఆర్ఎస్ పార్టీకి ఈ జిల్లా కంచుకోట. ఈ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ.. అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చింది. పలు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటింది. జిల్లాలో 9 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడిందిచేర్యాల (12): బీఆర్ఎస్దుబ్బాక (20) : బీఆర్ఎస్గజ్వేల్ (20) : బీఆర్ఎస్హుస్నాబాద్ (20): కాంగ్రెస్అందోలు – జోగిపేట (20) : కాంగ్రెస్గడ్డపోతారం (18) : బీఆర్ఎస్గుమ్మడిదల (22) : బీఆర్ఎస్ఇంద్రేశం (18) : బీఆర్ఎస్ఇస్నాపూర్ (26) : బీఆర్ఎస్జిన్నారం (20) : బీఆర్ఎస్కోహిర్ (16) : కాంగ్రెస్నారాయణ్‌ఖేడ్ (15) : కాంగ్రెస్ సదాశివపేట్ (26) : కాంగ్రెస్సంగారెడ్డి (38) : కాంగ్రెస్జహీరాబాద్ (37) : బీఆర్ఎస్మెదక్ (32) : కాంగ్రెస్నర్సాపూర్ (15) : కాంగ్రెస్రామాయంపేట (12) : కాంగ్రెస్తూప్రాన్ (16) : కాంగ్రెస్3. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలు కైవసం చేసుకుంది. కానీ నారాయణపేట మున్సిపాలిటీ మాత్రం బీజేపీ ఖాతాలో పడింది. ఇక అలంపూర్, అమరచింత మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. భూత్పూర్ (10) : కాంగ్రెస్ దేవరకద్ర (12) : కాంగ్రెస్కోస్గి (16) : కాంగ్రెస్మద్దూరు (16) : కాంగ్రెస్మక్తల్ (16) : కాంగ్రెస్నారాయణపేట (24): బీజేపీఅలంపూర్ (10): హంగ్ (కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 5 గెలుచుకుంది). గద్వాల్ (37) : కాంగ్రెస్అయిజ (20): బీఆర్ఎస్వడ్డేపల్లి (10): ఇతరులు 8 వార్డుల్లో గెలుపొందారు. కాంగ్రెస్ (1), బీఆర్ఎస్ (1) గెలుచుకుంది. అమరచింత (10) : హంగ్ (కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1)ఆత్మకూరు (10) : కాంగ్రెస్కొత్తకోట (15) : కాంగ్రెస్పెబ్బేరు (12) : కాంగ్రెస్వనపర్తి (33) : కాంగ్రెస్కల్వకుర్తి (22) : కాంగ్రెస్ కొల్లాపూర్ (19) : కాంగ్రెస్నాగర్‌కర్నూలు (24): కాంగ్రెస్షాద్‌నగర్ (28) : కాంగ్రెస్కొడంగల్ (12) : కాంగ్రెస్ఆమనగల్ (15) : కాంగ్రెస్4. ఉమ్మడి వరంగల్ జిల్లా: ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను తన ఖాతాల్లో వేసుకుంది. కేవలం రెండు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసింది. కేసముద్రంలో మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి సమానంగా అభ్యర్థులు విజయం సాధించారు. జనగామ (30): బీఆర్ఎస్స్టేషన్ ఘన్‌పూర్ (18): కాంగ్రెస్నర్సంపేట (30) : కాంగ్రెస్వర్ధన్నపేట (12) : కాంగ్రెస్హనుమకొండ: కాంగ్రెస్పరకాల (22) : కాంగ్రెస్డోర్నకల్ (15) : కాంగ్రెస్కేసముద్రం (16) : హంగ్ (కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8). మహబూబాబాద్ (36): కాంగ్రెస్మరిపెడ (15) : కాంగ్రెస్తొర్రూర్ (16): బీఆర్ఎస్భూపాలపల్లి (30) : కాంగ్రెస్ములుగు (20): కాంగ్రెస్5. ఉమ్మడి కరీంనగర్ జిల్లా: ఈ జిల్లాలో రెండు మున్సిపాలిటీలు బీఆర్ఎస్ పరమయ్యాయి. మిగిలిన అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. చొప్పదండి (14) : కాంగ్రెస్హుజూరాబాద్ (30) : కాంగ్రెస్జమ్మికుంట (30): బీఆర్ఎస్ధర్మపురి (15) : కాంగ్రెస్జగిత్యాల (50): కాంగ్రెస్కోరుట్ల (33) : కాంగ్రెస్మెట్‌పల్లి (26) : కాంగ్రెస్రాయికల్ (12) : కాంగ్రెస్సిరిసిల్ల (39): బీఆర్ఎస్వేములవాడ (28): కాంగ్రెస్మంథని (13) : కాంగ్రెస్పెద్దపల్లి (36) : కాంగ్రెస్సుల్తానాబాద్ (15) : కాంగ్రెస్6. ఉమ్మడి ఖమ్మం జిల్లా: ఈ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. బీఆర్ఎస్ ఒక్క మున్సిపాలిటీని కైవసం చేసుకోలేదు. ఏదులాపురం (32) : కాంగ్రెస్కల్లూరు (20) : కాంగ్రెస్మధిర (22) : కాంగ్రెస్సత్తుపల్లి (23) : కాంగ్రెస్వైరా (20) : కాంగ్రెస్అశ్వారావుపేట (22) : కాంగ్రెస్ ఇల్లెందు (24) : కాంగ్రెస్7. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా: ఈ జిల్లాలో ఆదిలాబాద్‌లో 21 స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. ఇక కాగజ్ నగర్, బెల్లంపల్లి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు సమానంగా గెలిచారు. దీంతో హంగ్ ఏర్పడినట్లు అయింది. ఆదిలాబాద్ (49): బీజేపీ (21)భైంసా (26): కాంగ్రెస్ఖానాపూర్ (12): కాంగ్రెస్నిర్మల్ (42): కాంగ్రెస్ఆసిఫాబాద్ (20): బీఆర్ఎస్కాగజ్ నగర్ (30): హంగ్.. (కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 10)బెల్లంపల్లి (34) : హంగ్.. (కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 14)చెన్నూరు (18): కాంగ్రెస్క్యాతనపల్లి (22): బీఆర్ఎస్లక్షెట్టిపేట (15): కాంగ్రెస్8. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా: ఈ జిల్లాలో మూడు మునిసిపాలిటీలు బీఆర్ఎస్ పార్టీ వశం కాగా.. మిగిలిన మునిసిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. చేవెళ్ల (18): కాంగ్రెస్ఇబ్రహీంపట్నం (24): బీఆర్ఎస్మొయినాబాద్ (26): కాంగ్రెస్శంకర్‌పల్లి (15): కాంగ్రెస్పరిగి (18): కాంగ్రెస్తాండూర్ (36) : కాంగ్రెస్వికారాబాద్ (34) : కాంగ్రెస్అలియాబాద్ (20) : కాంగ్రెస్మూడుచింతలపల్లి (24) : బీఆర్ఎస్ఎల్లంపేట (24): బీఆర్ఎస్9. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: ఈ జిల్లాలో మొత్తం అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ పరమయ్యాయి. ఆర్మూరు (36) : కాంగ్రెస్భీమ్‌గల్ (12) : కాంగ్రెస్బోధన్ (38) : కాంగ్రెస్బాన్సువాడ (19) : కాంగ్రెస్బిచ్కుంద (12) : కాంగ్రెస్కామారెడ్డి (49) : కాంగ్రెస్ఎల్లారెడ్డి (12): కాంగ్రెస్

## రామగుండం కార్పొరేషన్ లో కాంగ్రెస్ హవా..




**ధర్మఘంట,ఫిబ్రవరి13,రామగుండం:** రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికలో 60 డివిజన్ లకు గాను కాంగ్రెస్ 38, బి ఆర్ ఎస్ 13, సిపిఐ ఒకటి, బిజెపి ఒకటి ,ఫార్వర్డ్ బ్లాక్ 5 ఇండిపెండెంట్ 1 చోట్ల విజయం సాధించారు. స్థానిక 59వ డివిజన్‌లో కాంగ్రెస్ ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థులకు సమంగా ఓట్లు రావడంతో వివాదం తలెత్తింది. రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లకు గాను 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మడిపెల్లి విజయ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా 59 డివిజన్ లకు గాను ఫిబ్రవరి 11 న ఎన్నికలు నిర్వహించగా శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కౌంటింగ్ నిర్వహించడం జరిగింది. గెలుపొందిన అభ్యర్థులకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగింది.

## సిరిసిల్లలో బిఆర్ఎస్ 27 వేములవాడలో కాంగ్రెస్ 13





**రాజన్న సిరిసిల్ల జిల్లా :**

**ధర్మఘంట, పిబ్రవరి 13,** రాజన్న సిరిసిల్ల : మునిసిపల్ ఎన్నికల ఫలితాల్లో సిరిసిల్ల లో 39 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ 27 వార్డులను గెలుపొంది మున్సిపల్ పై తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. బిఆర్ఎస్ 27, కాంగ్రెస్ 6, బిజెపి 5, ఇండిపెండెంట్ 1 గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థులకు అధికారులు దృవీకరణ పత్రాలు అందజేశారు. కాగా వేములవాడ మున్సిపాలిటీలో 28 వార్డులకు గాను కాంగ్రెస్ 13, బిఆర్ఎస్ 5, బిజెపి 8, ఇండిపెండెంట్లు ఇద్దరు గెలుపొందారు. కాగా గెలుపొందిన అభ్యర్థులను క్యాంపు తరలించారు.

## వరి పంటలకు వచ్చే తెగుళ్ల పై రైతులకు అవగాహన సదస్సు





**ధర్మఘంట,ఫిబ్రవరి13,అనంతగిరి:–** నాట్కో రీజనల్ మేనేజర్ నరసింహారెడ్డి శుక్రవారం రోజున అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో నెల్లూరి మురళి రైతు పొలంలో నాట్కో హెల్త్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. వరిలో వచ్చే తెగుళ్లు వాటి నివారణ కు చర్యలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ఆయన వివరించారు. రైతుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నాట్కో రీజనల్ మేనేజర్ నరసింహారెడ్డి మాట్లాడుతూపంట దిగుబడి పెంచటానికి రైతులు తెగుళ్ల నివారణ కు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గ్లాంజ్ అనే ప్రొడెక్ట్ అద్భుత శిలీంద్రనాశిని ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్ట్రా ప్రోడక్ట్ కూడా పాము పొడ, తేగులు ఆకుమచ్చ తెగులు తో పాటు మంచి గింజ. నాణ్యత పంట, దిగుబడి రావటానికి దోహదపడుతుందని మేనేజర్ ఓబులేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ నరసింహారెడ్డి,మార్కెటింగ్ మేనేజర్ ఓబులేస్, రవితేజ, ధీరావత్, గోపాల్ రెడ్డితో పాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఫలితాలను చూసైనా మల్లయ్య పద్ధతి మార్చుకోవాలి-రాయపూడి వెంకటనారాయణ



**ధర్మఘంట, ఫిబ్రవరి13,కోదాడ:–**మున్సిపల్ ఎన్నికల ఫలితాలను చూసైనా బొల్లం మల్లయ్య తన పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకటనా రాయణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో అభివృద్ధి మంత్రం పనిచేసిందన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పద్మావతిల మానస పుత్రిక సన్న బియ్యం పథకం అద్భుతంగా పనిచేసిందన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిపై నమ్మకంతో 35 సీట్లకు గాను 27 సీట్లు అందించిన కోదాడ పట్టణ ప్రజలకు రాయపూడి వెంకటనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పద్మావతి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.

## వైరా మున్సిపాలిటీ పీఠం హస్తగతం ..

**కాంగ్రెస్ ప్యానెల్ 13 వార్డులో విజయ కేతనం..**
**7 వార్డుల్లో గెలుపొందిన బీఆర్ఎస్ కూటమి ..**



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13 ధర్మ ఘంట** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగించింది వైరా మున్సిపాలిటీ పీఠం హస్తగతమైంది. మున్సిపాలిటీలోని 20 వార్డులలో కాంగ్రెస్ ప్యానెల్ 13 వార్డులో విజయం సాధించగా బి ఆర్ఎస్ ప్యానల్ ఏడువార్డులలో గెలుపొందింది. మున్సిపాలిటీలోని 1 3 4 6 7 9 13 14 16 17 18 20 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించింది 19 వ వార్డులో కాంగ్రెస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. బి ఆర్ఎస్ పార్టీ 2 5 8 11 13 వార్డుల్లో విజయ సాధించింది పదో వార్డును బీఆర్ఎస్ బలపరిచిన సిపిఎం 15వ వార్డును సిపిఐ కైవసం చేసుకున్నాయి 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ధీరావత్ వెంకటేశ్వర్లకు అత్యధికంగా 430 మెజారిటీ రాగా 15వ వార్డులో సీపీఐ అభ్యర్థిని నల్లమోతు శైలజాకు అత్యల్పంగా 18 ఓట్లు మెజార్టీ లభించింది వైరా మున్సిపాలిటీలో ఒకటవ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి మద్దెల రవి పై కాంగ్రెస్ అభ్యర్థి 121 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు శ్రీకాంత్ కు 618 మద్దెల రవికి 497 ఓట్లు లభించాయి రెండో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని బత్తులగీత పై బి ఆర్ ఎస్ అభ్యర్థిని తిరుపతి శివకుమారి 402 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది శివ కుమార్ కి 717 బత్తుల గీతకు 315 ఓట్లు లభించాయి మూడో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి కారుకొండ బోసు పై కాంగ్రెస్ అభ్యర్థిని బొర్రా ఉమాదేవి 154 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు బొర్ర ఉమాదేవికి 531 కారుకొండ బోస్ కు 377 ఓట్లు లభించాయి నాలుగో వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ని నిమ్మ తోట జయమ్మ పై కాంగ్రెస్ అభ్యర్థిని నిమ్మతోట శ్రావణి 253 ఓట్లతో మెజార్టీతో గెలుపొందారు శ్రావణి కి 504 జయమ్మకు 281కు ఓట్లు లభించాయి ఐదో వార్డులో సీపీ అభ్యర్థి మిట్టపల్లి రాఘవరావు పై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కట్టా స్వరూపరాణి 17, 8 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు

ధర్మఘంట

# హిందూ అనే పదం విదేశీయమా,స్వదేశీయమా...? (మోహన్ భగవత్ వ్యాఖ్యలు చారిత్రక వాస్తవాలు)

సోషల్ మీడియాలో ఇటీవల వైరల్ అవుతున్న వీడియోలను ఒక్కసారి లోతుగా అర్థం చేసుకుంటే,ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ ముంబైలో చేసిన ప్రసంగం దేశంలో పెద్ద గందరగోళానికి దారితీశాయని చెప్పవచ్చు.

ఆయన "హిందూ అనే పదం మన దేశానికి సంబంధించినది కాదు,హిందూ గ్రంధాలు, పురాణాలు,సనాతన ధర్మంలో ఎక్కడా లేదు.విదేశీయులు మన పౌరులను దూషించడానికి వాడిన పదం"అని ఆయన అన్నారని కొన్ని వీడియో క్లిప్పులు వైరల్ గా మారాయి. ఇందులో నిజమెంత? అసలు హిందూ అనే పదం నిజంగా విదేశీయమా? స్వదేశీయమా? దీని వెనుక దాగిఉన్న చారిత్రక సత్యం ఏమిటి? ఈ అంశాన్ని ఒక విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం...

మోహన్ భగవత్ ఏమన్నారు? ఫిబ్రవరి 2026లో ముంబైలో '100 ఇయర్స్ ఆఫ్ సంఘ్ జర్నీ న్యూ హారిజన్స్' అనే కార్యక్రమంలో మోహన్ భగవత్ మాట్లాడారు.ఆయన "హిందూ" అనే పదాన్ని "నామవాచకం కాదు విశేషణం" అని నిర్వచించారు.దీని ప్రకారం "భారత్‌లో నివసించే ప్రతి ఒక్కరూ హిందువులే.ఇది మతం కాదు,సంస్కృతి, సంస్కారం" అని చెప్పారు.కానీ "హిందూ అనే పదం విదేశీయులు ఇచ్చారు" అనే సాధారణ ఆరోపణలకు స్పందిస్తూ,"బాబర్ దండయాత్ర సమయంలో గురునానక్ ఈ పదాన్ని ఉపయోగించారు"అని చెప్పారు.అంటే,విదేశీయులు ఇచ్చిన పదమని ఆయన అంగీకరించినట్లు కాదు.కానీ, దాన్ని భారతీయులు స్వీకరించారని సూచించారు. వైరల్ వీడియోలు ఈ సందర్భాన్ని తీసి, "దూషించడానికి వాడారు" అని జోడించి ప్రచారం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది.మోహన్ భగవత్ ముఖ్యంగా "హిందుత్వం" అనే పదాన్ని సమగ్ర,సమ్మిళిత భావనగా ప్రోత్సహిస్తారు.ఇది మతం కాదు,భారతీయ సంస్కృతి అని చెబుతారని ఆయన మాటలను బట్టి అనుకోవాలి.



### హిందూ అనే పదం ఎక్కడి నుంచి వచ్చింది?

అసలు "హిందూ" అనే పదం విదేశీయమే,ఇది చారిత్రక సత్యం.సంస్కృతంలోని "సింధు" (ఇందుస్ నది) నుంచి ఉద్భవించింది.దీనికి పర్షియన్ (ఇరాన్) మూలాలు ఉన్నాయి. ప్రాచీన పర్షియన్ భాషలో "స" అనే అక్షరం "హ"గా మారేది. కాబట్టి "సింధు""హిందు"గా పరిణామం చెందింది.జరతుష్ట్ర (జొరాష్ట్రియన్) గ్రంథం అవెస్టాలో "హప్త హిందు" (ఏడు సింధు నదులు) అని ఉంది.ఇది క్రీ.పూ.1500–1000 మధ్య కాలానికి చెందింది.గ్రీకుకు చెందిన అలెగ్జాండర్ దండయాత్ర (క్రీ.పూ.326) సమయంలో "ఇండోస్" అని పిలిచారు.ఇది కూడా సింధు నుంచే వచ్చింది. భారతీయ గ్రంధాల్లోని వేదాలు, ఉపనిషత్తులు,రామాయణం,మహాభారతం,ప్రధాన పురాణాల్లో "హిందూ" అనే పదం లేదు. ఇక్కడ ప్రజలను "ఆర్యులని", భూమిని"భరతవర్షం","ఆర్యావర్తం" అని పిలిచారు.సనాతన ధర్మం,వేద ధర్మం అనే పదాలు ఉపయోగించేవారు.కొందరు హిందూ పండితులు రుగ్వేదంలో "విభిందు"లేదా"హిన్+దు"(అజ్ఞానాన్ని తొలగించేవాడు) అని ఉందని స్వదేశీయ మూలాలు చెబుతారు.ఇవి ఆధునిక జానపద నిరుక్తి/లోక నిరుక్తిగా పిలవబడతాయి.కానీ,ప్రధాన పండితులు ఇవి అంగీకరించరు. "దూషణ" అనేది నిజమా? అసలు "దూషించడానికి" వాడారనే అనే వాదన పూర్తిగా తప్పు.పర్షియన్లు "హిందూ" అని ఇక్కడి భూమి,ప్రజలను సూచించడానికి వాడిన తటస్థ పదం మాత్రమే.ముస్లిం దండయాత్రలు (8వ శతాబ్దం నుంచి) తర్వాత "హిందూ అనేది ముస్లింలు కాని భారతీయులు" అనే అర్థంలో వచ్చింది.16వ శతాబ్దం నాటికి భారతీయులు కూడా దీనిని స్వీకరించారు.గురు నానక్,కబీర్ లాంటి సంతులు కూడా ఉపయోగించారు.కొన్ని మత వ్యతిరేక గ్రంథాల్లో "హిందూ"ను"కృష్ణవర్ణం"(నలుపు) అని అర్థం చెప్పినా అది కూడా తప్పే అవుతుంది.హిందూ అనే పదానికి అసలు అర్థం "సింధు నది దాటినవారు" అని చారిత్రక వాస్తవాలు చెబుతున్నాయి.

### భగవత్ ఉద్దేశ్యం ఏమిటి వాస్తవం ఎంత?

మోహన్ భగవత్ "హిందూ"ను మతం కాకుండా సంస్కృతి,జాతి గుర్తింపుగా చూపించాలనుకుంటారు. "హిందుత్వం" అనేది సమగ్రం, అందరినీ కలుపుతుందని చెబుతారు.ఇది "సనాతన ధర్మం" యొక్క ఆధునిక వ్యక్తీకరణగా భావిస్తారు. విదేశీయులు ఇచ్చిన పదం అయినా,దాని భావన ప్రాచీనం అని ఆయన సూచిస్తారు.ఈ వ్యాఖ్యలు సమాజంలో ఐక్యతను ప్రోత్సహించడానికి ఉపయోగిస్తారు.కానీ,కొంతమంది వైరల్ వీడియోలు సందర్భం తీసి,వాటిని రాజకీయ లాభం కోసం ఉపయోగిస్తున్నారు. వాస్తవంగా చెప్పుకోవాలంటే హిందూ అనే పదం విదేశీయమే. అవును 90% ఇది సత్యమే. ఎందుకంటే మనం చెప్పుకుంటున్న హిందూ గ్రంధాల్లో ఎక్కడా ఈ పదం లేదు.అవును,ప్రాచీన గ్రంధాల్లో లేనే లేదు.అంతమాత్రాన హిందూ అనే పదం ఈ దేశ ప్రజలను దూషించడానికి వాడినది కాదు,ఇది కేవలం అతిశయోక్తి మాత్రమే.హిందూ అనేది ఒక పదం మాత్రమే. సనాతన ధర్మం,వేదాలు, ఉపనిషత్తులు ఇవి మన సొంతం.భగవత్ చెప్పినట్లు, "హిందూ" అనేది విశేషణ భారతీయత్వం యొక్క సారాంశం.ఈ చర్చలు మన సంస్కృతిని గుర్తు చేస్తాయి.కానీ, విభజనకు దారి తీయకూడదు. చివరగా ఒక్క మాట సోషల్ మీడియా క్లిప్పులు కాకుండా దీనికి సంబంధించిన పూర్తి సందర్భం చూడండి.హిందూ అనేది మతం కాదు,జాతి కాదు, మనం,మన సంస్కృతి,మన గుర్తింపు అని తెలుసుకోండి.

**గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్.**

# ఆయుష్ పరిశోధనలకు ఊతం..

తెలంగాణలో మూడు కేంద్రాలు

లోక్ సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్రం సమాధానం..

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13 ధర్మ ఘంట**

న్యూ ఢిల్లీ: దేశంలో ఆయుష్ ఔషధాలపై ఎన్ని పరిశోధన ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి? వాటి ఫలితాలేమిటి? ఎన్ని పేటెంట్లు దాఖలయ్యాయి, పరిశోధనలకు ఎంత నిధులు విడుదల చేశారు? తెలంగాణలో ఎన్ని కేంద్రాలు పనిచేస్తున్నాయి? అని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం లోక్‌సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర ఆయుష్, కుటుంబం, సంక్షేమ శాఖల సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



### 45 పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు..

దేశంలో ఆయుష్ ఔషధాల పరిశోధనను కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఆయుర్జ్ఞాన్ పథకం కింద రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్, ఏబీఐహెచ్‌ఐఆర్ కార్యక్రమాల ద్వారా మొత్తం 45 పరిశోధన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. ఇందులో రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కింద 34, ఏబీఐహెచ్‌ఐఆర్ కింద 11 ప్రాజెక్టులు ఉన్నాయని పేర్కొన్నారు.

### దేశవ్యాప్తంగా 709 పరిశోధన అధ్యయనాలు..

ఆయుష్ మంత్రిత్వశాఖ పరిధిలోని సీసీఆర్ ఏ ఎస్ , సీసీఆర్ హెచ్, సీసీఆర్ యూ ఎం , సీసీఆర్ ఎస్ , సీసీఆర్ వై ఎన్ పరిశోధన మండళ్ల ద్వారా మొత్తం 709 పరిశోధన అధ్యయనాలు చేపట్టినట్లు తెలిపారు. క్లినికల్ పరిశోధనలు, ఔషధ ప్రమాణీకరణ, ప్రజారోగ్య, మౌలిక పరిశోధనలు నిర్వహిస్తున్నారని చెప్పారు.

### తెలంగాణలో మూడు ఆయుష్ పరిశోధన కేంద్రాలు..

దేశవ్యాప్తంగా మొత్తం 98 ఆయుష్ పరిశోధనా కేంద్రాలు పనిచేస్తుండగా, తెలంగాణలో సీసీఆర్ ఏ ఎస్, సీసీఆర్ హెచ్, సీసీఆర్ యూ ఎం కు తలా ఒక్క పరిశోధనా కేంద్రం ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆయుర్వేద, హోమియోపతి, యునాని ఔషధాలపై పరిశోధనలు కొనసాగుతున్నాయని, పరిశోధనలకు రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కింద రూ.5.99 కోట్లు, ఏబీఐహెచ్‌ఐఆర్ కింద రూ.47.07 కోట్లు కలిపి మొత్తం రూ.53 కోట్లకు పైగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పరిశోధనల ద్వారా 62 ఫలితాలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయని, సీసీఆర్ ఏ ఎస్, సీసీఆర్ యూ ఎం, సీసీఆర్ హెచ్, సీసీఆర్ ఎస్ సంస్థల ద్వారా పలు పేటెంట్లు దాఖలు చేయగా, అనేక పేటెంట్లు మంజూరయ్యాయని, ఆయుర్వేద మొక్కల భద్రత, ప్రభావిత్వంపై ప్రత్యేక పరిశోధనలు కొనసాగుతున్నట్లు వివరించారు.

# మున్సిపాలిటీ ఫలితాల్లో అధికార పార్టీ హవా!

ఇరకాటంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల భవితవ్యం?

బీఆర్ఎస్ విధించే విప్ ఉల్లంఘనతో ఎమ్మెల్యే పదవులకే ముప్పు?

ఎమ్మెల్యేల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందం?

అసలైన రాజకీయం ఫిబ్రవరి 16న జరిగే మేయర్, చైర్మన్లఎన్నికలే?

**చెన్నూరి అన్వేషి**

**ఎగ్జిక్యూటివ్ ఎడిటర్**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన జోరును కొనసాగిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో హస్తం పార్టీ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. అయితే, ఈ గెలుపు ఉత్సాహం ఒకవైపు ఉంటే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరిన ఎమ్మెల్యేలకు మాత్రం ఈ ఫలితాలు కొత్త తలనొప్పులు తెచ్చిపెడు తున్నాయి. మున్సిపల్ చైర్మన్లు, మేయర్ల ఎంపికలో కీలకమైన ఎక్స్ అఫిషియో ఓటు ఇప్పుడుఫిరాయింపు ఎమ్మెల్యేల మెడకు చుట్టుకుంది. సాంకేతికంగా వీరంతా ఇంకా బీఆర్ఎస్ సభ్యులుగానే కొనసాగుతున్నారని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్టానం వీరికి షాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. మేయర్, ఛైర్మన్ ఎన్నికల సమయంలో వీరందరికీ పార్టీ విప్ జారీ చేయాలని కేటీఆర్ ఇప్పటికే నిర్ణయించారు.

### బీఆర్ఎస్ వ్యూహం ఎమ్మెల్యేల ఉక్కిరిబిక్కిరి

బీఆర్ఎస్ విప్ జారీ చేస్తే పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందం గా మారనుంది.విప్ పాటిస్తే కాంగ్రెస్‌అభ్యర్థులకు వ్యతిరేకంగా, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేయాల్సి ఉంటుంది. ఒకవేళ విప్ బేఖాతరు చేస్తే పార్టీ ఆదేశాలను ధిక్కరించినందుకు వారిపై అనర్హత వేటు వేసేందుకు బీఆర్ఎస్‌కు బలమైన చట్టపరమైన ఆధారం లభించనుంది. ఇవాళ వార్డు సభ్యుల ఫలితాలు వెలువడుతుండగా, అసలైన రాజకీయం ఫిబ్రవరి 16న జరగబోయే మేయర్, చైర్మన్ల ఎన్నికల్లో ఉండబోతోంది. సుప్రీంకోర్టు ఇప్పటికే ఫిరాయింపులపై స్పీకర్‌కు గడువు విధించిన తరుణంలో బీఆర్ఎస్ విధించే విప్ ఉల్లంఘన జరిగితే ఎమ్మెల్యే పదవులకే ముప్పు వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలు అధికార పార్టీకి జోష్ నింపినా.పార్టీ మారిన ఎమ్మెల్యేలకు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

## మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జైత్రయాత్ర

ప్రజా గెలుపు అని ప్రకటించిన మహ్మద్ జావేద్.అభివృద్ధికి పట్టం.. కుయుక్తులకు చరమగీతం


కాంగ్రెస్ విజయంతో విపక్షాలకు చెక్‌ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభంజనం

మున్సిపల్ ఫలితాలపై పీసీసీ సభ్యుడు జావేద్ స్పందన.



**ధర్మఘంట. ఖమ్మం, ఫిబ్రవరి 13:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయకేతనం ఎగురవేయడంపై పీసీసీ సభ్యుడు మహ్మద్ జావేద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తిరుగులేని తీర్పు అని ఆయన అభివర్ణించారు.శుక్రవారం స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ఎన్నికల ఫలితాలపై తన విశ్లేషణను పంచుకున్నారు.సంక్షేమ పథకాలకే ఓటరు పట్టంరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరువయ్యాయని జావేద్ పేర్కొన్నారు. "ప్రజా ప్రభుత్వ విధానాలను ప్రజలు మనస్ఫూర్తిగా ఆదరించారు. అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు," అని ఆయన అన్నారు. గెలుపొందిన వార్డు సభ్యులకు అభినందనలు తెలుపుతూ, ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.విపక్షాల కుట్రలు సాగవుప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా, ప్రజలు మాత్రం అభివృద్ధి మరియు వాస్తవాల వైపే నిలిచారని జావేద్ స్పష్టం చేశారు. అనవసర ఆరోపణలు, విమర్శలు పక్కన పెట్టి, ఇప్పటికైనా ప్రతిపక్ష నేతలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఇదే జోరువచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గాలి రాష్ట్రవ్యాప్తంగా వీస్తోందని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

## వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**ధర్మఘంట, పిబ్రవరి 13, రాజన్న సిరిసిల్ల** :మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సెంటర్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు.సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలోని సినారె కళామందిరాల్లో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా, వెబ్ కాస్టింగ్ సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, ఈడీఎం శ్రీనివాస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో మళ్లీ ఎన్నికలు.రెండు విడతలు గా నిర్వహించే ఆలోచన?




మండల పరిషత్ ఎన్నికల్ని మార్చిలో నిర్వహణకు ప్రభుత్వ నిర్ణయం?

ఈ వేడిలోనే ఎన్నికలు జరిపించాలని, రేపటి ఫలితాల్ని బట్టి నిర్ణయం

అప్పుడేగెలుపుసాధ్యమన్న భావనలో ప్రభుత్వం

**చెన్నూరి అన్వేషి**

**ఎగ్జిక్యూటివ్ ఎడిటర్**

తెలంగాణ రాష్ట్రంలో పరిషత్ ఎన్నికలను మార్చిలో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మునిసిపల్ ఎన్నికల్లో ఫలితాలు తమ అంచనాల మేరకు ఉంటే అదే ఊపులో పరిషత్ ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో ఉంది. అప్పుడే గెలుపు సాధ్యమవుతుందని నమ్ముతున్నారు. ఈ వేడిలోనే ఎన్నికలు జరిపించాలని, రేపటి ఫలితాలను బట్టి నిర్ణయం తీసుకునే అవకాశముంది.మార్చి తొలి వారంలో మరొక వైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ఎన్నికలు జరగకపోతే జిల్లా, మండల పరిషత్‌లకు కేంద్రం నుంచి రావాల్సిన 450 కోట్ల రూపాయల నిధులు మురిగిపోయే అవకాశం ఉంది. అందుకే పరిషత్ ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. మార్చి తొలివారంలో రెండు విడతల్లో ఈ ఎన్నికలు జరగనున్నట్లు అధికారికవర్గాల నుంచి

## యశోద , రావులమ్మకు ఘన నివాళులర్పించిన..

**జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు**

**అడపా అనిల్ చౌదరి**



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ఫిబ్రవరి /12 తల్లాడ ధర్మ** ఘంట పలు కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి.. తల్లాడ మండలం నూతనకల్ ఎస్సీ కాలనీకి చెందిన నిమ్మకాయల యశోద ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె దర్శిదిన కర్మ ఆ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

**అదేవిధంగా :-**అదే గ్రామానికి చెందిన రైగళ్ళ రావులమ్మ ఇటీవల ఆమె కూడా మృతి చెందారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కల్యాణపు మధు, ప్రసాద్, శ్రీకాంత్, శివ, కిరణ్ కుటుంబ సభ్యులుఉప సర్పంచ్ తెనాలి సత్యం, వీరబాబు ముదిరాజ్, రేగళ్ల రామారావు, నాగరాజు, పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు ప్రజామోదం...!

**అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు పట్టం కట్టిన పట్టణ ప్రజలు**
**సన్న బియ్యం పంపిణీతో సంచలన విజయాలు నమోదు**
**తెల్ల రేషన్ కార్డుల మంజూరుతో పేదల కళ్ళలో వెలుగులు**
**రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**



ధర్మఘంట ఫిబ్రవరి 13 హైదరాబాద్:పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ప్రతిబింబింప చేస్తుందని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సన్నబియ్యం పంపిణీ ఈ ఎన్నికల్లో గేమ్ చేంజర్ గా మారిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన హైదరాబాద్ లో స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అభివృద్ధి, అమలౌతున్న సంక్షేమ పథకాలకు ప్రజామోదం లభించినట్లైందన్నారు. అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డుల పంపిణీతో పాటు,రాష్ట్ర జనాభాలో 85% ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇళ్ళు, అర్హులైన నిరుపేద మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న 200 యూనిట్ల విద్యుత్ సరఫరా వంటి పథకాలు పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదం చేశాయన్నారు.వీటన్నింటిని మించి సాగునీటి రంగంలో సాధించిన విజయాలు,యావత్ భారతదేశ చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడులు, అదే స్థాయిలో కొనుగోళ్ల ప్రక్రియతో పాటు రైతాంగానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశాయన్నారు.మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం పనితీరుకు పట్టణ ప్రజలు ఆమోదించి పట్టం కట్టారన్నారు. పురపాలక సంఘం ఎన్నికల్లో ఫలితాలు ముందుగా ఊహించినవేనని,యావత్ తెలంగాణా సమాజం కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తోందనడానికి ఈ ఎన్నికల అద్దం పడుతున్నాయన్నారు.పల్లెలతో పాటు పట్టణాలు సైతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరుపై ప్రజలిచ్చిన తీర్పుగా ఆయన అభివర్ణించారు.తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజుర్ నగర్,నేరేడుచర్లతో పాటు కోదాడ,సూర్యాపేట పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందిస్తూ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీకీ కంచుకోట అని మరోమారు రుజువైనందన్నారు.ఈ విజయం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో సాధించిందని,అందుకు తోడ్పాటునందించిన ఆయా పురపాలక సంఘాల ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సాధించిన సంచలన విజయాల వరవడి,ఆ తరువాత జరిగిన లోకసభ ఎన్నికల్లో,ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో, తాజాగా జరిగిన పురపాలక సంఘాల ఎన్నికల్లోనూ కొనసాగిందని వ్యాఖ్యానించారు. లోకసభ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట,కోదాడ,హుజుర్ నగర్ నియోజకవర్గలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఓట్లు భారతదేశ చరిత్రలోనే ప్రత్యేక రికార్డ్ గా నమోదు అయిందని గుర్తు చేశారు.ప్రస్తుతం జరిగిన పురపాలక సంఘం ఎన్నికల ఫలితాలు మరోసారి సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో హోటళ్ల దే ప్రధాన పాత్ర...





**నూతన దాబా హోటల్ ప్రారంభోత్సవంలో**
**మల్లి బాబు యాదవ్ ...**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13 ధర్మ ఘంట** సమాజం లో యాంత్రిక జీవనమైన ఈ రోజుల్లో, ప్రజల జీవనశైలి మారడం వలన వారి కనీస అవసరాలు తీర్చడంలో హోటళ్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశువుల సంత ఎదురుగా గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నూతనంగా డాబా హోటల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ లు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మానవ జీవనం నానాటికి రకరకాలుగా దశలుగా మారిపోతుందని, గతంలో ట్రాక్టర్లు యంత్రాలు లేనప్పుడు గ్రామాలలో పాడి అభివృద్ధి చెందిందని, దీనివల్ల స్వచ్ఛమైన పాలు దొరికేవని, ఉదయం ఇంటిదగ్గర టీ తాగి వెళితే మళ్లీ టీ ధ్యాస లేకుండా ఉండేది. కానీ నేడు మానవులు రకరకాల ఆలోచనలతో, వ్యాపార అభివృద్ధి లో మునిగిపోవడం వలన జీవితంలో అనేకమార్లు టీ త్రాగటం అని అలవాటయింది. అంతేకాక ఆహార పదార్థాలు చేయడానికి తినడానికి ఇంటి వద్ద సరిగా సమయం లేకపోవడం వలన, వెళ్ళినప్పుడు బయట తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి అవసరాలు తీర్చడానికి హోటల్ అవసరం ఏర్పడిందని, నాణ్యమైన పదార్థాలు అందిస్తే హోటల్ త్వరగా అభివృద్ధి చెందుతుందని, హోటల్ ప్రొప్రైటర్ మేకల లక్ష్మీనారాయణ కు సూచించి, అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శివయ్య, షేక్ రబ్బానీ పాషా ధరావతులాలు భూక్య నాగేంద్రబాబు, నల్లమోతు లక్ష్మయ్య జన్నారపు లింగయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు బండి ఉపేందర్, తోటకూరి భద్రయ్య చాకలి రాములు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు బండి ఎల్లయ్య, బత్తుల సంగయ్య మేకల మహేష్ బాబు, గుగులోతు రవి, అంబడిపూడి వెంకటయ్య, ఉన్నం ప్రభాకర్, చింతల వెంకయ్య పల్లె వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు,మందు అధికార బలంతో గెల్చినవారు విజేతలు కారు...!

**అవేమీ పంచక ఓడినవారు పరాజితులు కారు**
**ఓట్లు పడనంత మాత్రాన మడమతిప్పేది లేదు**
**అధర్మంపై మా ధర్మ యుద్ధం కొనసాగుతుంది**
**ప్రజా పోరాట సమితి (పీఆర్ పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి**



**ధర్మఘంట ఫిబ్రవరి 13 చిట్యాల:** మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజా పోరాట సమితి (పీఆర్ పీఎస్) 6 చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులను బలపరచిందని,డబ్బు,మందు పంచనందున మా అభ్యర్థులు ఎక్కడ ప్రభావాన్ని చూపలేకపోయారని,అయినంత మాత్రన ప్రజల హృదయాల్లో మేము లేమని చెప్పలేమని, జనం కోసం పోరాడే ధీరులను ప్రజలు ఎప్పుడు హృదయాంతరంగాల్లో పదిలపర్చుకుంటారని ప్రజా పోరాట సమితి (పీఆర్ పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు.శుక్రవారం పురపాలక ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్,బీజేపీ, బీఆర్ఎస్ లకు వ్యతిరేకంగా ఎలక్షన్ కాంపెయిన్ చేయగలిగామని, సిపిఎం,సిపిఐలు పట్టణంలో తమ పార్టీలను అధికార పార్టీకి తాకట్టు పెడితే, మేము సగం వార్డులకైనా ఎర్రజెండాను చూపగలిగామని, బహుజన రాజ్యాధికారం అనే అంశాన్ని ప్రజల ముందు ఉంచగలిగామని,సమస్త చిట్యాల ప్రజల సమస్యలను సమాజం దృష్టికి తీసుకు రాగాలిగామన్నారు. చిరుమర్తి లింగయ్య 10 ఏండ్లు,వేముల వీరేశం 8 ఏండ్లు ఎమ్మెల్యేలుగా ఏలుతూ ప్రజా సమస్యలు పట్టకుండా వీరిద్దరూ అధికార భోగలాలసాల్లో మునిగి తెలుతున్నందునే చిట్యాల ఇంత ఘోరంగా వెనుకబడి ఉందనే విషయాన్ని ప్రజల దృష్టికి తెచ్చామన్నారు.ఓట్ల ప్రభావం చూపనందున మేము పరజితులమనో,అక్రమాలు, బెదిరింపులతో,అదిరింపులతో గెల్చినవారు విజేతలనో చెప్పాల్సిన అవసరం లేదని, అధికార పార్టీ రౌడీ,గూండాలకు బిఫాంలను ఇచ్చి,పోలీసులను మఫ్టీలో తిప్పి,కొందరు ఉద్యోగుల ద్వారా క్యాంపులు వేసి, ప్రతికూలంగా ఉన్న రాజకీయ నాయకులను బెదిరింపులకు గురిచేసి,వీధికొక్క అన్నం,మద్యం,డబ్బు సత్రాలను ప్రారంభించి రాజకీయాలను మరింత కలుషితం చేశాయన్నారు.ఇన్ని ప్రలోభాల్లో కూడా నయా పైసా పంచని మాకు ఓట్లు పడలేదనే ఆందోళన లేనే లేదన్నారు.అధర్మానికి వ్యతిరేకంగా మేము చేస్తున్న ధర్మ పోరాటాన్ని భవిష్యత్ లో కొనసాగిస్తామని,మడమ తిప్పేది లేదని,పోరాటాన్ని ఆపేది లేదని, అధర్మంగా వ్యవహరిస్తున్న వారిని ఇదే ఎన్నికల యుద్ధ క్షేత్రంలో పరాజితులను చెయ్యకమానమని తేల్చి చెప్పారు.ఈనెల 22 న ఎన్నికల పరిణామాలపై సమీక్షించి, చిట్యాల మున్సిపాలిటీలో ప్రజా పోరాట సమితి నూతన కార్యవర్గన్ని వేసి,మరింత పోరాట పటిమతో ముందుకు సాగుతామని తెలియజేశారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**ప్రకటనలకే పరిమితమా..?**
**క్షేత్రస్థాయిలో రైతులకు తప్పని తిప్పలు!**
**అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం**

**ధర్మ ఘంట ఫిబ్రవరి 13 మర్రిగూడ** :నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలోని 'మన గ్రోమోర్ సెంటర్' శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి యూరియా పంపిణీ చేస్తామని అధికారులు ముందుగానే ప్రకటించారు.దీంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వందలాది మంది రైతులు గ్రోమోర్ సెంటర్ వద్దకు చేరుకుని క్యూ కట్టారు.తమ పనులన్నీ వదులుకుని ఎంతో ఆశతో వచ్చిన రైతులకు,తీరా సమయం గడిచాక స్టాక్ అందుబాటులో లేదని తెలియడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది.మన గ్రోమోర్ సెంటర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.యూరియా కోసం ఎదురుచూసిన రైతులకు నిరాశే ఎదురుకావడంతో అధికారుల తీరుపై అన్నదాతలు మండిపడుతున్నారు.తప్పుడు సమాచారంతో తమను గంటల తరబడి వేచి ఉండేలా చేయడంపై రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.స్టాక్ రానప్పుడు పంపిణీ చేస్తామని ఎందుకు ప్రకటించారని నిలదీశారు.పనులు వదులుకుని పడిగాపులు కాస్తున్నా పట్టించుకునేవారు లేరు,మా జీవితాలతో అధికారులు చెలగాటమాడుతు న్నారంఅంటూ ఆవేదన వ్యక్తం చేశారు.చేసేదేమీ లేక రైతులు ఆగ్రహంతో అక్కడి నుంచి వెనుతిరిగారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి



సకాలంలో యూరియా అందేలా చూడాలని కోరుతున్నారు.

## విజయోత్సవాలకు అనుమతి లేదు...పోలీస్ కమిషనర్



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13 ధర్మ ఘంట** మున్సిపల్ ఎన్నికల ఫలితాలను పురస్కరించుకొని ఖమ్మం కమిషనరేట్ పరిధిలో విజయోత్సవ ర్యాలీలు, వేడుకలు నిర్వహించడానికి అనుమతి లేదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... ఖమ్మం కమిషనరెట్ పరిధిలో సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ అమల్లో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు, ర్యాలీలు జరుపకూడదన్నారు. బాణాసంచా కాల్చడం, డీజే వినియోగం, బైక్ ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహణ, గుంపులుగా తిరగడం నిషేధం అని తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు, కార్యకర్తలతో పాటు ఓటమి పాలైన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం సమన్వయంతో వ్యవహరిస్తూ పోలీసులకు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల నేఫథ్యంలో అల్లర్లు సృష్టిస్తే ఎవ్వరినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికలలో గెలుపు ఓటములు సహాజమన్నారు. ఆడంభరాలకు దూరంగా ఉండాలన్నారు.పోలీసుల సూచనలను పాటించి ప్రశాంతంగా ఉండాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన..



**జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 తల్లాడ ధర్మ ఘంట** సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తో జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి కలిసి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్యాణపు వెంకటయ్య, మధు, తోటకూర రామకృష్ణ, శ్రీకాంత్, చందు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో ముందస్తు మహాశివరాత్రి ఉత్సవాలు.





**ధర్మఘంట, ఫిబ్రవరి 13, కరీంనగర్:** శివుడిని ఆరాధించి, కొలిచిన వారికి అన్ని రకాలుగా మేలు జరగడమే కాకుండా చేసేటువంటి కార్యకలాపాలలో విజయం వరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన ముందస్తు మహాశివరాత్రి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై పరమశివునికి ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకానికి అధిపతి అయిన ఆ పరమశివుని ఆరాధించిన వారికి సకలశుభాలతో పాటు ఆయురారోగ్యాలు తప్పనిసరిగా సిద్ధిస్తాయని పలు పురాణాల ద్వారా తెలుస్తున్నదన్నారు.ఏమీ ఆశించని ఆ మహాదేవున్ని నిత్యం కొలిచిన వారికి ఎన్నో లాభాలు చేకూరడమే కాకుండా చేసేటటువంటి ప్రతి కార్యంలో విజయం వరిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు.మన వేదాలలో శివరాత్రికి ప్రత్యేకత ఉన్నదని మరియు ఈ రోజున జాగరణ చేసిన వారికి పుణ్యఫలాలు దక్కుతాయని వారు చెప్పారు. చాలా పవిత్రమైన పండుగ అయిన ఇది ఫాల్గుణ మాసంలో కృష్ణపక్ష చతుర్దశిని మహాశివరాత్రిగా జరుపుకుంటారని పరమశివుడు లింగాకారంలో ఉద్భవించినటువంటి రోజు శివరాత్రిగా పిలుస్తారని ప్రధానంగా శివపార్వతుల వివాహ దినంగా సైతం దీన్ని పరిగణిస్తారని వారు చెప్పారు.భక్తుల రోజంతా ఉపవాసం ఉంటారని, రాత్రంతా జాగరణ చేస్తారని ఎన్నో రకాలు శివుని సంబందిం చినటువంటి పూజా కార్యక్రమాలు చేసి వివిధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి ఆ స్వామి వారి యొక్క ఆశీస్సులు పొందుతారని వారు గుర్తు చేశారు.శివుడు తాండవం చేసిన రోజును శివరాత్రిగా పిలుస్తారని ఈ పర్వదినాన్ని పరమేశ్వరుడు ఉద్భవించాడని వారు చెప్తారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పళ్ళు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా శివతాండవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.